

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-9-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 218, పేజీలు : 10+4 వెల : 6.50




ఆసియా కప్: సూపర్ 4

## భారత్‌పై లంక విజయం



## బిజెపి గురి 144

### జెపి నడ్డా అధ్యక్షతన అమిత్‌షా, మంత్రుల భేటీ

### ప్రతి కేంద్ర మంత్రికి 4 నియోజకవర్గాలు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** 2024 సార్వత్రిక ఎన్నిల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి వ్యూహాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా పలురాష్ట్రాలపరిధిలోని 144 లోక్‌సభ స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా గతంలో ఎన్నడూ గెలవని లోక్‌సభ నియోజకవర్గాల్లో ≫2

# 6 నిమిషాలే!

### ప్రారంభమైన కొద్ది సమయానికే అసెంబ్లీ వారం వాయిదా

### 12,13న మళ్లీ భేటీ.. రెండు రోజుల్లోనే ముగింపు



మంగళవారం బిఏసి సమావేశంలో స్పీకర్ పోచారం, మంత్రి హరీష్, భట్టి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు6:** తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ఉదయం 11-30 గంటలకు ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభమైన తర్వాత తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం,కమలాపూర్ మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్దన్‌రెడ్డిలకు శాసనసభ సంతాపం తెలిపింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సభలో సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించారు. అంతకు ముందు స్పీకర్ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం,పరిపాటి జనార్దన్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఆరు నిమిషాలలో సభ ముగిసింది. సభను 12వ తేదీ ఉదయం 10-30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.ఈ సమావేశాల్లో మున్సిపల్ చట్ట సవరణ సహా ఆరు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. కాగా అసెంబ్లీ చేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిఎల్పీ సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి భట్టి విక్రమార్క, సీతక్క,పోదెం వీరయ్య తదితరులు ≫2

### కాళేశ్వరం పంప్ హౌజ్ మునక మానవ తప్పిదం కాదు

కౌన్సిల్‌లో మంత్రి హరీష్‌రావు 7లో



5లో

మంగళవారం న్యూఢిల్లీలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న బంగ్లా ప్రధాని షేక్ హసీనా, ప్రధాని మోడీ

## 'కుషియారా'పై భారత్- బంగ్లా ఒప్పందం

### ప్రధాని మోడీతో బంగ్లా ప్రధాని హసీనా చర్చలు



7లో

## నేటి నుంచి భారత్ జోడో

3,500 కి.మీ రాహుల్ పాదయాత్ర

కన్యాకుమారికి చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేతలు



### రైతుల కోసం 72 గంటలు

## దీక్ష చేస్తా

### ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు6:** రైతు సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాడు తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశానని గుర్తు చేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో రైతుల కోసం దీక్ష చేస్తానని, త్వరలో 72 గంటల పాటు దీక్ష చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇకపోతే కృష్ణా జలాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 246ను కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎనిమిదేళ్లుగా టిఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తోందన్నారు. ఈ జీవో వల్ల నల్లగొండ జిల్లా ఏడారిగా మారుతుందని... ఆ జిల్లాకు దక్కాల్సిన 45 టిఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. నల్లగొండ-మహబూబ్‌నగర్ జిల్లాల మధ్య ప్రభుత్వం చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ 246ని రద్దు చేయకపోతే తాను దీక్షకు ≫2

## ఎమ్మెల్యే ఈటలపై అనర్హత వేటు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు6:** ఎమెల్యే ఈటల రాజేందర్‌పై అనర్హత వేటుకు రంగం సిద్ధమైనట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అసెంబ్లీ స్పీకర్‌ను మరమనిషి అంటూ ఈటల చేసిన విమర్శలకు ప్రభుత్వం సీరియస్ తీసుకున్నట్లు సమాచారం. ఈటల క్షమాపణ చెప్పాలంటూ మంత్రులు డిమాండ్ చేశారు. అసెంబ్లీ నుంచి ఎక్స్‌పెల్ చేయాలని సభలో తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం 11-30 గంటలకు సభ ప్రారంభమైన తర్వాత 6 నిమిషాలకే సభముగిసింది. దీనిపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒక మరమనిషి లాగా వ్యవహరిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సిఎం చెప్పింది చేయడం తప్ప స్పీకర్ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S-Presso (MT Petrol- V & V+ variants only). ^Gold coin offer up to ₹5 000 is Applicable on select Models/ variants of S.Presso and value of coin may vary depending on variant. Gold coin offer is valid on Invoicing till 30th September 2022. ***Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. ^^Up to 100% on-road funding is provided by select financiers only. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th September 2022.



# భారత్ బయోటెక్ నాసల్ వ్యాక్సిన్‌కు డిసిజిఐ అనుమతులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** కరోనా కట్టడికి ముక్కుద్వారా వేసే వ్యాక్సిన్‌కు కేంద్ర ఆరోగ్యశాఖ, డిసిజిఐ అనుమతులు లభించాయి. భారత్ బయోటెక్ కంపెనీ ఈనాసల్ వ్యాక్సిన్‌ను అభివృద్ధిచేసింది. భారత్ బయోటెక్‌రూపొందించిన చింపాంజీ అడెనోవైరస్ వెక్టార్డ్ వ్యాక్సిన్ ఎట్టకేలకు డిసిజిఐ ఆంక్షలతోకూడిన వినియోగానికి అందులోను అత్యవసర పరిస్థితిలో యువతకు ఇవ్వవచ్చని సూచించింది. కేంద్ర ఆరోగ్యమంత్రి డా.మన్సుక్ మాండవీయ నాసాల్ వ్యాక్సిన్ ఆమోదానికి సంబంధించిన వివరాలనుప్రకటించారు. నాసాల్ వ్యాక్సిన్‌ను కేవలం 18ఏళ్లకుపైబడిన యువతలో మాత్రమే అందులోనూ అత్యవసరస్థితిలో మాత్రమే వినియోగించేందుకు అనుమతించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. భారత్ వైద్యశాస్త్ర ఆరోగ్యరంగాలపరంగా పరిశోధన అభివృద్ధి, మానవవనరుల వృద్ధిపరంగా శరవేగంతో ముందుకువెళుతోందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ఏడాదిఫిబ్రవరిలోనే దేశంలో మొట్టమొదటి యాంటి కొవిడ్ ఔషధాన్ని వెలుగులోకి తెచ్చామని, ముంబయి కేంద్రంగా ఉన్న గ్లెన్‌మార్క్ కంపెనీ నాసల్‌స్ప్రే వ్యాక్సిన్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. ఫ్యాబీస్ప్రేపేరిట మార్కెట్‌కు తెచ్చింది. విదేశీ సంస్థ శానోటైజ్ కంపెనీతో టైఅప్ అయి ఈ వ్యాక్సిన్ తెచ్చింది. కంపెనీ ఉత్పత్తి, మార్కెటింగ్‌కోసం డిసిజిఐ అనుమతులు కూడా సాధించింది. నైట్రిక్ ఆక్సైడ్ నాసాల్‌స్ప్రేను మూడోదశలో మంచి ఫలితాలుసాధించింది. 24 గంటల్లోనే 94శాతం కనిపించింది. 48 గంటల్లో 99శాతం ఫలితాలనిచ్చిందని కంపెనీ ప్రకటించింది. ఇక మహమ్మారిపరంగాచూస్తే భారత్‌లో ఒక్కరోజులోనే 4417 కరోనాకేసులునమోదయ్యాయి. గడచిన మూడునెలల్లో ఇదే అత్యంత తక్కువ కేసులని తేలింది. క్రియాశీలకేసులు కూడా 52,336కి చేరాయి. 23 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.12శాతంగా ఉన్నాయి. రికవరీరేటు 98.69శాతంగా ఉందని ఆరోగ్యశాఖప్రకటించింది. వివిధరకాల వ్యాక్సిన్లను కూడా అభివృద్ధిచేయడంతో భారత్‌లోనేప్రపంచదేశాలకు ధీటుగా కరోనా వ్యాక్సిన్లు అభివృద్ధిచేస్తుండటంతో వైరస్‌ను కూడా సాధ్యమైనంతగా కట్టడిచేయగలుగుతున్నది.

# బిజెపి గురి 144

≫ ఈసారి ఎలాగైనా పట్టు సాధించాలని భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు ముఖ్యనేతలతో నేడు మేధోమథనం జరపనుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో అతి తక్కువ మెజార్టీతో నష్టపోయిన నియోజకవర్గాలను ఈసారి ఎలాగైనా పార్టీ ఖాతాలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో కాషాయ దళం ఉంది. 144 స్థానాల్లో తక్కువ మెజార్టీ రావడంతో ఈసారి ఆ సీట్లు తమకే వచ్చేవిధంగా చూస్తే లోక్‌సభలో మరింత పుంజుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తామని భావిస్తోంది. అయితే ఇప్పటికే ఈ స్థానాల్లో 100 సీట్లకుపైగా ప్రతిపక్షాలు గెలిచాయి. వాటిలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 53స్థానాలు గెలుచుకుంది. బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు పీయూష్‌గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, నరేంద్రసింగ్ తోమర్, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, మన్‌సుఖ్ మాండవీయ, జ్యోతిరాదిత్య సింధియా హాజరుకానున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు జెపి నడ్డాతో పాటు సీనియర్ నేత అమిత్ షా వారికి దిశానిర్దేశం చేయనున్నారు. రెండోసారి సొంత మెజారిటీతో కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి అదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లోనూ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో ఎన్నడూ గెలవని స్థానాలను పరిగణనలోకి తీసుకుంది. ఇలా మొత్తంగా 144 లోక్‌సభ స్థానాలను గుర్తించి బిజెపి అధినాయకత్వం వాటిని క్లస్టర్లుగా విభజించి ఒక్కోదానికి ఒక్కో కేంద్ర మంత్రిని ఇంచార్జిగా నియమించేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తెలంగాణ, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను బిజెపి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తున్నది. ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులను అంచనావేయడంతోపాటు బలమైన అభ్యర్థులను గుర్తించాలని కేంద్ర మంత్రులకు పార్టీ అధిష్ఠానం సూచించింది. ఇందుకు అనుగుణంగా లక్ష్యంగా పెట్టుకున్న లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంత్రుల బృందం ఇటీవల పర్యటన పూర్తిచేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పర్యటన సందర్భంగా కీలక సమాచారాన్ని సేకరించడంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో బిజెపి ఏ స్థానంలో ఉందో అన్న విషయంపై విశ్లేషణ చేసి ఓ నివేదిక రూపొందించినట్లు సమాచారం. అంతేకాకుండా 2024 ఎన్నికల్లో ఆ నియోజకవర్గాల్లో విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సిద్ధం చేసింది. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో సామాజిక వర్గాల వారిగా జాబితా రూపొందించడంతో పాటు భౌగోళిక ప్రాంతం, ఓటర్లు తగ్గడం, అందుకుగల కారణాల వంటి అంశాలపై పూర్తి బ్లూప్రింట్ రూపొందించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాజా సమావేశంలో పార్టీ అధినాయకత్వానికి ఈ నివేదికలను వివరించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా కేంద్ర మంత్రులు ప్రతి ఒక్కరూ మూడు నాలుగు నియోజకవర్గాలచొప్పున ఎంచుకుని విస్తృత సర్వేలు, పర్యటనలు చేయడంద్వారా పార్టీని బలోపేతం చేయాలనినిర్ణయించారు. గడచిన కొన్ని నెలలుగా మంత్రులు ఇప్పటికే ఈ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలుచేసారు. పూర్తి సమాచారసేకరణకోసం బిజెపి సరళ్ అనే పోర్టల్‌కూడా ప్రారంభించింది. అతిచిన్న అంశాన్ని కూడా ఈ పోర్టల్‌లోపొందుపరచాలి. ప్రతి చిన్న లోపాన్ని కూడా పొందుపరచాలని, దీనివల్ల లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుసైతం ఉపకరిస్తుందని అంచనా. క్షేత్రస్థాయినుంచి రాష్ట్రాల్లోపర్యటించే మంత్రులు పార్టీని పటిష్టంచేయాలని సూచించారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి నష్టపోయిన మొత్తం 144 నియోజకవర్గాల్లోమెజార్టీ సంఖ్యనుచేజిక్కించుకోవాలన్న లక్ష్యంతోనే అమిత్‌షా నడ్డాలు ఈ భారీ వ్యూహం అమలుచేస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

## ఈటలపై అనర్హత వేటు?

≫ పోచారానికి వేరే పని లేదన్నారు. ఉమ్మడి ఏపీలో ఒక ఎమ్మెల్యే ఉన్నా బిపిసీ సమావేశానికి పిలిచేవారని, కానీ టిఆర్ఎస్‌ప్రభుత్వం సభా సంప్రదాయాలను తుంగలోతొక్కుతోందని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల వ్యాఖ్యలపై అసెంబ్లీ వ్యవహారాల మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్‌పై ఈటల వ్యాఖ్యలు దుర్మార్గమని మండిపడ్డారు. సభాపతిని మరమనిషి అంటూ కించపరుస్తూ ఈటల మాట్లాడారని వ్యాఖ్యానించారు. సిఎం కెసిఆర్ చెప్పినట్లు స్పీకర్ వింటున్నారంటూ అగౌరవ పరుస్తూ ఈటల మాట్లాడటం అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. స్పీకర్‌కు ఈటల బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

## 72 గంటలు దీక్ష చేస్తా

≫ దిగుతానని వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను తోడుకుపోతున్నా టిఆర్ఎస్ సర్కార్ పట్టించుకోవడం లేదని ఎంపీ మండిపడ్డారు. ఈ విషయంలోఅవసరమైతే సిఎంని కలుస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు కొద్దిరోజుల క్రితం ఇదే విషయమై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజల మధ్యరక్తపాతం జరిగితే టిఆర్ఎస్‌సర్కార్‌దే బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఎస్ఎల్‌బీసీకి కేటాయించిన నీటిని రద్దు చేస్తూ ప్రభుత్వం జీవో తెచ్చిందన్నారు. ఎస్ఎల్‌బిసికి కేటాయించిన 45 టిఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించారని చెప్పారు. గతంలో ఎస్ఎల్‌బిసికి కేటాయించిన 45 టిఎంసీలను యధావిధిగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బిసి నల్లగొండ జిల్లాకు సాగుతాగు నీరు అందించే ప్రాజెక్టు అని ఆయన గుర్తు చేశారు.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన బంగ్లా పధాని హసీనా

# నేటి నుంచి ఇసెట్-2022 కౌన్సెలింగ్

## 9 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం.. 17న సీట్ల కేటాయింపు

### అడ్మిషన్ల కన్వీనర్ నవీన్ మిట్టల్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2022 కౌన్సెలింగ్‌ను నేటి(బుధవారం) నుంచి ప్రారంభించనున్నారు. 9 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్లను ప్రారంభించడంతోపాటు.. వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈసెట్ అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి మొదటి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేస్తూ.. స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 09 నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 9 నుంచి 14 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 17న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది.

# 6 నిమిషాలే!

≫ హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. సభను కనీసం 20 రోజులు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు ఇటీవల గోదావరి వరదల వల్ల జరిగిన నష్టంపై శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. రాష్ట్రంలో అతివృష్టి, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిపై సభ్యులు చర్చించారు. ఈ చర్చ సందర్భంగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. కష్టాలో ఉన్న వరద బాధితులను సిఎం కెసిఆర్ ఆదుకున్నారని.. భద్రాచలం రక్షణకు రూ.వెయ్యి కోట్లు కేటాయించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరదసాయం ఒక్క పైసా కూడా రాలేదని ఆయన ఆరోపించారు.

**నలుగురు ప్యానెల్ స్పీకర్ల నియామకం**

అత్యవసరాలసమయంలో స్పీకర్ చైర్‌లో ఆసీనులై సభ నిర్వహించేందుకు నలుగురు ప్యానెల్ స్పీకర్లను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియామకం చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ ఎమెల్యేలు డిఎస్ రెడ్యా నాయక్, హనుమంతు షిండే, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంఐఎం ఎమ్మెల్యే మౌజం ఖాన్ పేర్లను సభలో ఖరారు చేశారు.

**బీఏసిలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు: భట్టి విక్రమార్క**

బిఏసీలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.... అసెంబ్లీ సమావేశాలు 20 రోజుల పాటు నిర్వహించాలని బిఏసీ సమావేశంలో కోరామన్నారు. అయితే 12,13 తేదీల్లో మాత్రమే నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. పని దినాలు కాకుండా... పని గంటలను పెంచుతామంటోందన్నారు. ముంపు, నిరుద్యోగం, వరదలు, ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్ తదితర అంశాలపై చర్చించాలని కోరామని అన్నారు. కనీసం 15,20 రోజులు సభ జరిగితే చాలా అంశాలు చర్చకు వచ్చేవన్నారు. విభజన హామీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడటం లేదని, దీనిపై మరింత ఎక్కువగా చర్చ జరగాలని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.

**స్పీకర్ అధ్యక్షతన బిఎసి సమావేశం**

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉదయం 11-30 గంటలకు ప్రారంభమైన 5,6 నిమిషాలకే ఈనెల 12వ తేదీకి వాయిదా పడింది. అనంతరం సమావేశాల అజెండా ఖరారుపై అసెంబ్లీ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో అసెంబ్లీ వ్యవహారాల కమిటీ(బిఏసీ) సమావేశమైంది. ఈనెల 12,13 తేదీల్లో శాసనసభ సమావేశాలు జరపాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని కాంగ్రెస్, మజ్లీస్ పార్టీలు కోరగా,, జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల దృష్ట్యా తర్వాత చూద్దామని ప్రభుత్వం తెలిపింది. పనిదినాలు బాగా తగ్గుతున్నాయని అక్బరుద్దీన్ ఓవైసి పేర్కొనగా... పనిదినాలు తగ్గినా ఎక్కువ సమయం నడుపుతున్నామని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. కొన్ని బిల్లులు, తీర్మానాలు ఉంటాయని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై చర్చిద్దామని అధికార పక్షం తెలపగా... రైతులు, నిరుద్యోగం, ధరలు, వదరలపై చర్చించాలని కాంగ్రెస్ కోరింది. మైనారిటీల సమస్యలు, హైదరాబాద్ అంశాలపై చర్చించాలని మజ్లీస్ పార్టీ కోరింది. ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సెప్టెంబర్ 16 నుంచి 3 రోజుల పాటు తెలంగాణ జాతీయ సమైక్యత ఉత్సవాలు ఉన్నందున సెప్టెంబర్ 12,13 తేదీలలో శాసనసభ నిర్వహించాలని అడ్వైయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, బిఏసీ సమావేశానికి బిజెఎల్పీ నేతను ఆహ్వానించలేదు. ఇప్పటి వరకు బిజెఎల్పీ నేతగా ఉన్న రాజాసింగ్‌ను బిజెపి సస్పెండ్ చేయడంతో పాటు, ఆయన ప్రస్తుతం జైలులో ఉన్నారు కూడా. ఈ నేపథ్యంలో మిగతా ఇద్దరు ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావులలో ఒకరు బిజెఎల్పీ నేతగా ఎన్నికైన తర్వాత ఆ విషయాన్ని లిఖిత పూర్వకంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సాంకేతిక ప్రక్రియ జరగలేదని సమాచారం.

**అస్త్రాలతో విపక్షాలు..**

అసెంబ్లీ సమావేశాల్లో పలు అంశాలను ప్రస్తావించేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి. వరదలు, రైతుల, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలు, నీటిపారుదల ప్రాజెక్టులు, ధరణి ఇబ్బంది, ఉద్యోగ నియామకాలు వంటి అంశాలపై ప్రశ్నించాలని విపక్షాలు భావిస్తున్నాయి. సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు రాష్ట్రంలో విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, వివక్షను ఎండగట్టాలని అధికార పక్షం భావిస్తోంది. కొన్ని బిల్లులను సర్కార్ ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టనుంది. జిహెచ్ఎంసీ, మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణలు సహా ఇతర బిల్లులు ఉన్నాయి.



రక్షణ మంత్రి రాజ్‌నాథ్ మంగళవారం మంగోలియాలో అధ్యక్షుడు ఉఖ్‌నాగిన్ ఖురేసుఖ్‌తో భేటీ దృశ్యం

## వారం - వర్జ్యం

**7-9-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ

ద్వాదశి రా.9-49; ఉత్తరాషాఢ మ.2-44

వర్జ్యం సా.6-28 ల 7-57

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృషభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** మొండి బకాయిలు వసూలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. వ్యవసాయదారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. శుభ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 141

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు6:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 141కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,337పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 11,632మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,36,440మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,222మంది కోలుకోగా (99.39శాతం) మంగళవారం190మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1004కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 59కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## రాజా సింగ్‌పై పిడి రద్దు పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** గోషామహాల్ ఎంఎల్ఎ రాజా సింగ్‌పై నమోదైన పిడిని వెంటనే రద్దు చేయాలని ఆయన సతీమణి ఉషా సింగ్ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణను న్యాయస్థానం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ అయ్యాయి. తన భర్తపై అకారణంగా పిడి నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించారని, ఉషా సింగ్ హైకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. సర్కారు కావాలని తనభర్తను అనేక కేసుల్లో ఇరికించి, పిడి నమోదుచేసి, జైలుకు పంపిందని ఆమె హైకోర్టుకు తెలపడం విదితమే. ఈ పిటిషన్‌ను మంగళవారంవిచారించిన హైకోర్టు దీనిపై సర్కారుకు నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

## 16న హైదరాబాద్‌కు అమిత్ షా

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరోసారి తెలంగాణలో పర్యటించనున్నారు. ఈమేరకు షెడ్యూల్ ఖరారు అయింది. ఇటీవల మునుగోడు సభలో పాల్గొన్న సంగతి తెలిసింది. మరోసారి ఈనెల 16న హైదరాబాద్ నగరానికి రానున్నారు. సెప్టెంబరు 17న పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగబోయే హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొంటారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర పదాధికారులు, ముఖ్యనేతలతో భేటి కానున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 143269
2nd Prize Rs.7000/- 12216
3rd Prize Rs.3500/-
08884 09177 15840 26473 30385
52447 79760 79875 80979 90779
4th Prize Rs.200/-
0305 0735 0984 1443 1735 2585 5366
5401 6277 6757
5th Prize Rs.100/-
0656 2890 3124 3666 4764 6189 6733
7255 7472 8074
6th Prize Rs.50/-
0039 2021 3757 4852 6283 8084 9169
0120 2035 3908 4882 6284 8122 9184
0404 2105 3916 4902 6656 8201 9277
0534 2395 3981 4961 6738 8299 9305
0679 2417 4035 4983 6822 8357 9351
0815 2485 4104 4999 6981 8528 9452
0860 2648 4258 5075 7063 8531 9471
0955 2694 4500 5092 7096 8647 9541
0960 2738 4541 5405 7307 8708 9586
1115 2926 4577 5453 7337 8743 9877
1127 3168 4617 5744 7422 8746
1216 3181 4622 5869 7705 8847
1860 3329 4812 5913 7833 8939
1950 3564 4838 5933 7870 8981
1997 3728 4843 6191 7920 8997

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 231528
2nd Prize Rs.7000/- 61339
3rd Prize Rs.3500/-
08642 12500 38387 45062 46110
68472 73908 74838 82714 87694
4th Prize Rs.200/-
0651 1632 3343 4970 5824 7104 7272
7943 8225 9240
5th Prize Rs.100/-
0258 2905 3415 5206 5946 6391 6688
7058 8935 9600
6th Prize Rs.50/-
0054 1164 2572 4996 6816 7700 8830
0071 1403 2787 5025 6826 7725 8835
0143 1425 3201 5030 6846 7835 9193
0235 1556 3228 5036 6889 7919 9296
0276 1633 3868 5295 6896 8005 9409
0361 1691 3905 5306 7022 8030 9561
0491 1756 3922 5428 7057 8033 9562
0613 1814 3936 5531 7194 8243 9605
0781 1910 3940 5593 7406 8314 9862
0914 1930 4033 5607 7423 8327 9981
1023 1997 4411 6011 7493 8443
1024 2199 4640 6270 7631 8566
1033 2331 4793 6337 7649 8616
1059 2386 4878 6442 7666 8727
1136 2425 4953 6463 7695 8749

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:06/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 865654
2nd Prize Rs.7000/- 97970
3rd Prize Rs.3500/-
05955 10434 33169 52375 55577
66487 69601 80256 81970 97761
4th Prize Rs.200/-
0164 1073 1215 5316 5860 5989 6497
6519 8835 8942
5th Prize Rs.100/-
0527 0839 1699 4755 5117 5496 5535
5684 5881 7718
6th Prize Rs.50/-
0071 2277 3949 5211 5926 7258 8636
0072 2382 3958 5234 5951 7287 8970
0241 2484 3990 5357 6217 7295 8987
0395 2492 3997 5358 6431 7365 8988
0630 2579 4132 5364 6474 7596 9004
0726 2590 4264 5373 6504 7703 9054
0750 2737 4425 5590 6536 7746 9060
0818 3152 4464 5592 6678 7887 9395
1196 3176 4544 5599 6718 7942 9450
1452 3240 4566 5733 6751 7994 9800
1625 3283 4593 5745 6822 8041
1688 3372 4978 5796 6884 8096
1789 3428 5036 5813 6939 8169
1971 3540 5077 5903 6963 8371
2079 3585 5146 5904 7109 8577

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 583971
2nd Prize Rs.7000/- 63399
3rd Prize Rs.3500/-
12639 32790 43943 48040 55104
68639 72373 79132 85536 91967
4th Prize Rs.200/-
1448 2786 4889 4978 5584 6072 6180
7750 7782 8735
5th Prize Rs.100/-
1053 3976 4862 4887 5148 5527 7582
7789 7970 9717
6th Prize Rs.50/-
0011 1340 2738 4561 6129 7567 8892
0033 1383 2931 4620 6171 7605 9016
0115 1489 2939 4906 6235 7644 9175
0272 1600 3089 5122 6268 7948 9213
0274 1692 3287 5161 6288 8007 9312
0521 1773 3395 5176 6307 8072 9349
0629 1778 3448 5317 6464 8190 9416
0667 2214 3474 5517 6561 8349 9597
0906 2294 3489 5540 6600 8379 9884
0910 2348 3754 5601 6627 8410 9977
0946 2428 3992 5733 6935 8480
0976 2536 3995 5767 6951 8512
0995 2632 4341 5817 6993 8611
1200 2651 4373 5918 7370 8626
1265 2728 4435 6040 7424 8721

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 664185
2nd Prize Rs.7000/- 22898
3rd Prize Rs.3500/-
06566 34053 36799 37677 50267
56931 66261 74366 89603 99267
4th Prize Rs.200/-
0681 2407 2603 2765 3374 4901 5107
6694 9615 9945
5th Prize Rs.100/-
0895 2611 2768 5133 6703 6707 6970
8201 8412 9969
6th Prize Rs.50/-
0012 1681 3363 4295 5915 6891 8830
0023 1708 3442 4411 5925 7306 8912
0112 1709 3477 4431 6123 7328 9040
0257 1730 3531 4755 6125 7500 9161
0384 1851 3592 4807 6270 7968 9265
0772 2059 3678 4927 6291 7983 9575
0860 2198 3751 5098 6302 8142 9601
0922 2237 3785 5161 6316 8210 9623
0942 2426 3811 5276 6396 8330 9689
1053 2475 3828 5522 6470 8418 9822
1134 2550 3873 5566 6515 8488
1218 2658 4130 5623 6539 8561
1349 2711 4195 5642 6639 8664
1367 2858 4215 5743 6773 8665
1572 2973 4284 5849 6814 8794

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 395637
2nd Prize Rs.7000/- 22063
3rd Prize Rs.3500/-
03554 08896 14326 28780 34325
42110 69090 70414 75510 91278
4th Prize Rs.200/-
2623 2643 4013 4434 4702 7084 7506
7905 7966 9129
5th Prize Rs.100/-
1760 3217 4203 4526 4710 6084 6585
7906 8539 8806
6th Prize Rs.50/-
0068 2034 3677 5088 6381 8403 9261
0189 2159 3797 5102 6485 8482 9315
0281 2202 3803 5159 6682 8489 9324
0364 2485 4069 5181 6854 8555 9392
0500 2547 4133 5270 7044 8669 9556
0560 2563 4159 5301 7139 8723 9628
0567 2591 4368 5370 7181 8798 9779
0813 2598 4514 5473 7292 8808 9808
1028 2628 4635 5583 7663 8825 9965
1037 2657 4638 5694 7676 8905 9974
1136 2957 4759 6087 8071 8994
1567 3169 4760 6203 8163 9130
1788 3171 4928 6229 8280 9179
1815 3550 4965 6241 8289 9207
2029 3658 4974 6328 8353 9249

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 375109
2nd Prize Rs.7000/- 48029
3rd Prize Rs.3500/-
03521 30409 43115 48305 58656
64620 66880 82393 90944 91745
4th Prize Rs.200/-
0843 0945 1409 2160 2454 4621 4822
5934 6222 9655
5th Prize Rs.100/-
3139 4072 4284 4551 6010 6255 6277
6569 7874 9954
6th Prize Rs.50/-
0006 1188 3089 4537 5748 7293 8831
0247 1198 3288 4655 5764 7298 9034
0261 1211 3316 4662 6025 7389 9127
0371 1444 3319 4683 6261 7399 9169
0448 1577 3425 4800 6459 7527 9178
0507 1608 3455 4921 6466 7537 9335
0573 1763 3539 5027 6476 7636 9438
0804 1866 3739 5036 6686 7692 9462
0839 1984 3897 5061 6725 8009 9492
0897 2144 3913 5113 6786 8218 9711
0925 2421 4024 5242 6893 8292
0975 2564 4062 5269 7034 8342
1045 2616 4120 5299 7111 8388
1059 3015 4273 5450 7212 8585
1073 3075 4488 5736 7225 8828

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 236453
2nd Prize Rs.7000/- 69406
3rd Prize Rs.3500/-
00513 09521 20768 26771 76916
79635 85254 89096 91181 97006
4th Prize Rs.200/-
0246 0322 0329 0505 1040 1168 4232
6151 6447 7914
5th Prize Rs.100/-
1455 2416 2807 3314 4009 6029 6221
7303 8452 9968
6th Prize Rs.50/-
0050 1762 3491 5014 6391 7601 8956
0068 1770 3595 5268 6533 7608 9187
0088 1838 3924 5377 6691 7660 9253
0131 1928 3988 5621 6825 7957 9424
0400 1937 4114 5692 6957 8070 9736
0401 1959 4226 5939 6981 8124 9874
0415 2134 4357 6006 6984 8126 9886
0451 2396 4433 6030 7041 8130 9889
0679 2563 4443 6053 7047 8338 9960
0760 2598 4580 6218 7151 8387 9979
1179 2654 4608 6241 7153 8461
1217 2737 4646 6260 7267 8470
1330 2891 4752 6279 7310 8554
1436 3330 4959 6288 7319 8558
1553 3362 4995 6383 7465 8574

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 936901
2nd Prize Rs.7000/- 28501
3rd Prize Rs.3500/-
06190 11701 38454 41308 47542
50776 67726 70783 85422 89861
4th Prize Rs.200/-
2880 4121 4974 5023 6235 7357 7953
8438 8515 9477
5th Prize Rs.100/-
0063 1671 2002 2913 3237 4039 4645
7759 9226 9680
6th Prize Rs.50/-
0209 1830 3277 4331 5583 6978 9236
0464 2037 3434 4363 5626 7058 9539
0792 2058 3499 4450 5681 7099 9589
0851 2099 3507 4642 5730 7199 9613
1156 2116 3820 4914 5814 7386 9699
1217 2118 3861 4978 6034 7452 9791
1303 2221 3890 5004 6240 7514 9802
1306 2276 3956 5005 6245 7585 9874
1380 2374 4004 5082 6290 7756 9893
1391 2517 4089 5298 6367 7793 9980
1429 2518 4106 5348 6390 8124
1617 2582 4110 5415 6422 8244
1666 2772 4186 5456 6651 8280
1796 2923 4203 5558 6669 8321
1808 3022 4280 5581 6731 8471

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 734396
2nd Prize Rs.7000/- 45206
3rd Prize Rs.3500/-
24499 35382 38105 55691 63368
63664 69048 70081 88801 99962
4th Prize Rs.200/-
1691 1844 2236 5153 5191 7490 8110
8487 9049 9717
5th Prize Rs.100/-
2047 3240 4593 5567 6469 6622 7164
7165 7523 9653
6th Prize Rs.50/-
0218 1583 3563 4919 6399 7839 8971
0400 1623 3577 4948 6438 7947 9209
0416 1640 3597 5162 6603 7969 9214
0464 1727 3844 5284 6679 7980 9289
0511 2077 3876 5311 6800 8036 9586
0676 2221 3979 5445 6855 8045 9650
0813 2409 4019 5468 6933 8192 9746
0842 2755 4022 5668 6985 8224 9788
0881 2856 4186 5723 7012 8227 9806
0974 2857 4284 5725 7020 8329 9961
1023 3053 4347 5839 7048 8631
1097 3054 4552 5861 7118 8695
1258 3134 4696 6115 7229 8731
1381 3219 4760 6117 7346 8870
1446 3417 4844 6148 7544 8878

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 657523
2nd Prize Rs.7000/- 79231
3rd Prize Rs.3500/-
13458 24325 35846 46644 57128
57981 68409 79960 81398 92436
4th Prize Rs.200/-
0170 0379 0526 1407 2634 7858 8018
8341 9172 9971
5th Prize Rs.100/-
0538 0674 1220 3806 3896 5824 6562
7888 8767 9812
6th Prize Rs.50/-
0035 1626 2901 4418 5793 7552 9094
0248 1693 3248 4517 5818 7622 9141
0420 1886 3287 4669 5945 7763 9148
0557 1924 3336 4691 5964 7807 9149
0690 2072 3506 4938 6036 8006 9261
0696 2110 3509 5151 6092 8050 9312
0698 2140 3533 5205 6234 8139 9420
0789 2353 3570 5265 6312 8322 9456
0818 2441 3617 5359 6609 8408 9462
0842 2543 3732 5386 6877 8479 9889
1026 2551 3908 5447 6966 8508
1150 2612 4042 5473 7126 8741
1332 2701 4130 5619 7282 8795
1338 2720 4236 5673 7354 8960
1614 2794 4279 5716 7439 9091

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 178453
2nd Prize Rs.7000/- 45115
3rd Prize Rs.3500/-
12226 23363 34400 45659 56772
67724 78888 89305 89782 91244
4th Prize Rs.200/-
0627 1740 2704 3016 3464 4955 6027
7115 7793 8883
5th Prize Rs.100/-
0851 1392 1501 2429 2619 3403 3449
6160 6750 7466
6th Prize Rs.50/-
0033 1925 3382 4900 6422 7834 8932
0073 2126 3430 4969 6528 7867 8998
0420 2128 3472 5028 6617 7903 9298
0573 2332 3510 5101 6660 7987 9346
0645 2360 3599 5237 6664 8045 9461
0705 2486 3630 5323 6726 8219 9487
0749 2551 3816 5370 6736 8249 9499
0835 2637 3961 5418 6765 8373 9560
0867 2695 4345 5469 7143 8398 9870
1211 2977 4391 5566 7169 8516 9889
1357 3031 4516 5581 7363 8543
1454 3066 4563 5980 7490 8549
1536 3155 4773 6004 7590 8559
1549 3191 4820 6140 7597 8637
1645 3309 4860 6351 7723 8726



పుప్పాలగూడ ఓఆర్ఆర్ వద్ద ప్రపంచస్థాయి సైక్లింగ్ ట్రాక్ భూమిపూజ తర్వాత మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### పర్యావరణహిత రవాణా వ్యవస్థకు

## పునాది వేస్తున్నాం

పుప్పాలగూడ ఓఆర్ఆర్ వద్ద

"ప్రపంచస్థాయి సైక్లింగ్ ట్రాక్"కు భూమిపూజ

వచ్చే వేసవిలోపు అందుబాటులోకి తేవాలి: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థకు ఊతమిచ్చేలా సైక్లింగ్ ట్రాక్ నిర్మాణంకు పునాది వేస్తున్నామని మున్సిపల్ అండ్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంకు మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు పక్కన "ప్రపంచ స్థాయి సైక్లింగ్ ట్రాక్"కు మంత్రులు సబితారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి మంత్రి కేటీఆర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్విట్టర్‌లో ఓ స్నేహితుడు చేసిన సూచనతో అధికారుల బృందంను సౌత్ కొరియా, దుబాయిలకు పంపించి వరల్డ్ క్లాస్ సైక్లింగ్ ట్రాక్ నిర్మాణంకు ముందుకు వచ్చామని తెలిపారు. తొలి దశలో రూ.95కోట్ల వ్యయంతో 3.లైన్లతో కూడిన 23.కిలో మీటర్ల పొడవు, 4.5.మీటర్ల వెడల్పు సైక్లింగ్ ట్రాక్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. ఈ సైక్లింగ్ ట్రాక్ పై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 16.మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని కూడా చేస్తున్నామని తెలిపారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే వచ్చే వేసవి లోపు ఈ ట్రాక్‌ను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ సైక్లింగ్ ట్రాక్ 24.గంటలు ఓపెన్‌గా ఉంటుందని, ఇక్కడ సొంత సైకిళ్లుగాని, అద్దె సైకిళ్లుగాని తొక్కేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ప్రపంచ స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించేందుకు అనువుగా దీన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే తొలి సారిగా హైదరాబాద్ నగర శివారుల్లోనే సైక్లింగ్ ట్రాక్‌ను నిర్మిస్తున్నామని, హైదరాబాద్‌ను ఆదర్శ నగరంగా నిలిపేందుకు అన్ని వనరులను ఉపయోగించుకుంటామన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం ఎఫెక్ట్

## దేశవ్యాప్తంగా 30 చోట్ల ఇడి సోదాలు

హైదరాబాద్‌లో ముగ్గురు మద్యం

వ్యాపారుల ఇళ్లలో తనిఖీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో వెలుగుచూసిన లిక్కర్ స్కాంకు సంబంధం చి సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నేపథ్యంలో కేంద్ర దర్యా ప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మంగళవారం నాడు దేశ వ్యాప్తంగా 30 ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించగా ఇందులో హైదరాబాద్ నగరంలో ముగ్గురు వ్యాపారుల ఇళ్లలోనూ సోదాలు జరిగాయి. దేశ రాజధాని ఢిల్లీతో పాటు బెంగళూరు, లఖనవు, గురుగ్రాం, ముంబాయి, హైదరాబాద్ నగరాలలో ఈ సోదాలు జరిగాయి. హైదరాబాద్‌కు సంబ ంధించి ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితులుగా భావిస్తున్న హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారులు అభిషేక్‌రావు, ప్రేంసాగ ర్, సృజన్ రెడ్డిల ఇళ్లలో ఈడీ అధికారులు ఆరు గంటల పాటు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యాపారులను ఈడీ అధికారులు ప్రశ్నించారు. దీం తో పాటు వారి ఇళ్లలో కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## ఇంజినీరింగ్ మొదటి విడతలో

## 60,208 సీట్ల కేటాయింపు

13కల్లా ఫీజు చెల్లించి, రిపోర్టింగ్ చేయాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** తెలంగాణలో ఇంజనీరింగ్ మొదటి విడుత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొదటి విడుతలో 60,208 సీట్లను విద్యార్థులకు కేటాయించారు. మంగళవారం మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు వివరాలను సాంకేతిక విద్యాశాఖ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 176 ప్రభుత్వ ప్రైవేట్ కాలేజీల్లో మొత్తం 71,288 ఇంజనీరింగ్ సీట్లకు గానూ 60,208 సీట్లను కేటాయించగా 11,078 సీట్లు మిగిలిపోయాయి. 16 ప్రభుత్వ యూనివర్సిటీ 4845 సీట్లకుగానూ 4118 సీట్లు భర్తీ కాగా,727 సీట్లు మిగిలాయి. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 1460 సీట్లకు 1138 సీట్లను కేటాయించగా 322 సీట్లు మిగిలాయి. 158 ప్రైవేటు కాలేజీల్లో 64,981 సీట్లకు 54,952 సీట్లు భర్తీ కాగా 10,029 సీట్లు మిగిలినట్లు అధికారులు వెల్లడించారు. ఈడబ్ల్యుఎస్ కోటా కింద 4943 సీట్లను అభ్యర్థులకు కేటాయించారు. ఒక యూనివర్సిటీ, 31 కాలేజీల్లో 100 శాతం సీట్లు నిండిపోయాయి. ధృవపత్రాల పరిశీలనకు 74,334 మంది హాజరయ్యారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ అనుబంధ కోర్సులకు అభ్యర్థుల నుంచి డిమాండ్ ఉండటంతో 98.49 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తం 41,506 సీట్లకు గానూ 40,878 సీట్లు భర్తీ కాగా 628 సీట్లు మాత్రమే మిగిలాయి. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,కంప్యూటర్ ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్ బిజినెస్ సిస్టం, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో 100శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 99.91శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఇంఫర్మేషన్ టెక్నాలజీలో 99.76శాతం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(డాటా సైన్స్) కోర్సులో 99.64 శాతం సీట్లు నిండిపోయాయి. అదే విధంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లో 80.96శాతం, సివిల్ మెకానికల్ అలైడ్ కోర్సుల్లో మొత్తంగా 36.75శాతం మాత్రమే సీట్లు భర్తీ అయ్యాయి.

## కెసిఆర్ అసంబద్ధ విధానాలతో

## అప్పుల ఊబిలో తెలంగాణ డిస్కంలు

బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో సిఎం కెసిఆర్ అసంబద్ధ విధానాలతో ఇప్పటికే తెలంగాణ డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ తరుణ్‌చుగ్ మండిపడ్డారు. సిఎం కెసిఆర్ సోమవారం నిజామాబాద్ బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్రంపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. వ్యవసాయ పంపులకు మీటర్లు పెడతారన్న దాని గురించి కెసిఆర్ తప్పితే ఎవరు మాట్లాడటం లేదన్నారు. కెసిఆర్ మాత్రం ప్రతి మీటింగ్‌లో మోటార్లకు మీటర్లు పెడుతారంటూ ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పదేపదే ఒకే అబద్దాన్ని చెప్పే ప్రజలు అది నిజమని భావిస్తారనేది కెసిఆర్ ఆలోచన అన్నారు. ఏ తప్పు చేయకుంటే కెసిఆర్ సిబిఐ, ఈడిలను ఎందుకు పదేపదే ప్రస్తావిస్తున్నాడన్నారు. భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నాన్నారు. కెసిఆర్‌కు రాజ్యాంగ వ్యవస్థలపై నమ్మకం లేనట్లు, నేరస్థులను పట్టుకనేందుకు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సిబిఐ, ఈడిలను పదేపదే వివాదాల్లోకి లాగి,వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తెలంగాణలో కెసిఆర్‌కు స్థానం లేదని, ప్రజలకు ఆయనకు గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నారన్నారు. దేశంలో బిజెపి ప్రత్యామ్యాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ ఢిల్లీలో చాలా మందే పెద్ద క్యూలో ఉన్నారని, కెసిఆర్ కూడా క్యూలో నిలుచోవచ్చునన్నారు. ప్రచారం కోసం చట్టబద్ధమైన సంస్థలను రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు.

# దక్షిణాది మహానగరాలను వణికిస్తున్న అతిభారీ వర్షాలు

## నిన్న చెన్నై, హైదరాబాద్, నేడు బెంగళూరు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాలలోని మహా నగ రాలు ప్రతీయేటా వర్షాకాలంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు హడలెత్తి పోతు న్నాయి. కుండపోత వర్షాలు ముంబాయి నగరాన్ని దశాబ్ద కాలంగా వరుసగా వణికిస్తుండగా ఈ జాబితాలో ఇప్పుడు దక్షిణాది నగరాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ చేరా యి. చెన్నై నగరం ఐదేళ్లలో నాలుగుసార్లు అతి భారీ వర్షాల కారణంగా ఇబ్బందులకు గురవగా హైదరాబాద్, బెంగళూరు మహా నగరాలు వరుసగా మూడవ ఏడాది కూడా కుండపోత వానలతో తడిసి ముద్దయ్యాయి. సిలికాన్ సిటీ బెంగళూరు నెల రోజుల వ్యవధిలో మూడుసార్లు భారీ వర్షాలకు వణికిపోయింది. ఆది, సోమ వారా ల్లో ఆ నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా దాదాపు అన్ని నగరాలు నదులను తలపించాయంటే పరిస్థితి తీవ్రతను ఊహించుకోవచ్చు. వచ్చే నవంబర్ నెల వరకు అంటే మరో మూడు నెలల పాటు బంగాళాఖాతంలో వాయుగుండాల సీజన్ వుండే వీలుండడంతో దక్షిణాది నగరాలను మరిన్ని భారీ వర్షాలు ముంచెత్తే వీలుందని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో తలెత్తే వరద నీటి సమస్యపై వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరికలు చేస్తున్నా ముంపు తప్పడం లేదు. ఈ విషయంలో సర్కారీ విభాగాలు పాఠాలు నేర్వక పోవడం గమనార్హం. దేశంలో రుతుపవనాల్లో వస్తున్న అనూహ్య మార్పులకు తోడు వాతావరణంలో చోటుచేసుకుంటున్న తేడాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఓవైపు అతివృష్టి ఇంకోవైపు అనావృష్టిని చవిచూస్తుండడం తెలిసిందే. ఇది భారత్‌లోనూ తీవ్ర ప్రభావం చూపుతుండడం విదితమే. ఈ ఏడాది యూరప్ దేశాలతో పాటు అనేక దేశాలు కరువుతో విలవిలలాడుతుండగా ఇదే సమయంలో ఆస్ట్రేలియా, భారత్, పాకిస్తాన్ సహా పలు ఆసియా దేశాలు కుండ పోత వానలతో తడిసి ముద్దవుతున్నాయి. గడచిన కొన్నేళ్లుగా వర్షా కాలంలో కురుస్తున్న అతి భారీ వర్షాలు గ్రామీణ ప్రాంతాలతో పాటు మహా నగరాల ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేయసాగాయి. ఈ విషయంలో ముంబాయి మహా నగరం మొదటి స్థానంలో వుందని చెప్పాలి. గత పదేళ్లుగా ప్రతీ ఏడాది వర్షా కాలంలో ముంబాయి నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కు రుస్తున్నాయి. కొన్నిసార్లు గంటల వ్యవధిలోనే 50 నుంచి వంద సెంటీమీటర్ల వరకు వర్షం కురుస్తుండడం పరిపాటిగా మారిందంటే అక్కడ రుతుపవనాల్లో వచ్చిన మా ర్పులు, అనూహ్య వాతావరణ పరిస్థితుల గురించి ఊహించుకోవచ్చు. ఇక దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాలు వరుసగా గడచిన మూడేళ్లుగా భారీ వర్షాల ధాటికి వణికిపోతున్నాయి. ఇందులో హైదరా బాద్‌లో 2020, 2021 సంవత్సరాలలో వానలు దంచి కొట్టడం తెలిసిందే. ముఖ్యంగా గత ఏడాది అనేకమా ర్లు నగరంలోని అనేక కాలనీలు నెలల తరబడి నీటిలో మునిగిపోయాయి. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల మధ్య కురిసిన అతి భారీ వర్షాలు ఎంతటి బీభత్సం సృష్టించాయో అందరికి తెలిసిందే. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చ రించినా గంటల వ్యవధిలో 30 సెంటీమీటర్లకు మించి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు ఊహించలేక పోవడం భారీ నష్టాన్ని మిగిల్చింది. జంట నగరాలలో గత ఏడాది ఐదారుసార్లు వరు సగా మూడు రోజులు అంతకు ఎక్కువ రోజుల



పాటు వర్షాలు కురిశాయి. అయితే ఇంతకు ముందు కురిసిన వర్షాలు పది నుంచి 15 సెంటీ మీటర్లలోపే వుండగా గత ఏడాది ఇది 30 సెంటీమీటర్లను దాటింది. వర్షం ధాటికి అనేక చోట్ల ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతినగా ముందు జాగ్రత్త చర్యగా కొన్నింటిని రెండు, మూడు రోజుల పాటు మూసివేశారు. ఇక ఈ ఏడాది విషయానికి వస్తే జూన్ నెలలో మొదలైన వర్షాలు ఆగస్టు రెండవ వారం వరకు కురిశాయి. తాజాగా మంగళవారం మళ్లీ దంచికొట్టాయి. ఇక చెన్నై నగరంలో ఈ ఏడాది రుతు పవనాలకు ముందుగానే అతి భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. సాధారణంగా తమిళనాడులో నవంబర్ నెల లో వర్షాకాలం మొదలై నాలుగైదు నెలల పాటు వానలు కురుస్తాయి. అయితే ఈసారి ఆగస్టు నెలలోనే మూడుసార్లు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాలలో వానలు విపరీ తంగా కురిశాయి. ఈ వానలతో చెన్నై మహా నగరం తడిసి ముద్దయ్యింది. ఇక సిలికాన్ సిటీ బెంగళూరులో ఈ ఏడాది రెండు నెలలుగా వర్షాలు వదలడం లేదు. గడచి న నెల రోజులుగా పలుమార్లు ఆ నగరాన్ని వర్షం అన్ని వైపులా కుమ్మేయడంతో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. తాజాగా ఆది, సోమవారాల్లో కురిసిన 15 సెంటీమీటర్ల వర్షానికే బెంగళూరు బెంబేలెత్తి పోయింది. దీంతో లోతట్టు ప్రాంత వాసులను అక్కడి సర్కారు సురక్షిత ప్రాంతాలకు తరలించింది. ఈ వర్షాల కారణంగా పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు పలు సంస్థలలో వరద నీరు చేరి పనులకు ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం బెంగళూరు నగరంలో వర్షం తగ్గినా వరదనీరు ఇంకా రహదారులపై ఏరులై ప్రవహిస్తుండడం, ఇదే సమయంలో లోతట్టు ప్రాంతాలలోనూ నీరు నిలిచి వుండడంతో సామాన్య ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. అయితే బెంగళూరు నగరంలో మరో రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో ప్రజలు ఆందోళనలో వున్నారు.

### మారుతున్న రుతుపవనాల సీజన్

### గొలుసుకట్టు చెరువుల పునఃనిర్మాణం అనివార్యం

ఇదిలావుండగా దేశ వ్యాప్తంగా రుతుపవనాల సీజన్ కొన్నేళ్లుగా గతి తప్పు తోంది. భారత్‌లో నైరుతీ రుతుపవనాలు, ఈశాన్య రుతు పవనాల వల్ల వానలు కురుస్తుండ గా ఈ సమయంలో కచ్చితంగా వర్షాలు పడే నమ్మకం కలగడం లేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రుతుపవనాల సమయంలో కొన్నిసార్లు వానలు కు రవక పోగా కొన్నిసార్లు అతిభారీగా కురుస్తుండడం ఇందుకు ఉదాహరణగా వారు చెబుతున్నారు. ఈ ఏడాది నైరుతీ రుతుపవనాలు ఇంకా ముగియక ముందే ఇవి హి మాయలకు వెళ్లిపోవడంవల్ల తెలంగాణ సహా దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలలో ఎండలు మండి పోతున్నాయని వారంటున్నారు. ఇదే సమయంలో బంగాళాఖాతంలో రుతు పవనాల సమయంలో ఏర్పడాల్సిన వాయు గుండాలు ఈసారి కొన్నిసార్లు పెద్దగా ప్రభావం చూపకపోగా, ఇంకొన్నిసార్లు అతిగా చూపాయని వారు తెలిపారు. వా తావరణంలో చోటుచేసుకున్న, చేసుకుంటున్న అనూహ్య మార్పుల వల్ల ఇలా జరుగుతున్నాయని వారంటున్నారు. ఇక మహా నగరా లలో కురుస్తున్న భారీ, అతి భారీ వర్షాలను తట్టుకునేందుకు పాత కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, కుంటలను పునర్మించాలని నిపుణులు కోరుతున్నారు. మెరుపువానల వల్ల వచ్చే వనద నీటిని తట్టుకునేందుకు వాటికి ఒక క్రమ పద్ధతిన దిశ,దశ ఇచ్చేందుకు గొలుసుకట్టు చెరువులే మార్గమని వారం టున్నారు. ఇదే సమయంలో వరదనీరు సాఫీగా వెళ్లేందు కు వున్న నాలాలపై వున్న కబ్జాలను పూర్తిగా తొలగించాలని వారు కోరుతున్నారు. సర్కారీ విభాగాలు వేసవి కాలంలోనే ప్రణాళికలు రూపొం దించి, వాటిని వర్షాలు కురిసే సమయంలో పటిష్టంగా అమలు చేస్తే చాలా వ రకు సమస్యలు పరిష్కారం అవుతాయని వారంటున్నారు. ఈ విషయంలో రాష్ట్రాలకు కేంద్రం తమవంతుగా సహాయం అందించాలని నిపుణులు చెబుతున్నారు.

# తెలంగాణ విద్యుత్ కేంద్రానికి రుణం ఇవ్వండి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల విషయంలో కేంద్ర మంత్రులు పరస్పర విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. తెలం గాణ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రుణాల మంజూరును నిలిపివేయవద్దని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కెసింగ్‌కు తాజాగా రాసిన లేఖ చర్చనీయాంశమవుతోంది. తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టిఎస్ జెన్‌కో)కు గతంలో మంజూరు చేసిన రుణాలను విడుదల చేయాలని, వాటిని ఆపివే యవద్దని, ఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాకు సంబంధించిన పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా ప్రధానంగా తెలంగాణలోని యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించి గత నెలాఖరు నాటికి 1,000 కోట్ల రూపాయల మేర బకాయిలు కేంద్ర విద్యుత్ ఆర్థిక సంస్థల నుండి తెలంగాణ జెన్‌కోకు రావాల్సి ఉన్నట్లు అంచనా. మణుగూరు వద్ద 1080 మెగావాట్ల సామర్థ్యంతో భద్రాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, మరో 4 వేల మెగావాట్లతో నల్లగొండ జిల్లా దామెరచర్ల వద్ద యాద్రాద్రి, కొత్తగూడెంలో ఇంకో 800 మెగావాట్ల సామర్థ్యంతో 7వ దశ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాన్ని జెన్‌కో చేపట్టింది. ఈ మూడు కేంద్రాల నిర్మాణం పనుల నిమిత్తం 30 వేల కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భెల్‌కు అప్పగించారు. అయితే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర నిధులు విడుదల చేయక పెండింగ్‌లో ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రి మహేంద్రనాథ్‌పాండే మరో మంత్రి ఆర్‌కె సింగ్‌కు లేఖ రాశారు. కాగా ఈ లేఖకు కేంద్ర విద్యుత్ శాఖ స్పందిస్తూ రుణం ఎందువల్ల నిలిపి వేయబడిం దనేదానిపై వివరాలు ఇవ్వాల్సిం దిగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు లేఖ రాసింది. కాగా తెలంగాణలోని భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పనులకు గాను రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (ఈఆర్‌సీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి)లతో రుణాల నిమిత్తం టిఎస్ జెన్‌కో ఒప్పందాలు చేసుకుంది. అయితే కేంద్రం రుణాలపై ఫిజికల్ రెస్పాన్సి బిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌ఎంబి) ఆంక్షలు అమలు చేస్తున్న నేపథ్యంలో రుణాలను విడుదల చేయకుండా ఆయా విద్యుత్ ఫైనాన్స్ సంస్థలు నిలిపి వేశాయి. రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తు ఇస్తూ మరల ఒప్పందాన్ని చేసుకుంటేనే మిగిలిన రుణం విడుదల చేస్తామని ఇటీవల విద్యుత్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ జెన్‌కోకు రాసిన లేఖలో స్పష్టం చేసింది. దీనిపై జెన్‌కో స్పందించక పోవడంతోనే బకాయిలను పెండింగ్‌లో ఉంచినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

> యాద్రాద్రి పవర్ ప్రాజెక్టుకు
> పెండింగ్‌లో రూ.1000 కోట్లు
> చర్చనీయాంశంగా కేంద్ర మంత్రుల వ్యవహారం

# ఇంజినీరింగ్ ఫీజు పెంపుపై విద్యార్థి, యువజన సంఘాల మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై హైకోర్టు మధ్యంతర తీర్పుపై విద్యార్థి, యువజన సంఘాలు భగ్గుమంటున్నాయి. ఇంజనీరింగ్ ఫీజులు పెంచాలనే హైకోర్టు నిర్ణయం పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేలాగ ఉందని సంఘాలు నాయకులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు పెట్రేగి పోతున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరుశురాం, ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయక్ కన్నా ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు పేరుతో ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకోవడం సరైంది కాదన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెంచిన ఫీజులను మొత్తం ప్రభుత్వమే భరించాలన్నారు. ఎంసెట్ మొదటి దశ సీట్ల కేటాయింపు వరు కూడా ఫీజులపై ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించకపోవడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఫీజులు పెంచుకోవచ్చని యాజమాన్యాలకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వడమంటే రాష్ట్రంలో పేద వర్గాల విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమేనని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా కరోనా మూలంగా చాలా మంది తమ ఆదాయాలు కోల్పోయారని.. ఇలాంటి తరుణంలో పేద విద్యార్థులకు బాసటగా నిలవాల్సిన న్యాయస్థానాలు ఫీజులు పెంచుకోవాలనే తీర్పుల వలన మరింత మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల పెంపుపై కౌంటర్ దాఖలు చేసి ఫీజులు ఉపసంహారణ చేసేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై హైకోర్టు తీర్పు సరైంది కాదని భారత ప్రజాతంత్ర యుజవన సమాఖ్య(డివైఎఫ్ఐ) అభిప్రాయపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల వలన పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులపై తీరని భారం పడుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులపై స్పష్టమైన విధానం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. మూడేళ్లకోసారి నిర్ణయించే ఫీజులపై రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించి నిర్ణయం చేయకపోవడం కౌన్సెలింగ్ ప్రారంభం అయి సీట్లు కేటాయించే నాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఫీజులపై మౌనం వహించడం సరైంది కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులపై భారం పడకుండా స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

> హైకోర్టు నిర్ణయంతో
> పేద విద్యార్థులు ఉన్నతవిద్యకు దూరం
> ప్రభుత్వం పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

# తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించే కుట్ర

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ పోరాట చరిత్రను తప్పుదోవ పట్టించేందుకు కుట్ర జరుగుతుందని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ విమోచన దినోత్సవాలకు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్త భాష్యం చెబుతున్నారన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉమ్మడి హైదరాబాద్ జిల్లా కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలో పార్టీ పరిస్థితి, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణపై దాదాపు రెండు గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దేశమంతటికి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం వస్తే తెలంగాణాకు మాత్రం 13 నెలలు ఆలస్యం అయిందన్నారు. నాటి నిజాం రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు నలిగిపోయారన్నారు. నిజాం అరాచకాలు, రజాకార్ల పాలపై తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మం, దొడ్డి కొమురయ్య, కొమురంభీం షోయుబల్లాఖాన్ వంటి తెలంగాణ పోరాట యోధులు చరిత్రను భావి తరాలకు తెలియజనీయకుండా కెసిఆర్ కుట్ర చేస్తున్నారన్నారు. అందులో భాగంగా దారుస్సాలం నుంచి వచ్చే నిర్ణయాలకు తలొగ్గి తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో కెసిఆర్ కొత్త భాష్యం చెబుతున్నారన్నారు. కెసిఆర్ చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ, ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేది వరకు విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలంటూ పిలుపునిచ్చారు.

> తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం
> పేరిట కెసిఆర్ కొత్త భాష్యం
> ఉమ్మడి హైదరాబాద్ కోర్ కమిటీ సమావేశంలో బిజెపి
> ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్

## 485 కొత్త సబ్‌సెంటర్ల నిర్మాణం

రూ.203 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

జూమ్ మీటింగ్‌లో అధికారులతో మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 485 కొత్త సబ్ సెంటర్ల నిర్మాణంతో పాటు 206 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మరమత్తులు, 43 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కొత్త భవనాల నిర్మాణాలను చేపట్టడానికి రూ.203కోట్లు విడుదల చేసినట్లు, వెంటనే టెండర్లు పూర్తి ఈ డిసెంబరు నాటికల్లా పనులన్ని పూర్తిచేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మంత్రి హరీష్‌రావు సూచన మేరకు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి తన ఇంటి నుంచి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కొత్త భవనానికి రూ.1.5కోట్లు, ఒక్కో సబ్ సెంటర్ నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధుల్లో మిగిలిన నిధులను వినియోగిం చుకోవాలన్నారు. ఆయా పనులను అనుకున్న సమయంలో పూర్తిచేయాలన్నారు. ఈనెల 9వ తేదీలోగా టెండర్లు పూర్తిచేసి వచ్చే డిసెంబరులోగా నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ కమిషన్ హన్మంతరావు, ఈఎన్‌సి సంజీవరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ లోటుగా 14 రాష్ట్రాలకు

## రూ.7,183 కోట్లు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రెవెన్యూ లోటు కింది దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాలకు 7,183 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఈ మొత్తం నిధులను గ్రాంట్ రూపంలో విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు కింద 86,201 కోట్ల రూపాయలను 14 రాష్ట్రాలకు ఇవ్వాలని 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం ఈ గ్రాంటును రాష్ట్రాలకు విడుదల చేయాలని ఈ నివేదికలో పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.25/2022-23/ABD/DB/NIT/588, తేది: 06.09.2022
హైదరాబాద్, నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ యందు 17.09.2022న నిర్వహింపబడే తెలంగాణ జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు మరియు సెరిమోనియల్ పరేడ్‌ను పురస్కరించుకొని సెక్యూరిటీ గ్రిల్‌తో పాటుగా బారికేడింగ్ మరియు ఇతర భద్రతా ఏర్పాట్లను చేయుట, డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06.09.2022న మ.2.30 గం.లు, డౌన్‌లోడ్ ముగింపు తేది: 12.09.2022న మ.2.00 గం.లు, బిడ్ తెరుచు తేది: 12.09.2022న మ.2.30 గం.ల తర్వాత మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) అసెంబ్లీ భవనముల డివిజన్, హైదరాబాద్
DIPR.No.6480-PP/CL/Advt/1/2022-23, తేది: 06.09.2022

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, పెద్ద అంబర్‌పేట మునిసిపాలిటీ, రంగారెడ్డి జిల్లా (TS)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
"ఇ"-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై పనులకు టెండర్ కోరబడుతున్నది. బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేది: 06.09.2022 ఉ.10.30గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 09.09.2022 మ.3.30గం. తదుపరి వివరాలు 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. బిడ్స్‌ను ఆహ్వానించు కార్యాలయం: కమిషనర్, పెద్ద అంబర్‌పేట మునిసిపాలిటీ, TS, సెల్ నం. 9030413639, 9440868304.
సం/-. కమిషనర్, పెద్దఅంబర్‌పేట మునిసిపాలిటీ.
DIPR.No.6468-PP/CL/Advt/1/2022-23 తేది: 06.09.2022

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్, సిద్దిపేట వారి కార్యాలయము, (సిద్దిపేట జిల్లా)
టెండరు ప్రకటన నెం.E1/1924/2021 ఆసక్తి వ్యక్తీకరణ (EOI) తేది: 05.09.2022
సిద్దిపేట మునిసిపాలిటీలో 'ఏది ఎక్కడ ఎలాగుందో అలాగే' ప్రతిపదికన చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల సేకరణకు అనుభవం గల సంస్థ నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ఆహ్వానింపబడుచున్నవి. ఆసక్తి గల సంస్థలు వారి డాక్యుమెంటును 06.09.2022 నుండి సిద్దిపేట మునిసిపాలిటీ యందు దాఖలు చేయవచ్చును. టెండరు డాక్యుమెంటు దాఖలుకు చివరి తేది: 13.09.2022న మ.3.00గం.లు, EOI డాక్యుమెంట్లు కోసం దరఖాస్తుదారు రూ.5,000/-ల డిమాండ్ డ్రాఫ్టును (వాపసు చేయబడనిది) మునిసిపల్ కమిషనర్, సిద్దిపేట మునిసిపాలిటీ వారి పేరిట సిద్దిపేట మునిసిపాలిటీ యందు చెల్లునట్లుగా తీయవలెను. ఏదేని సందేహాలకు, కమిషనరు, సిద్దిపేట మునిసిపాలిటీ, లేదా మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీరు, సిద్దిపేట మునిసిపాలిటీ వారిని 9505507247 సంప్రదించగలరు (లేదా) సిద్దిపేట మునిసిపాలిటీ కార్యాలయమును ఉ.10.00గం.ల నుండి సా.5.00గం.ల వరకు సంప్రదించవచ్చును. EOI డాక్యుమెంటు యొక్క మరిన్ని ఇతర నియమ నిబంధనల కొరకు https://siddipetmunicipality.telangana.gov.in/ పై లాగాన్ కాగలరు.
DIPR.No.6456-PP/CL/Advt/1/2022-23 తేది: 06.09.2022 సం/-. కమిషనర్, సిద్దిపేట మునిసిపాలిటీ.

తెలంగాణ ప్రభుత్వం
దమ్మాయిగూడ మున్సిపలు కౌన్సిలు కార్యాలయం, మేడ్చల్ మాల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
దమ్మాయిగూడ మునిసిపల్ కమిషనర్ నమోదిత కంట్రాక్టరుల నుండి పనులకు టెండర్లు కోరుతున్నారు. క్ర.సం.1 దమ్మాయిగూడ మునిసిపాలిటీలో నీటి సరఫరా పనుల నిర్వాహణకు 300mm డయా స్లూయిస్ వాల్వ్ మరమ్మత్తులు. 2. మునిసిపల్ సిబ్బందికి యూనిఫామ్‌ల ఏర్పాటు. సరఫరా మరియు బట్వాడా (ప్యాంట్‌లు, షర్ట్‌లు, అన్ని సైజుల ఎప్రాన్‌లు, ఎంబ్రాయిడరీ పనులతో చీరెలతో బ్లౌజ్ పీస్‌లు (DMC) 3. మునిసిపాలిటీకి చెందిన ట్రాక్టర్‌లు, ట్రాలీలు, ఆటో, ఆగర్ యంత్రం వగైరాలకు అవసరమైన పరికరాల ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులు. 4. మునిసిపల్ సిబ్బందికి సబ్బులు, నూనె సరఫరాకు సేకరణ సరఫరా. 5. మునిసిపల్ సిబ్బందికి తువ్వాళ్లు, బూట్లు, చెప్పులు సరఫరాకు సేకరణ మరియు సరఫరా. పై అయిదింటికీ మొత్తం సొమ్ము లక్షలలో-రేట్ల కొరకు కొటేషన్. 6. మునిసిపాలిటీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై ఇంజనీరింగ్, విభాగానికి సెప్టెంబరు 2022 నుండి ఆగస్టు 2023 వరకు (12 నెలలు) ఒక వర్క్ ఇనస్పెక్టర్ నియామకం-మొత్తం సొమ్ము లక్షలలో - 4.70 లక్షలు. 1. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 07.09.2022 ఉ.10.00గం. 2. బిడ్ దాఖలు ముగింపు తేది, సమయం : 10.09.2022 మ.2.30గం. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. తదుపరి ఏవైనా స్పష్టీకరణలకు దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం, SBI ఎదుట, దమ్మాయిగూడ క్రాస్‌రోడ్ R/oను సంప్రదించవచ్చును (లేదా) ఫోన్ నం.+919154075626, +919154075627 సంప్రదించండి.
సం/-. కమిషనర్, దమ్మాయిగూడ మునిసిపాలిటీ.
DIPR.No.6463-PP/CL/Advt/1/2022-23 తేది: 06.09.2022

వార్త


నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ క్రీడలో మునిగితేలుతుండడం దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటిని ఇరుకున పెట్టేందుకు కేంద్రప్రభుత్వం ఆడుతున్న జగన్నాటకంలో సామాన్యులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్ ఫ్లూ లాంటి విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా ఒక్కటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. వీటి బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఆస్పత్రిపాలవుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా ఈ విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేయడం మామూలే అయినా ఇటీవల కాలంలో బాగా పెరిగిపోతున్నాయి. గతంలో ఇంతటి తీవ్ర పరిస్థితులను ఎదుర్కొన్న దాఖలాలు లేవని డాక్టర్లే అంగీకరిస్తున్నారు. దేశంలో ప్రజారోగ్యం ఇంతటి తీవ్ర పరిస్థితుల్లో ఉంటే బాధ్యతకలిగిన పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ వ్యాధులే కాదు కేన్సర్, ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై వారూవీరు అనిలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తల వంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నోకొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. కరోనా చేసిన బీభత్సం మరువకముందే మంకీపాక్స్‌తోపాటు మరికొన్ని వ్యాధులు ప్రబలిపోతున్నాయి. వర్షాలు అధికం కావడం, వరదల నీరు వెళ్లేదారి లేక మురుగుకుంటలు ఏర్పడడం, తద్వారా దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలు విజృంభిస్తున్నాయి. అటు ప్రైవేట్ ఆస్పత్రులు, ఇటు ప్రభుత్వ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతి ఎలావున్నా చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారు రోజువారీ కూలీలు, చివరకు మధ్యతరగతి ప్రజల పరిస్థితికూడా దారుణంగా తయారైంది. అన్నింటికంటే ముఖ్యంగా మౌలికవసతులు ఏర్పర్చడంలో నేటికీ పాలకులు సఫలీకృతం కాలేకపోతున్నారు. అదుపు లేకుండా విస్తరిస్తున్న డెంగ్యూ పై తెలంగాణా ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. నియంత్రించేందుకు చర్యలకు శ్రీకారం చుట్టింది. సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, పురపాలకశాఖ మంత్రి సమావేశం నిర్వహించి నివారణకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణాలోనే కాదు దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ విషజ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషజ్వరాలు ఇలా పెద్ద ఎత్తున సోకడం ఇది మొదిటి సారికాదు, చివరి సారి కాకపోవచ్చు. ముందుజాగ్రత్తలు లేకపోవడమేఇందుకు ప్రధాన కారణంగా చెప్పచ్చు. నిధుల కొరత లాంటి అనేక సమస్యలతో దేశంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి రాను రాను పతనావస్థకు చేరుకొంటున్నది. భారత్‌లో వైద్య ఆరోగ్య వ్యవస్థల్లోని డొల్లతనం, కొవిడ్ మహమ్మారి కళ్లకు కట్టింది. వైద్యరంగంలో మౌలికసదుపాయాలు, ముఖ్యంగా మానవ వనరుల కొరత ఎంత తీవ్రంగా ఉందో మొన్నటి కరోనాకాలం అద్దంపట్టింది. దేశంలో దాదాపు ఆరులక్షల మందికిపైగా వైద్యులు, ఇరవై లక్షల మందికిపైగా నర్సుల కొరత ఉన్నట్లు గతంలో అధ్యయనం చేసిన నిపుణుల బృందం స్పష్టం చేసింది. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రస్థాయిలో ఉంది. వైద్యుల కొరత విషయంలో జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు అగ్రస్థానాల్లో ఉన్నాయి. వైద్యుల కొరతను తీర్చేందుకు పాలకులు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేయలేకపోతున్నారు. జాతీయవైద్యమండలి వివరాల ప్రకారమే భారత్‌లో ఉన్న దాదాపు ఐదువందల అరవైకిపైగా వైద్యకళాశాలలో ఎనభైఆరు వేలసీట్లు అందుబాటులో ఉన్నాయి. సీట్ల కొరతతో దేశం నుంచి వేలాది మంది విద్యార్థులు చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు తరలిపోతున్నారు. మొత్తం మీద గ్రామీణ ప్రాంతంలో ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకున్నదనే చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతిఅటుంచి చిన్న వ్యాధులకు వాడే సూదిమందు, మందుబిళ్లలు, ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. మొత్తానికి ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోవాలనే దుస్థితిలో పాలకులు ఉన్నారనేది వాస్తవం. అన్నింటికంటే మించి గ్రామీణ ప్రజలను అల్లాడిస్తున్న విషజ్వరాల సమాచారాన్ని సేకరించే వారే కరవయ్యారు. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కార్యక్రమం దాదాపు ఆగిపోయిందనే చెప్పొచ్చు. ఉన్నకొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. అందువల్ల వ్యాధుల తీవ్రత గురించి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. నగరాల్లో కొంతమేరకు సమాచారం సేకరించగలుగుతున్నా గ్రామీణ ప్రాంతాలు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. పాలకులు ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ప్రజారోగ్యాన్ని కాపాడే విషయంలో త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. అవసరం మేరకు నిధులు, సిబ్బందిని నియమించాల్సిన సమయమిది.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమెన్ ఫ్రాంక్లిన్

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాత తరంవారే ప్రతిభను గౌరవిస్తారు.



కోల్టన్

## ప్రజావాక్కు



### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్ భూపాపల్లిజిల్లాలోని కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వంప్రకటించాలి. గతంలో కాటారం కరీంనగర్ జిల్లాలో, మంథని డివిజన్‌లో ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కాటారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి రావడం జరిగినది. కాటారం ప్రస్తుతం వ్యాపారం, వాణిజ్య, విద్య కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహా ముత్తారం, మల్హర్, పలిమెల, మహదేవ్‌పూర్‌తోపాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన త్రివేణి సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నది. నిత్యం కాటారం గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. కాటారం నుండి మిగతా మండలాలు సుమారు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ప్రస్తుతం కాటారంలో సబ్ డివిజన్ అధికారి ఉన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ కార్యాల యాలు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్‌కి కావలసిన అన్ని అర్హతలు కాటారానికి ఉన్నాయి. ప్రభుత్వం, కాటారం మండల కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా ప్రకటించి అభివృద్ధిపరచాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రైతు భరోసా- నేతిబీరలో నెయ్యి

రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు అయినా, జలాశయాలు నిండుకుండల్లా ఉన్నా, రైతుపరిస్థితి దయనీయంగా ఉంది. నాసిరకం విత్తనాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వేసిన పంటకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంది. గత 20 రోజులుగా వర్షాభావంతో వేసిన పైర్లు బెట్టకు వస్తున్నాయి. మరోవైపు పాలకుల నిర్లక్ష్యంతో సాగునీటి వనరులకు మరమ్మతులు లేక, పంట కాలువల నిర్మాణాలు లేక, పొలాలకు పారాల్సిన నీరు వృధాగాపోతున్నది. సాగు ఖర్చులు పెరిగి, దిగుబడులు తగ్గి రైతులు పూర్తిగా నష్టపోయే దుస్థితి నెలకొంది. ఇక రైతు భరోసాకు అర్థం లేకుండాపోయింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మద్యం అమ్మకాలపై వక్రభాష్యాలు

ధరలుపెంచడంవల్లనే రాష్ట్రంలోమద్యపానం తగ్గిందని ముఖ్యమంత్రి చెప్పడం వాస్తవ విరుద్ధం. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం నాసిరకం కావడంతో మద్యపాన ప్రియులు అవకాశం ఉన్నంతవరకు పక్కరాష్ట్రాలనుంచి అక్రమంగా వస్తున్న మద్యాన్ని సేవిస్తున్నారు. పేదలునాటుసారాకి అలవాటు పడిపోయారు. మరోవైపు పనులులేక, ఆదాయం లేక కూడా మద్యం వినియోగం తగ్గింది. అసలు మద్యం అమ్మకం లెక్కల్లోనే పారదర్శకత లేదన్న విమర్శలు వస్తున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాలకుల నిర్లక్ష్యానికి రైతుబలి

గతసంవత్సరం పులిచింతల ప్రాజెక్టు గేట్ కొట్టుకుపోయినప్పుడే దినపత్రికల్లో రాష్ట్రంలో వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ఇంజినీరింగ్ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆతర్వాత అన్నమయ్య డాం వరద సందర్భంలోనూ అధికారుల నిర్వాకంతో డాం కొట్టుకుపోయింది. అయినా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులమరమ్మతులు, నిర్వహణపై దృష్టి సారించలేదు. పైగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందంటూ బురద రాజకీయాలతో కాలక్షేపంచేశారు. ఇప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ కొట్టుకుపోయి నీరంతా వృధాగాపోతుంది. ఇప్పటికే వివిధ సాగునీటి ప్రాజెక్టులలో అమర్చిన గేట్ల లీకేజీలతో ఎంతో నీరు వృధాగా పోతున్నది. పూడికలు తీయడం లేదు. గుర్రపు డెక్క, రబ్బరుకాడ, జమ్మువంటి నీటిమొక్కలతో కాలవల్లో నీరుసరిగా పారడం లేదు. కిందిస్థాయి అధికారులు ఎప్పుడు అడిగినా ( మూడు సంవత్సరాలుగా తప్పించుకుంటున్నారు.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పోక్సో చట్టంపై ప్రచారం కల్పించాలి

మనదేశంలో బాలికలపై అఘాయిత్యాల కేసులు పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటి నేరాల నివారణకు భారత ప్రభుత్వం2012లో పోక్సో చట్టం తీసుకువచ్చింది. బాలికలపై వేధింపులు, లైంగికదాడుల నివారణకు ఎన్ని చట్టాలు తెచ్చినా అత్యాచారయత్నాలు ఆగడంలేదు. కామాంధుల వక్రబుద్ధి మారడంలేదు. యుక్తవయసులో బాలికలలో వచ్చే శారీరక, మానసిక మార్పులగురించి, యువకులు చెప్పే మాయమాటల గురించి పాఠశాల, కళాశాల స్థాయిలో మహిళా ఉపాధ్యాయులు ప్రతివారం అవగాహన కల్పించాలి. పోక్సో చట్టం గురించిన పోస్టర్లను ప్రతి పాఠశాలలో, కళాశాలలో ఏర్పాటు చేయాలి. పోక్సో మొబైల్ యాప్ గురించి కౌమార బాలికలకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వి.ఆర్.యేల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాలలో పనిచేస్తోన్న వి.ఆర్.యేలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నారు. గత పది రోజులుగాఅన్నిమండల కేంద్రంలలో నిరవధికసమ్మెకు దిగారు. చాలిచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్న వీరి డిమాండ్లు న్యాయ సమ్మతమైనవే. ఉద్యోగభద్రత కల్పించాలని, అసెంబ్లీలో సియం చెప్పిన విధంగా పే స్కేల్స్ వర్తింపచేయాలని, వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. వారి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

-కె. రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హాస్టళ్లలో ఏదీ 'ఆహార భద్రత'?

**ఓ ఐ.పియస్ అధికారి ఎనిమిది సంవత్సరాలపాటు కార్యదర్శిగా ఉన్నప్పుడు ప్రపంచస్థాయి ఉన్నత విద్యాప్రమాణాలను నెలకొల్పడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో అడవులకే పరిమితమై జీవించే గిరిజన బిడ్డలను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే క్రమంలో మాలా వత్ పూర్ణలాంటి అనేకమంది ఆణిముత్యాలను సృష్టించిన ఆదర్శ వంతమైన రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమాహారంగాకేస్‌స్టడీ కోసం హార్వర్డ్‌విశ్వవిద్యాలయ పరిశోధకులను ఆకర్షించిన గురుకులాల వ్యవస్థ ఈరోజుకనీసం పౌష్టికాహారాన్ని సమకూర్చలేక కనీస పారిశుధ్యాన్ని కొనసాగించలేక పనేషియా హెల్త్‌కమాండ్ సెంటర్ లాంటి నిరంతర ఉచితప్రత్యేక వైద్యవ్యవస్థను కొనసాగించలేక సదరు గురుకులాల విద్యార్థుల అకాలమరణాలకు కారణమవుతుండడానికి కారణాలను ఎలాంటి భేషజాలకు పోకుండా ఆత్మపరిశీలన చేసుకోవాలి.**



నీలం సంపత్

రెండువేల రెండు సంవత్సరంలో చేసిన 86వ రాజ్యాంగ సవరణలో భాగంగా సవరించబడిన ఆర్టికల్ 21ఎ ప్రకారం ఈ దేశంలో ఆరు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను సమకూర్చాల్సిన బాధ్యత విద్యాహక్కు చట్టం ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే కావడం గమనార్హం. అందులో భాగంగానే దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పాలకులు ఈ రాజ్యాంగపరమైన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. సదరు బాధ్యతను నిర్వర్తించే క్రమంలో భాగంగా అర్హులైన నిరుపేద బడుగుబలహీన వర్గాల విద్యార్థుల కోసం వీలైన చోట్లలో రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపిస్తూ వీలుకాని కొన్ని చోట్ల మధ్యాహ్న భోజన సహాయాన్ని సమకూరుస్తూ మరోవైపు సదరు ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానంగా వసతి గృహాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విధానాల లోపమో, హాస్టళ్ల నిర్వాహకుల పర్యవేక్షణ వైఫల్యమో, వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం మూలంగానో, సరైన పారిశుధ్యపరిస్థితులు లేక అనారోగ్యం బారినపడో లేదా ఫుడ్‌పాయిజనింగ్ మూలంగానో రాష్ట్రంలోరోజూ ఏదో ఒక రెసిడెన్షియల్ పాఠశాలలోనో, సంక్షేమ వసతి గృహంలోనో పదులసంఖ్యలో విద్యార్థులు అనారోగ్యం బారినపడడమే కాదు, అక్కడక్కడా అకాల మరణాల పాలిట పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీనవర్గాలకుచెందిన విద్యార్థులకు వారసత్వ సంపదగా వచ్చిన రక్తహీనత ఫలితంగా సక్రమించే అనేక ప్రాణాంతక అంటువ్యాధులు, మెజారిటీ సంక్షేమ విద్యాసంస్థలకు సొంత భవనాలు లేక ఇరుకు గదుల్లోనో, ఆరు బయట అనారోగ్యకర పరిసరాల్లో వంటలను చేస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం లోపించడం కొంతమంది ప్రిన్సిపాల్లూ, వార్డెన్ల అవినీతి కారణంగా కల్తీతోకూడిన ఆహార పదార్థాలు వంటశాలల్లోకి ప్రవేశిస్తుండడం, ఇన్ని జరుగుతున్నా వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగు నియంత్రణ చర్యలను తీసుకోవాల్సిన పర్యవేక్షక సిబ్బంది మామూళ్లతో సరిపుచ్చుకుంటూ ఉదాసీనతతో వ్యవహరిస్తుండడంతోపాటు పురుగులూ, బొద్దింకలతో కూడిన ఆహార పదార్థాలు కొన్ని చోట్ల విద్యార్థుల ప్రాణాలను తీసే విషపదార్థాలుగా మారుతున్న వైనం బాధాకరం. ఈ దేశ భవిష్యత్ ఆశాకిరణాలుగా మారుతారనుకునే విద్యార్థులు అకాల మృత్యువాత పడుతుంటే సదరు వసతి గృహాలకు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు కూతవేటు దూరంలో ఉన్న జిల్లాస్థాయి అధికారుల నేతృత్వంలోని ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తుతుండడం సమస్యను మరింత జటిలం చేస్తుంది. దీనికి తోడు సదరు విద్యాసంస్థలను క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రిన్సిపాల్‌కు హాస్టళ్ల నిర్వహణలో భాగంగా రోజూ వంట వాళ్ల పని తీరుని ప్రత్యక్షంగా పర్యవేక్షించడం అదనపు భారంగా మారడం, మరీ ముఖ్యంగా హాస్టల్ బోర్డర్లు అనారోగ్యం బారిన పడినప్పుడు వారికి అవసరమైన తక్షణ ట్రీట్‌మెంట్‌ను సమకూర్చే ఆర్థిక వెసులుబాటు గానీ వైద్యసదుపాయాలు గాని వసతి గృహాలలో అందుబాటులో లేకపోవడం కారణంగా వారు ఇలాంటి అత్యంత దురదృష్టఘటనలు జరగకుండా నివారించలేకపోతున్నారనే భావన కూడా ప్రచారంలో ఉంది. ఐదువందలపైచిలుకు బోర్డర్లు అరకొర వసతులతో కూడిన వసతి గృహాలలో నివసించాల్సి వస్తున్న నేపథ్యంలో అపరిశుభ్రతతో కూడిన వాతావరణంలో విద్యార్థులు అనారోగ్యం బారినపడుతున్నారు. అనారోగ్యం బారినపడిన విద్యార్థులకు దగ్గరలో వున్న ప్రభుత్వ ఆస్పత్రులే ఏకైక దిక్కు. కాగా ప్రైవేట్ ప్రాక్టీస్ రుచిమరిగిన డాక్టర్లు



అందుబాటులో ఉండకపోవడం ఫలితంగా సదరు ఆస్పత్రుల్లో పనిచేసే నర్సింగ్ సిబ్బందే తూతూ మంత్రంగా ఏ రోగ నిర్ధారణ పరీక్షలు చేయకుండానే తమకు తోచిన మందుబిళ్లలతో వైద్యం చేసి తగ్గకపోతే జిల్లా, రాష్ట్రస్థాయి హాస్పిటళ్లకు రెఫర్ చేసి చేతులెత్తేస్తుండడం తీరా సదరు పెద్దాస్పత్రులకు విద్యార్థులను చేరవేసే క్రమంలోనే రోగం ముదిరి మార్గమధ్యంలో మరణిస్తున్న వైనాన్ని గమనిస్తే గుండె చెరవుతోంది. ట్రిబుల్ ఐటి లాంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలే అపరిశుభ్రత నిలయాలుగా మారుతుంటే మామూలు సంక్షేమ వసతిగృహాల నిర్వహణ నడిగేదెవరు? ఆర్.జి.కె.టి.యు బాసర లాంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలో గత కొన్ని నెలలుగా అత్యంత అనారోగ్యకరమైన, పారిశుధ్యలేమితో కూడిన పరిసరాల్లో, కలుషితమైన ఆహార పదార్థాలను తింటూ అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థుల అగచాట్లను ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సాక్షిగా తెలుసుకున్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యక్ష కార్యాచరణతో ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. శాశ్వత వైస్ చాన్సలర్ నియామకం తీరని కోరికగా మిగిలింది. విద్యార్థులకు అవసరమైన లాప్‌టాప్‌లు, లేదా కనీసం టాబ్లెట్లైనా సమకూర్చాల్సిన బాధ్యతను ప్రభుత్వం మరిచిపోయింది. పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారాన్ని అందించమని ప్రాధేయపడిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి రాష్ట్ర విద్యాశాఖామంత్రి సిల్లీగా మాట్లాడకండంటూ చేసిన ప్రకటన అత్యంత దురదృష్టకరమైనదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ట్రిబుల్ఐటిలో ఈ అత్యంత దురదృష్టకరమైన పరిస్థితులకు కారణం స్థానిక పత్రికల్లో విలేకరులుగా పనిచేస్తున్నవారే బినామీల రూపంలో కాంట్రాక్టర్లుగా కొనసాగడమే ఆరోపణలు అదే మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినా ప్రభుత్వం సదరు నేరస్తులెవరో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం అనేకఅనుమానాలకుతావిస్తోంది. మరోవైపు ఈ దయనీయ స్థితి గురించి ఎవరు ప్రశ్నిస్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా ముద్రవేయడం, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో సాక్షాత్తూ ఈ రాష్ట్రగవర్నర్ పర్యటించి విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అనేకసమస్యలను ఎదుర్కొంటున్న వైనాన్ని పత్రికలూ, ప్రసార సాధనాల ముందు ప్రస్తావించినప్పుడు కేంద్ర ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతుందని ఎదురుదాడి చేయడంతోపాటు గవర్నర్ విజిట్ తర్వాత విద్యార్థులను ప్రశ్నించేహక్కుని ఉక్కుపాదంతో అణచివేయాలనే నిర్ణయంతీసుకోవడమంటే విద్యార్థులను సైతంప్రభుత్వం రాజకీయ శత్రువులుగా భావిస్తుందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహార పంపిణీ, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులతోపాటు వసతిగృహాలలో వంటశాలల పని తీరుని మెరుగుపరచాలి. వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యాన్నిపరిరక్షించడానికి అవసరమైన వైద్యసదుపాయాల కల్పన కోసం ఓ ప్రత్యేక వైద్యవ్యవస్థను ఏర్పాటు చేయాలి. లేదా నిర్దిష్ట సూచన లలో ప్రభుత్వ వైద్య వ్యవస్థకైనా అనుసంధానం చేస్తూ నిరంతరం పర్యవేక్షించాలి. అన్నింటికన్నా ముఖ్యంగా ఓ ఐ.పియస్ అధికారి ఎనిమిది సంవత్సరాలపాటు కార్యదర్శిగా ఉన్నప్పుడు ప్రపంచ స్థాయి ఉన్నత విద్యాప్రమాణాలను నెలకొల్పడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో అడవులకే పరిమితమై జీవించే గిరిజన బిడ్డలను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే క్రమంలో మాలావత్ పూర్ణలాంటి అనేకమంది ఆణిముత్యాలను సృష్టించిన ఆదర్శవంతమైన రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమాహారంగా కేస్‌స్టడీ కోసం హార్వర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులను ఆకర్షించిన గురుకులాల వ్యవస్థ ఈ రోజు కనీసం పౌష్టికాహారాన్ని సమకూర్చలేక కనీస పారిశుధ్యాన్ని కొనసాగించలేక పనేషియా హెల్త్ కమాండ్ సెంటర్‌లాంటి నిరంతర ఉచితప్రత్యేక వైద్యవ్యవస్థను కొనసాగించలేక సదరు గురుకులాల విద్యార్థుల అకాలమరణాలకు కారణమవుతుండడానికి కారణాలను ఎలాంటి భేషజాలకు పోకుండా ఆత్మపరిశీలన చేసుకోవాలి. వేలకోట్ల రూపాయల బడ్జెట్‌తో నిర్వహించబడే రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో అడుగడుగునా అవినీతి అనకొండలు విద్యార్థుల కడుపుగొడుతూ తమ కడుపులు నింపుకునే ప్రమాదమున్న నేపథ్యంలో ఫుడ్ ప్రొవిజన్స్ ప్రొక్యూర్‌మెంట్ దగ్గర నుండి కుకింగ్, సానిటేషన్ కాంట్రాక్టర్ల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# భారత్ జోడోయాత్ర కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

డా.యం.సురేష్‌బాబు

సామాజిక, సామరస్యాన్ని, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టింది. ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల బతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండాపోయింది. లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజాసంఘాలు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. 80 ఏళ్ల క్రితం ఇదే రోజున మహాత్మాగాంధీ నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఐదేళ్ల తర్వాత ఈ ఉద్యమం భారతదేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిందని ఆయన అన్నారు. భారతదేశం అంతటా ఐక్యతా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి పాన్-ఇండియన్ మార్చ్‌ను గుర్తించ డానికి ఉద్దేశించిన ప్రతిష్టాత్మక యాత్ర. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఇది సైద్ధాంతిక యుద్ధం. కాంగ్రెస్ సిద్ధాంతం మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తుంది. కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే భారతదేశాన్ని రక్షించగలరు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలతో కలిసి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను ఓడిస్తుంది. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ పౌర సమాజ సంస్థల ప్రతినిధులతో సంభాషించారు. దాదాపు వందకుపైగా పౌర సమాజ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు ఈయాత్రలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ ఏడవ తేదీన శ్రీకారం చుట్టనున్న భారత్‌జోడో యాత్ర కన్యాకుమారిలో మొదలై కశ్మీర్‌లో పూర్తికానుంది. ఇందులో భాగంగా దేశంలోని 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల గుండా ఏకంగా 3,570 కిలోమీటర్ల పొడవునా ఈయాత్ర కొనసాగనుంది. కలిసి నడుద్దాం, దేశాన్ని కలిపి ఉంచుదాం (మిలే కదమ్.. జోడే వతన్) నినాదంతో సుదీర్ఘంగా ఐదు నెలలపాటు ఈ ప్రజా ఉద్యమం ముందుకు కొనసాగుతుంది. ఏకధృవ సామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, విద్వేషాలను రూపుమాపేందుకు కాంగ్రెస్ నడుం బిగించింది. కుల, మతాలకతీతంగా దేశ ప్రజానీకం పాదయాత్రలో కదంతొక్కనున్నారు. పాదయాత్రగా కొనసాగే ఈ కార్యక్రమాన్ని స్వాతంత్ర్య భారతంలో అతిపెద్ద ప్రజాస్వామ్య ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలని పార్టీ భావిస్తోంది. తమిళనాడులోని కన్యాకుమారి నుండి పాదయాత్రను మొదలు పెట్టనున్నారు. తర్వాత తిరువనంతపురం, కొచ్చి, నీలాంబర్, మైసూరు, బళ్లారి, రాయచూర్ మీదుగా యాత్రను కొనసాగిస్తారు. షెడ్యూల్‌లో భాగంగా తెలంగాణలోని వికారాబాద్‌లోనూ యాత్ర ఉంటుంది. మహారాష్ట్రలో నాందేడ్, తర్వాత జల్గావ్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, రాజస్థాన్‌లోని కోటా పట్టణం తర్వాత దౌసా, అల్వార్‌లో పాదయాత్ర ముందుకు వెళ్లనుంది. ఉత్తరభారతం విషయానికొస్తే ఉత్తరప్రదేశ్‌లోని బులందర్ షహర్, తర్వాత దేశ రాజధాని ఢిల్లీ, అంబాలాలనూ పాదయాత్ర పలకరించనుంది. జమ్మూ పట్టణం, ఆ తర్వాత చివరిగా శ్రీనగర్‌లో పాదయాత్ర పూర్తికానుంది. భౌగోళికంగా నదీజలాలు, కొండలు, అటవీ ప్రాంతం పాదయాత్ర మార్గానికి ఆటంకం కలగకూడదని అవి లేని మార్గాల్లో పాదయాత్ర రూట్‌మ్యాప్‌కు కాంగ్రెస్ నాయకులు తుదిరూపునిచ్చారు. ●

# ఎర్రకోట నుండి చేసిన ప్రతిజ్ఞలు ఏమయ్యాయి?



డాక్టర్. ఏనుగొండ నాగరాజ నాయుడు

మన ప్రధానమంత్రులు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎర్రకోటపై నుంచి గత 75 సంవత్సరాలుగా ప్రసంగిస్తూ అనేక వాగ్దానాలు ప్రజలకు ఇస్తున్నారు. నేడు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మన ప్రధాన మంత్రి రాబోయే 25 సంవత్సరాల్లో చేయవలసిన భవిష్యత్తు కార్యక్రమాన్ని పంచసూత్రపథకం లాగా ప్రజలకు ఐదువాగ్దానాలు చేశారు. 2047వ సంవత్సరం నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలి. వలస పాలన మూలాలను తొలగించాలి, దేశ వారసత్వాన్ని కాపాడాలి, ఐక్యత సమగ్రదేశంగా భారత్ ఉండాలి. దేశ పౌరులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాల తర్వాత ప్రధాని పైవాటిని సాధించాలని కోరుకుంటున్నారంటే ఆశ్చర్యం వేయక పోదు. ఈ ఐదు లక్ష్యాలను సాధించడానికి కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అనేకమంది పోరాడి ప్రాణత్యాగం చేసిన తర్వాతనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. 75 సంవత్సరాలు గడిచిపోయాయి. ఒక్కసారి గతాన్ని సింహావలోకనం చేసుకుంటే మొదటి ప్రధానమంత్రిగా పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రమాణస్వీకారం తర్వాత వలస పాలన దోపిడీ నుంచి పేదరికాన్ని నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వ పర్యవేక్షణలో పంచవర్ష ప్రణాళికలు రూపొందించి శాస్త్ర సాంకేతిక పారిశ్రామిక వ్యవసాయ అభివృద్ధికి పునాదులు వేశారు. ప్రజల జీవన ప్రమాణాల నుంచి జీవన ఉపాధి సౌకర్యాలు కల్పించి ఉత్పాదక, అనుత్పాదక రంగాలను బేరీజు వేసుకొని పెట్టుబడులు పెట్టారు. తద్వారా సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని ప్రయత్నించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికను ప్రచురించాం. ఇందులో పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇచ్చినా వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచి 25శాతం ఉత్పత్తులను పెంచాం. శ్రమ సాంద్రత ఉత్పత్తిపద్ధతుల ద్వారానే ఇది సాధ్యమైంది. అయితే కాంగ్రెస్ పెద్దలంతా భూస్వామ్య వారసులే అయినందున రాష్ట్రాలలో గాని దేశంలోగానే కాంగ్రెస్ పాలనే కాబట్టి ఆశించిన మేరకు భూసంస్కరణల అమలు కాలేదు. దున్నేవాడికే భూమి చెందలేదు. రెండో పంచవర్షప్రణాళిక ప్రభుత్వ పర్యవేక్షణలో పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం వలన ప్రైవేట్ రంగాన్ని నియంత్రించడంవలన లైసెన్స్ రాజ్యమనిఆనాడు పాలకులు పేరు తెచ్చుకోవడం జరిగింది. అయినప్పటికీ వ్యవసాయ రంగంలో 20శాతం వృద్ధి పారిశ్రామిక రంగంలో ఏడుశాతం వృద్ధి తద్వారా జాతీయ ఆదాయం నాలుగుశాతం పెరిగి ఆర్థిక వ్యవస్థ ఆశాజనకంగా వృద్ధిలోకి రావడం జరిగింది. అయితే జనాభా రెండు శాతం పెరగడంవలన ఆనాడు ఆ వృద్ధి పేదరికాన్ని నిరుద్యోగాన్ని తొలగించలేకపోయింది. అంతేకాకుండా కాంగ్రెస్ పాలన దేశంఅంతా సాగుతుండగా నియంతృత్వధోరణి వలన దేశంలో ప్రజాస్వామ్యం పరుగులెత్తలేకపోయింది. చివరకు కొత్త కాంగ్రెస్ పాత కాంగ్రెస్‌గా కాంగ్రెస్ చీలిపోయింది. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించవలసి వచ్చింది. నూతనంగా దేశవ్యాప్తంగా జనతాపార్టీ ఆవిర్భవించింది. అలా మొదటి మూడుదశాబ్దాలలో అనగా 1950-1980మధ్యకాలంలో జాతీయ ఆదాయం పెరుగుదల రేటు కేవలం 3.5శాతంగాఉండడం వలన ఇలా అతితక్కువగా జాతీయఆదాయ పెరుగుదల రేటుకు హిందూ గ్రోత్‌రేట్ అని నామకరణం చేశారు. పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేశాయి. ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది. అమెరికా సహాయం కోసం మన రూపాయి విలువను తగ్గించారు. వ్యవసాయరంగంలో హరిత విప్లవాన్ని అమెరికా సహాయంతో యాంత్రీకరణ చేపట్టి భూసంస్కరణలకు తిలోదకాలు ఇచ్చారు. 1980-84 మధ్యకాలంలో శ్రీమతి ఇందిరా సోషలిస్ట్ నాయకురాలుగా 20 సూత్రాల ఆర్థిక పేదరిక నిర్మూలన పథకాన్ని చేపట్టి బ్యాంకులను జాతీయకరణచేసి ఏకస్వామ్య పెట్టుబడిదారులను నియంత్రించి దేశ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. 1984లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యకు గురికావడం ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ1984-89 మధ్యకాలంలో ప్రధానమంత్రిగా పాలన సాగించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో దేశాభివృద్ధి జరగాలని ప్రయత్నించినప్పటికీ, అప్పటికే అప్పులపాలైన దేశం సరళీకృత ఆర్థిక విధానాన్ని చేపట్టి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ వాణిజ్య సంస్థ కనుసన్నల్లోకి దేశం పోయింది. 1989లో రాజీవ్ గాంధీ కూడా హత్యకు గురికాబడ్డారు. ఇలా దేశంఅశాంతికి గురైంది. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయి. తరువాత పివి నరసింహారావు నాయకత్వం, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేసిన ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ సూచనలతో నూతన ఆర్థిక విధానాన్ని దేశాభివృద్ధి వ్యూహంగా రూపొందించారు. ఈ క్రమంలో పేదలు బడుగు బలహీనవర్గాలకు స్వాతంత్ర్యంగానీ సమానత్వం గానీ స్వేచ్ఛగాని అందరినీ కలుపుకొనిపోయే వృద్ధిగాని అనగా అవకాశాలు అందరూ పొందేవిధంగా దేశాభివృద్ధిలేనందు వలన అట్టడుగువర్గాలకు నిరాశే మిగిలింది. వలస పాలన ఛాయలలో ప్రజలు బతకవలసి వచ్చింది. అప్పటి యూపిఏ గవర్నమెంట్ కానీ ఇప్పుడు ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కానీ దీనికి బాధ్యులుగా మిగిలారు. 2047 నాటికి మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా కావాలనీ ఇప్పుడు మన ప్రధానమంత్రి నిన్నటి ఆగస్టు 15న పిలుపునివ్వడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకనగా సరళీకృత ఆర్థిక విధానాల వలన మిలియనీర్ బిలియనీర్లుగా పేదలు నిరుపేదలుగా కులమత విభేదాలతో ప్రజలు ఉంటే దేశం మెరిసిపోతున్నదని ప్రచార ఆర్భాటాలకు 20మిలియన్ డాలర్లు ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. వాస్తవంగా భారతదేశం పేదదేశం కాదు. అలాగే మెరిసిపోతున్న దేశంకాదు. నిరుపేదలు ఉన్నదేశం. జాతీయ ఆదాయం పెరుగుతున్నరేటులోనే ప్రజలకు ఆదాయాలు పెరిగి ఉంటే ఉద్యోగిత పెరిగి ఉండేది. పేదరికం పోయిఉండేది. ప్రపంచంలోనేమో భారత్ అగ్రగామి దేశంగా స్థూలజాతీయ ఉత్పత్తిలో రెండవస్థానంలోఉంది. నూరు దేశాలకు అప్పుకూడా ఇచ్చాం. అనేక రంగాలలో గణనీయంగా ఉత్పత్తులను సాధించాం. ప్రపంచ కుబేరులలో మనవారు చాలామంది తమ స్థానాన్ని పొందగలిగారు. 2000లో మనదేశంలో తొమ్మిదిమంది మాత్రమే బిలియనీర్లు ఉండగా 2022లో 237 మందికి పెరిగారు. బిలియనీర్లసంపద మన పేదలకు పంచితే ఒక్కొక్కరికి మూడు లక్షల ఇరవైవేలు వస్తుందని నిపుణుల అంచనా. ఇలా భారత్ పెద్దల పెన్నిధిగా ఉండి ప్రపంచ పేదలలో ఒకటిబై నాలుగవ వంతు పేదలుమనదేశంలోనేఉన్నారు. 2020లో ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మన దేశంలో ఒకేఒక్క శాతం జనాభాదగ్గర 43శాతం సంపదఉండగా, 50శాతం జనాభా దగ్గర కేవలం 2.8శాతం మాత్రమే సంపద ఉన్నది. ఆకలి ఎక్కువగా ఉన్న 107దేశాలలో 94వ స్థానంమనది. స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు మాత్రం ఘనంగా జరుపుకుంటున్నాం. ఇప్పుడు మరలా మన ప్రధానమంత్రి ఇరవైఐదు సంవత్సరాల లోపు మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ అభివృద్ధి వ్యూహం పేదరికం నిరుద్యోగాన్ని నిర్మూలించే దిశగా ఉంటుందా లేక మిలియనీర్లు, బిలియనీర్లు అయ్యే విధంగా ఉం టుందా? ఈ అభివృద్ధి వ్యూహం ఆదాయ అసమానతలను పేదరి కాన్ని, కుల, మత, వివక్షతను ఆకలిని అన్యాయాన్ని తొలగించే విధంగా ఉంటుందా. పెరిగిన సంపద ఏవిధంగా పంపిణీ జరుగు తుందో వేచి చూడాలి. ●

# కుషియారా నదీజలాలపై భారత్-బంగ్లా ఒప్పందం

## సరిహద్దుల్లో 54 నదులున్నాయన్న ప్రధానులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** కుషియారా నదీజలాల పంపిణీ విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం కుదిరింది. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ఢిల్లీలోని



హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంయుక్తంగా ఆ సమావేశ వివరాలను వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ "భారత్-బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం వేగంగా పెరుగుతోంది. ఐటి, అంతరిక్షం, అణు శక్తి రంగాల్లో మరింత సహకరించుకోవాలని నిర్ణయించుకొన్నాం. విద్యుత్తు పంపిణీ లైన్లలపై చర్చలు జరుగుతున్నాయి. వరదల విపత్తు నిర్వహణలో సహకారం పెంపొందించుకొంటాము. వరదలకు సంబంధించిన రియల్‌టైమ్ డేటాను బంగ్లాదేశ్‌తో పంచుకున్నామని, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 54 నదులు ప్రవహిస్తున్నాయి. ఇవి ఇరు దేశాల ప్రజలకు జీవనాధారం. మంగళవారం కుషియారా నదీ జలాలకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది" అని మోడీప్రకటించారు.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ విజయవంతంగా జరుపుకొన్న భారత ప్రభుత్వం, మిత్రులకు అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రసంగానికి సంబంధించిన పుస్తకాన్ని ప్రధాని మోడీకి ఆమె బహూకరించారు. హసీనా తన పర్యటనలో భాగంగా మంగళవారం రాజ్‌ఘాట్ లోని బాపూజీ సమాధి వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. ఆమెకు రాష్ట్రపతి భవనంలో గౌరవ వందనం సమర్పించారు. అక్కడ ఆమెకు ప్రధాని మోడీ, విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్.జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ "భారత్‌ను సందర్శించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. భారత్ మా మిత్రదేశం. ముఖ్యంగా మా బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో వారి సహకారం ఎన్నటికీ మరువలేనిది. మాకు స్నేహసంబంధాలు ఉన్నాయి. పరస్పరం సహకరించుకొంటాము" అని వివరించారు. ఇరుదేశాలమధ్య 1996లో జరిగిననదీజలాల ఒప్పందం తర్వాత మొదటిసారి కుషియారా నదీజలాలపై ఒప్పందం జరిగింది. తీస్తానదీజలాల పంపిణీ ఒప్పందంపైనా సత్వరమే ముగింపునకు రానున్నట్లు తెలిపారు. దశాబ్దకాలంగా పశ్చిమబెంగాల్‌లో విపక్ష ప్రభుత్వం కారణంగా ఈ ఒప్పందంలో జాప్యం జరుగుతోంది. దక్షిణ అస్సామ్, బంగ్లాదేశ్‌లోని సిల్‌హెత్ డివిజన్‌ప్రాంతాలకు ఎంతో మేలుజరుగుతుందని ఇరుదేశాలప్రధానులు ప్రకటించారు. రెండుదేశాలు సంయుక్తంగా అనేక సమస్యలు పరిష్కరించు కున్నాయని, స్నేహం, పరస్పరసహకారంతోనే ఇవన్నీ పరిష్కారం అయ్యాయన్నారు. మరిన్ని పెండింగ్ అంశాలను కూడా సత్వరమే పరిష్కరించుకోగలమని హసీనా ధీమా వ్యక్తంచేసారు. పెండింగ్‌లో ఉన్న అంశాల్లో తీస్తానదీజలాల ఒప్పందం కూడా ఒకటి ఉంది.ప్రధానిగా మోడీ ఉన్నంతకాలం 54 నదుల జలాల పంపిణీ ఒప్పందం కొనసాగుతుందని అన్నారు. వరదభీభత్సాలను అధిగమించేందుకు రెండుదేశాలు పరస్పర సహకారం తీసుకోవాలని ఆకాంక్షించారు. బంగ్లాదేశ్‌తో వరదలకు సంబంధించి పరస్పరం సహకారం తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతిభవన్‌లో షేక్ హసీనాకు మర్యాదపూర్వక స్వాగతం లతభించింది. ప్రధానిమోడీ స్వయంగా ఆమెకు సాదర స్వాగతం పలికారు. రెండుదేశాలు పరస్పరం పటిష్టమైన ఆర్థికసంబంధాలు పెంపొందించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని, రెండుదేశాల పౌరుల ప్రాథమిక అవసరాలను పూర్తిస్థాయిలో నెరవేరేదిశగాచర్యలు తీసు కుంటామన్నారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత హైదరాబాద్ హౌస్‌లో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌ప్రతినిధి బృందానికి విందు ఇచ్చారు. భారత్ బంగ్లాదేశ్‌లు గంగానదీజలాలపై 30 ఏళ్లపాటు పంచుకునేందుకువీలుగా 1996లో ఒప్పందం జరిగింది. ఆనాటిప్రధాని హెచ్‌డి దేవెగౌడ, ప్రధాని షేక్ హసీనాలే ఈ ఒప్పందంపై సంతకంచేసారు.

# విపక్షాల సమైక్యతపై జోరుపెంచిన నితీష్



## రెండోరోజు కేజ్రీవాల్, సీతారాం ఏచూరిలతో భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** బిజెపియేతర పక్షాలన్నింటినీ ఏకం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సమైక్యకూటమిగా పోటీకి దించి బిజెపికి చెక్‌పెట్టే లక్ష్యంతో నాలుగురోజుల ఢిల్లీపర్యటనకువెళ్లిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రెండోరోజు ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్, సిపిఎం కార్యదర్శి సీతారామ్ ఏచూరిలను కలిసి చర్చలు జరిపారు. అనంతరం ఆయన మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ తాను ప్రధాన మంత్రిపదవిపై ఆశలతో లేనని, ప్రధాని అభ్యర్థి ఎవరన్నది తర్వాత విపక్షాలన్నీ సమైక్యంగా చర్చించి నిర్ణయిస్తాయని చెప్పారు. ముందు విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యని నితీష్‌కుమార్ చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ప్రాంతీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, సమైక్యవిపక్షంగా మారాల్సిన అవసరం ఉందని నితీష్‌కుమార్‌చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు తన పార్టీ నాయకత్వ పాత్రపోషించేస్థితిలో ఉండాలన్న భావనపై మీడియాకు చెపుతూ సార్వత్రిక ఎన్నికలకు బిజెపికి పోటీగా అన్ని పక్షాలు సమైక్యంగా నిలుస్తాయన్నారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నేత ములాయంసింగ్‌యాదవ్, ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ నేత ఓంప్రకాష్‌చౌతాలను కూడా కలుస్తారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కూడా నితీష్‌కుమార్ కలుసుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన నితీష్ సిఎంతోపాటు డిప్యూటిసిఎం మనిష్‌సిసోడియాలతో చర్చలుజరిపారు. విద్యా,ఆరోగ్యం, ఆపరేషన్ లోటస్, ఎమ్మెల్యేల కొనుగోళ్లు, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఎమ్మెల్యేలకు ప్రలోభాలతో ఎరవేసి కూలదోయడం, నిరుద్యోగం, బిజెపి హయాంలోపెరిగిన అవినీతి వంటివాటిపైనే చర్చలుజరిగినట్లు కేజ్రీవాల్ తెలిపారు. అలాగే విపక్షకూటమిలో కాంగ్రెస్, వామపక్షాలను కూడా కలుపుకునే కూటమి ఏర్పాటవుతుందని స్పష్టంచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ, మమతా బెనర్జీ టిఎంసి, తెలంగాణ సిఎం కెసిఆర్ టిఆర్ఎస్‌పార్టీలు కాంగ్రెస్ పార్టీని చేర్చుకోవడంపై పూర్తి సానుకూలతతో లేనట్లు తెలుస్తోంది. దీనిపై నితీష్‌కుమార్ స్పష్టత ఇస్తూ విపక్షాల ఐక్యత ముఖ్యమని కాంగ్రెస్, వామపక్షాలతోకూడిన విపక్ష కూటమి ఏర్పాటు తథ్యమని అన్నారు. బిజెపియేతర కూటమి ఏర్పాటులో కాంగ్రెస్, వామపక్షాలు తప్పనిసరిగా ఉంటాయని జెడియు ప్రతినిధి కెసి త్యాగి చెప్పారు. ఢిల్లీలో విపక్షనేతలనుకలిసిన తర్వాత నితీష్‌కుమార్‌మాట్లాడుతూ చిన్నప్పటినుంచి సిపిఎంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, తాను ఢిల్లీకి వచ్చినపుడల్లా సిపిఎం కార్యాలయానికి వచ్చేవాడినని తెలిపారు. మళ్లీ అందరం కలిసామని, వామపక్షాలు వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను ఏకంచేయడంపైనే మా దృష్టి అంతా ఉందని మనంతా కలిస్తే అదే పెద్ద సంచలనం అవుతుందని నితీష్ అన్నారు. విపక్ష పార్టీలు కలిసికట్టుగా దేశాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాయని తొలుత విపక్షాలను ఏకతాటిపైకి తేవడమే మా అజెండా అని ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం ఇప్పటిక కర్తవ్యం కాదని, సమయం వచ్చినపుడు ప్రధాని అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తామని సీతారాం ఏచూరి తెలిపారు. ఢిల్లీపర్యటనలోనే జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామిని కూడా నితీష్‌కలుకుంటారు. మాజీ ప్రధాని దేవెగౌడ ఇతర ప్రముఖ నేతలందరితోను భేటీ అయి ప్రస్తుత రాజకీయ వాతావరణంపై కీలక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ సిఎం కెసిఆర్ నితీష్‌ను కలిసి ప్రతిపక్షాల ఐక్యతపై మంతనాలు జరిపారు. మరో రెండురోజులపాటు ఢిల్లీలోనే ఉండి ఎన్‌సిపి, సమాజ్‌వాదిపార్టీ ఇతర రాజకీయ పార్టీల నేతలందరితోను కలిసి చర్చలుజరిపేందుకు నితీష్‌కుమార్‌నిర్ణయించారు.



## వరంగల్‌కు యునెస్కో గుర్తింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థయునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో వరంగల్‌నగరానికి స్థానం లభించిందిజ. గత ఏడాదే ఓరుగల్లు రామప్ప గుడికి యునెస్కో వారసత్వ కట్టడంగా గుర్తింపు లభించడం తెలిసిందే. ఏడాది వ్యవధిలోమరోసారి యునెస్కోగుర్తింపు వరంగల్ జిల్లాకు రావడం విశేషం. దీనిపై గ్రేట్‌న్యూస్ అంటూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. తెలంగాణలోని వరంగల్‌నగరం కూడా యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో చోటుదక్కించుకుందని తెలిపారు. వరంగల్‌ప్రజలకు, తెలంగాణకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ప్రధాని మోడీ ఘనత అని తెలంగాణ బిజెపి ప్రచారం చేసుకుంటుంటే గుర్తింపుకోసం కృషిచేసిన సిఎం, మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు అంటూ తెలంగాణ మంత్రి స్పందించారు.

# కొత్త ప్రధానిగా లిజ్‌ట్రస్‌ను నియమించిన క్వీన్ ఎలిజబెత్

**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్-2 మంగళవారం కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా అధికారికంగా నియమించారు. ఆమె దేశ మూడో మహిళా ప్రధానమంత్రి అయ్యారు. స్కాట్‌లాండ్‌లోని అబెరిడీన్‌షైర్‌లో ఉన్న బల్మోరల్ కా ్యజిల్ నివాసంలో ఉన్న క్వీన్‌ను కలుసుకునేందుకు లిజ్‌ట్రస్



వెళ్లారు. ఆ సందర్భంగా దేశంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను క్వీన్ ఎలిజబెత్ ఆదేశించారు. అంతకుముందు వైదొలగుతున్న ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ క్వీన్‌కు తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం క్వీన్ ఎలిజబెత్ వార్షిక సెలవులు గడిపేందుకు అబెర్డీన్‌షైర్‌లో ఉన్నారు. క్వీన్‌తో అధికారికంగా ప్రధానిగా నియమితులయ్యాక లిజ్‌ట్రస్ (47) ప్రధానిగా తన ప్రారంభ ఉపన్యాసం ఇచ్చేందుకు లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్‌కు వెంటనే విమానంలో బయలుదేరారు. ఇదిలా ఉండగా మాజీ చాన్సలర్ రిషిసునక్‌ను సోమవారం 21వేలపైచిలుకు ఓట్లతో ఓడించి బ్రిటన్ కొత్త ప్రధాని అయ్యారు. అయితే తాను కొద్దిమందితో ఏర్పాటు చేసుకున్న కేబినెట్‌లో భారతీయ మూలాలున్న ఎంపి అటార్నీ జనరల్ సుయెల్లా బ్రవెర్మన్ ఒక్కరే ఉండే అవకాశం ఉంది. అలాగే సోమవారం హోమ్‌మంత్రి పదవికి రాజీనామా చేసిన ప్రీతిపటేల్ స్థానంలో బ్రవెర్మన్‌కు పదోన్నతి కల్పించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. తాను లిజ్‌ట్రస్ మంత్రివర్గంలో అవకాశం వచ్చినప్పటికీ అంగీకరించలేనని మాజీ ఆర్థికమంత్రి రిషీ సునక్ సూచనప్రాయంగా తెలిపారు. ట్రస్‌తో హోరాహోరీ పోరాడి ఓడినందుకు గర్వంగానే ఉందన్నారు. మిగతా కొత్త మంత్రుల్లో జాన్సన్ మంత్రివర్గంలో వాణిజ్యమంత్రిగా సేవలందించిన క్వాసీ క్వార్టెంగ్ ఆర్థిక మంత్రిగాను, విద్యాశాఖమంత్రిగా విధులు నిర్వర్తించిన జేమ్స్ క్లెవర్లీ ట్రస్ కేబినెట్‌లో విదేశాంగ మంత్రిగా పదోన్నతి పొందనున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 4416 మృతులు 22

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,64,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4416 కేసులు నమోదయ్యాయి.22మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,64,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,86,496మంది కోలుకోగా 49,758మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,05,403కి చేరగా,79,48,974మంది వరకు కోలుకున్నారు.1,48,267మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,62,566కి చేరింది.అందులో 66,81,623మంది కోలుకున్నారు.70,859మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,55,230కి చేరింది.అందులో 40,10,109మంది కోలుకున్నారు.40,249మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,71,030కి చేరింది.అందులో 35,28,004మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.

## గుండెపోటుతో బిజెపి ఎమ్మెల్యే మృతి



**లక్నో, సెప్టెంబరు 6:** ఉత్తరప్రదేశ్ బిజెపి ఎమ్మెల్యే అరవింద్ గిరి హఠాన్మరణం చెందారు. మంగళవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన లఖింపూర్ ఖేరి జిల్లాల గోలా గోకరన్ నాథ్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. సం బంధిత వర్గాలు చెప్పిన వివరాల ప్రకారం చికిత్స కోసం లక్నో తీసుకెళ్లే క్రమంలో సీతాపుర్ సమీపంలో అరవింద్ గిరి మృతి దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం చేకూర్చాలని ప్రార్థించారు.



## చైనాలో భారీ భూకంపం

**చైనా, సెప్టెంబరు 6:** భారీ భూపంకం చైనాను అతలాకుతలం చేసింది. పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. అటు అఫ్గాన్‌లో, ఇటు పాకిస్థాన్‌లోని పలు ప్రకంపనలు వచ్చినట్లు సమాచారం. ఒకేసారి మూడు చోట్ల భారీ భూప్రకంపనలు ప్రజలకు వెన్నులో వణుకు పుట్టించాయి. భూకంప ధాటికి చైనాలోని సిచువాన్ రాష్ట్రం విలవిలలాడింది. ఈ భూకంపం కారణంగా 50 మందికిపైగా మృతి చెందినట్లు చైనా అధికార పత్రిక తెలిపింది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూకంపం సంభవించిన ప్రాంతానికి సుమారు 226 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిచువాన్ ప్రావిన్సు రాజధాని చెంగ్డులోనూ భూమి కంపించింది. దీని తీవ్రత 6.8గా నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. 16 కిలోమీర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చైనా భూకంప నెట్ వర్క్ కేంద్రం తెలిపింది. భూకంప ఫోటోలు, విడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. టిబెట్‌ను ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో తరచూ ఇలాంటి భూకంపాలు సంభవిస్తాయని అక్కడి ప్రజలు తెలిపారు. ఇక్కడే యురేసిన్, ఇండియన్ టెక్టానిక్ పలకలు కలుసుకుంటాయి. అప్పుడప్పుడు చాలా బలంగా ఢీకొంటాయి. అందుకే ఈ ప్రాంతంలో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తాయి. ఇదే ప్రావిన్సులో 2008లో కూడా 8.2 తీవ్రతతో భారీ భూపంకం వచ్చింది.

## అత్తమామలపై పోలీస్ కోడలు దాడి



### మామపై ఆగ్రహంతో పిడిగుద్దులు

### కేసునమోదుచేసిన పోలీసులు

**న్యూడిల్లీ, సెప్టెంబరు 6:** కుటుంబకలహాలపరంగా అత్తకోడళ్లు, అత్తమామలతో వేగలేక కోడలు పోలీసు కేసులువరకూ వెళ్లడం సహజమైనపరిణామమే. కౌన్సెలింగ్‌చేసి సర్దుకుపోవాలని అర్థంచేసుకుని జీవించాలని చెపుతారు. ఢిల్లీలో ఇందుకు విరుద్ధమైన సంఘటన నమోదయింది. సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఒక యువతి తన అత్తమామలకు చుక్కలుచూపించింది. తన సొంత అత్తమామలను దూషించడమేకాకుండా ఏకంగా వాళ లెంపలు వాయించింది. తన మామపై ఆగ్రహంతో ఊగిపోయింది. పెద్దవాడనికూడా చూడకుండా మావయ్యపై పిడిగుద్దులు కురిపించింది. ఢిల్లీలోని లక్ష్మీనగర్‌లోని వారి ఇంటికి ఆదివారం తన తల్లితోకలిసి వెళింది. వాగ్వాదానికి దిగి తర్వాత కోడలు మావయ్యపై దాడిచేసింది. పదేపదే కొట్టింది. తన అత్తమామలను దూషించింది. దాడిచేసేముందు పోలీసు కోడలు ఆమెతల్లి ఆయనతో తీవ్రంగా ఘర్షణ పడ్డారు. వెంటనే ఇద్దరూ కలిసి ఒకరితర్వాత ఒకరు ఆతనిని కొట్టారు. దాడిలో ఆమె తల్లికూడా ఆమెకు సాయం చేసింది. ఇదంతా మరొక పోలీస్ అధికారి సమక్షంలోనే జరిగింది. ఆయన వారించినా పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారు. డిఫెన్స్‌కాలనీలో ఎస్ఐగా చేస్తున్న ఈ యువతిక అత్తమామలతో గొడవులున్నాయి. కోర్టువరకూ కూడా వెళ్లింది. ఇంతలోనే ఇంట్లో తన మావయ్యపై విరుచుకుపడ్డారు. దాడికి గురైన అత్తమామలు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు. తన కోడలు పోలీస్ అధికారంతో తమపై జులుంచేస్తోందని, రెండేళ్లుగా తమ కుటుంబాన్ని వేధిస్తోందని వెల్లడించారు. మరోవైపు ఎస్ఐ అత్తమామలను కొడుతున్న విడియోసోషల్‌మీడియాకెక్కింది. దీనితో ఆమెపై 323, 427 ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. విచారణచేస్తున్నట్లు కూడా ఢిల్లీపోలీసులు తెలిపారు.

# ఇండోపసిఫిక్ దేశాల్లో రక్షణ భాగస్వామ్యం మరింత పటిష్టం

## మంగోలియా పర్యటనలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**ఉలాన్‌బతార్, సెప్టెంబరు 6:** భారత్, మంగోలియా దేశాల మధ్య భాగస్వామ్యం మరింత దృఢపడేందుకు ఆ దేశ అగ్రనాయకత్వాన్ని కలిసి చర్చలు జరిపేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం ఆ దేశానికి చేరుకున్నారు. అలజడులు ఉన్న ప్రాంతాలలో భౌగోళిక రాజకీయాలకు సంబంధించి ఇరు దేశాల రక్షణను మరింత విస్తరించే ఉద్దేశంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అయిదు రోజుల పర్యటనలో భాగంగా మంగోలియా, జపాన్ దేశాలలో పర్యటిస్తారు. మంగోలియాలో సెప్టెంబరు 7 వరకు ఆయన పర్యటన ఉంటుందన్నారు. తూర్పు ఆసియా దేశాన్ని పర్యటిస్తున్న భారత మొదటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్. మంగోలియాలోని ఉలాన్‌బతార్‌లో దేశాధ్యక్షుడు హెచ్.ఇ.యు ఖురేల్‌సుఖ్‌ను కలవడం సంతోషదాయకమని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. 2018లో ఖురేల్‌సుఖ్‌ను కలిసానని అప్పుడు ఆయన మంగోలియా ప్రధానిగా ఉన్నారని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మంగోలియాతో భాగస్వామ్య చర్చలు పూర్తిస్థాయిలో జరిగినట్లు రాజ్‌నాథ్ ట్విటర్‌లో చెప్పారు. మంగోలియా పార్లమెంట్ స్పీకర్ ఝన్‌దన్‌షతార్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. బుద్ధిజాన్ని ప్రోత్సహిస్తున్న తీరు ప్రశంసనీయమంటూ రాజ్‌నాథ్ మరో ట్వీట్‌లో అన్నారు. భారత్, మంగోలియా రక్షణ సహకారానికి సంబంధించి షైకన్‌బాయార్ గర్షడ్‌తో



త్వరలో పూర్తిస్థాయిలో దౌత్యపరమైన చర్చలు జరుపుతామన్నారు. రక్షణమంత్రి హోదాలో మొదటిసారి మంగోలియాకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ దేశం ఘనంగా స్వాగతించిందన్నారు. మంగోలియా ఉలాన్‌బతార్‌లోని భారత రాయబార కార్యాలయంలో షైకన్‌బాయర్‌తో సమావేశమైనట్లు వెల్లడించారు. రాజ్‌నాథ్ మంగోలియా నుండి రెండు రోజుల పర్యటనకు జపాన్ వెళ్లనున్నారు. దౌత్యపరమైన చర్చలకు ఆ దేశంలో సెప్టెంబరు 8 నుండి 9 తేదీలలో ఆ దేశ నాయకులతో సమావేశమవుతారన్నారు. ఇండియా, జపాన్ సమ్మిత్‌లో పాల్గొనేందుకు జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా అయిదు నెలల క్రితం భారత్‌కు వచ్చారు. ఈ పర్యటనలతో భారత్ మంగోలియా దేశాల రక్షణ ఒప్పందాలకు సంబంధించి మరింత ముందుకు సాగేందుకు దోహదపడతాన్నారు. రెండు ప్రజాస్వామ్య దేశాలు శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు రక్షమంత్రి స్పష్టం చేశారు. రక్షణకు సంబంధించి మంగోలియా, భారత్ దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుందన్నారు. సైనిక సామర్థ్యం పెంచుకునేందుకు సైనిక శిక్షణ కార్యక్రమాలను ఇరుదేశాలు కలిసి నిర్వహించాలను కుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దౌత్యపరమైన సంబంధాలను మరింత విస్తరించుకునేందుకు ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.

# మానవాళిని భయపెడుతున్న మహమ్మారి కరోనా

## ప్రపంచంలో 61.09 కోట్లకు చేరిన వైరస్ రోగులు

### 65.05 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78.374 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 835 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో మంగళవారం నాటికి 61.09 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 65.05 లక్షలమంది చనిపోయారు. మరో 42,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.84కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.59 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.24 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.05 లక్షలమంది చనిపోయారు. మరో 9080 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.47 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9012 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా 14.70 లక్షలమంది చనిపోయారు. మరో 12,425 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 17.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 61.63 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,414మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అభ్యర్థుల్లో ఘర్షణలు

## కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు



**భోపాల్, సెప్టెంబరు 6:** మధ్యప్రదేశ్‌లోని మోరెనా జిల్లాలోని స్టేడియం రణరంగంగా మారిపోయింది ఆర్మీ ఎంపికకోసం వచ్చిన అభ్యర్థులు కర్రలు, రాడ్లు, ఇతర ఆయుధాలు చేతపట్టి రెండుగ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడులుచేసుకున్నారు. దేశ సాయుధదళాల్లోకి ఎంపికకోసం ఆర్మీ అధికారులు నిర్వహించ తలపెట్టిన ర్యాలీ మొత్తం ఇపుడు రెండుగ్రూపుల యుద్ధంగా మారిపోయింది. ఒక గ్రూపులోని యువకులు మరోగ్రూపు యువకులను వెంటాడుతున్నట్లు విడియోలు బైటకు వచ్చాయి. రాళ్లు రువ్వారు. పొడవాటి కర్రలు చేతబట్టి ఒకరినొకరు వెంటాడుకోవడం కనిపించింది. ఒకరిపై ఒకరు కర్రలతో దాడులకు ప్రయత్నించారు. శిథిలావస్థకు చేరిన ఈస్టేడియంలో ఒకప్రాంతంనుంచి తుపాకుల మోత కూడా వినిపించిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానిక పోలీసులు ఇందుకు సంబంధించి కేసులునమోదుచేసారు. కనీసం నలుగురు ఆర్మీ అభ్యర్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పరుగుపోటీపై నెలకొన్న వివాదంవల్లనే భీమ్‌రావ్ అంబేద్కర్‌స్టేడియంలో ఈ వివాదం చోటుచేసుకుంది. నలుగురు యువకులను ఈకేసులో ఇప్పటివరకూ అరెస్టుచేసారు.

అభ్యర్థులు అగ్నిపథ్ మిలిటరీ నియామకాల స్కీంకోసం సిద్ధం అవుతున్నారు. జూన్‌నెలలోనే ఈ నియామకాల ర్యాలీ ప్రారంభించారు.ఈ స్కీం కిందనే 17 నుంచి 21 ఏళ్లలోపువారిని నియమించుకుంటారు.

నాలుగేళ్ల కాలానికి ముందు నియమించిన వీరిని అవసరమైన మేరకు వీరిలో 25శాతం మందిని మిలిటరీలోని వివిధ విభాగాలకు తీసుకుంటారు. కాగా భోపాల్‌లోజరిగిన ఈ భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరు అయ్యారు.



## ద్వేషపూరిత రాజకీయాలకు పరాకాష్టగా అసెంబ్లీ

### మీడియా పాయింట్ వద్ద బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ద్వేషపూరిత రాజకీయాలకు పరాకాష్టగా సాక్షాత్తూ అసెంబ్లీనే మార్చారని బిజెపి ఎంఎల్ఉ ఈటల రాజేందర్ మండిపడ్డారు. అసెంబ్లీ బిఏసి సమావేశానికి బిజెపికి అవకాశం ఇవ్వకపోవడం పట్ల ఆయన మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఈ శాసనసభలో 20 యేళ్లుగా తాను సభ్యుడిగా ఉన్నానని, ఒకేఒక్క శాసనసభ్యుడు ఉన్నా శాసనసభ బిఏసి మీటింగ్‌కు పిలిచే సాంప్రదాయం ఉందన్నారు. కానీ నలుగురు ఎంపిలు, ముగ్గురు శాసన సభ్యు లు ఉన్న పార్టీగా తమ బిజెపి ఉందని, అలాంటి పార్టీ ఎంఎల్ఏలను బిఏసి సమావేశానికి పిలువకపోవడం సరికాదన్నారు. ఇలా ద్వేషపూరిత రాజకీ యాలకు పరాకాష్టగా మార్చారన్నారు. సనాతనంగా వస్తున్న సాంప్ర దాయా లను గౌరవించకుండా పోతే మీకూ ఇదే గతి పడుతుంది మరచిపోకండి అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రులు ఉంటారు.. పోతారు.. పార్టీలు ఉంటాయి.. పోతాయి కానీ గౌరవ శాసనసభ ఎప్పటికీ ఉంటుందని అన్నారు. అసెంబ్లీలో రూల్స్ ఎంత ముఖ్యమో సంప్రదాయాలు కూడా అంతే ముఖ్యమన్నారు. స్పీకర్ ఓ మరమనిషి లెక్క కాకుండా సభ్యుల హక్కులను కాపాడాలని ఈటల రాజేందర్ హితవు పలికారు.

శాసనసభ సమావేశాలు ప్రారంభమవుతున్నాయంటే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించమని పలు రంగాలవారు విన్నవించుకునే పద్ధతి ఉండేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా సాంప్రదాయాలు పాటించి 80 నుండి 90 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిపేవారన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా కనీసం 40 నుండి 45 రోజులు కొనసాగేవన్నారు. గత శాసనసభ సమావేశాల్లో బిజెపి ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుండి అకారణంగా సస్పెండ్ చేశా రని, తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని విఆర్ఓ, విఆర్ఎలు, గిరిజనులు తమ సమస్యలను అడుగుతున్నారని ఈటల రాజేందర్ అన్నారు. భూములు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం భూములు లాక్కొని ల్యాండ్ బ్రోకర్ గా మారిందన్నారు. జీతాలు సమయానికి రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని, అసెంబ్లీలో అవకాశం వస్తే ప్రజాసమస్యలపై మాట్లాడతామని, లేదంటే ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని ఈటల హెచ్చరించారు.

## సర్కారు గొర్రెల పేరుతో మోసం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు గొర్రెలు వస్తాయని అప్పులు చేసి లక్షలాది రూపాయల మేర డీడీలు కట్టి నెలల తరబడి అవు తున్నా అవి రాక లబ్దిదారులు ఎదురు చూపులు చూస్తున్నారు. ఇదే అదనుంగా సర్కారు గొర్రెలను ఇప్పిస్తామంటూ కొందరు ముఠాగా ఏర్పడి కోట్ల రూపా యలను కట్టించుకుని మోసానికి తెర లేపారు. కొందరు కేటుగాళ్లు తెలంగాణ సర్కార్ గొర్రెల పేరుతో ఒక ముఠా 8 కోట్ల రూపాయల మేర మోసానికి పాల్పడింది. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ గొర్రెలను ఇప్పిస్తామంటూ పలువురు పేదలను ఈ ముఠా బురిడీ కొట్టించింది. తెలంగాణ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం కింద గత ఏడాది వరకూ సబ్సిడీపై యూనిట్లు మంజూరు చేసింది. అయితే దీన్ని అడ్డం పెట్టుకుని సర్కారు గొర్రెలను ఇప్పిస్తామంటూ అందిన కాడికల్లా దండుకున్న సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని నిజామాబాద్, ఆదిలాబాద్, భువనగిరి తదితర జిల్లాల్లో ప్రభుత్వం మంజూరు చేస్తున్న గొర్రెల యూనిట్లను సబ్సిడీపై ఇప్పిస్తామంటూ కొందరు 8 కోట్ల రూపాయలను వసూలు చేశారు. అయితే ఎంత కాలమవుతున్నా గొర్రెలు మంజూరు కాకపోవడంతో డబ్బులు చెల్లించిన వారికి అనుమానం వచ్చింది. దీంతో మోసపోయమని గుర్తించిన కొందరు ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ బాగోతం వెలుగు చూసింది.

## కాళేశ్వరం రుణంపై ఆంక్షలు!

### పెండింగ్‌లో రూ.1,300 కోట్ల అప్ప

### ఆర్బీఐ, కేంద్ర, రాష్ట్రం మధ్య ఒప్పందం తప్పనిసరి

### లేకుంటే రుణం ఇవ్వడం సాధ్యపడదని స్పష్టం

### రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ మెలిక

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలోని కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రుణం ఇచ్చేందుకు రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (ఆర్ఇసి) ఆసక్తి కనపరచడం లేదు. రుణం మంజూరు కావాలంటే పలు ఆంక్షలు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ), కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరగాలని నిబంధనలు పెట్టింది. వీటితో ఒప్పందం కుదుర్చుకోకపోయినట్లయితే కాళేశ్వరం ఎత్తి పోతల పథకానికి సంబంధించి అదనపు టిఎంసి పనులకు అవసరమైన రుణాన్ని మంజూరు చేయ లేమని రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ తేల్చి చెప్పింది. కాగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా అదనపు టిఎంసిల నీటిని మళ్లించేందుకు గాను నిర్మాణపు పనులకు 29 వేల కోట్ల రూపాయల మేర రుణం ఇచ్చేలా గతంలో రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్‌తో కాళేశ్వరం ఎత్తిపోతల కార్పొరేషన్ ఒప్పందాన్ని చేసుకుంది. దీంతో 29 వేల కోట్ల రూపాయల మేర రుణం మంజూరు చేసేందుకు రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ అంగీకరించింది. ఇందులో భాగంగా రెండు విడతలుగా ఇటీవల వరకూ 12,700 కోట్ల రూపాయల చొప్పున కాళేశ్వరం కార్పొరేషన్‌కు విడుదల చేసింది. ఒప్పందం ప్రకారం ఇంకా 1,300 కోట్ల రూపాయల రుణాన్ని మంజూరు చేయాల్సి ఉంది. అయితే రిజర్వ్ బ్యాంక్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, కాళేశ్వరం ఎత్తిపోతల కార్పొరేషన్ మధ్య ఒప్పందం ఎంత వరకూ జరుగుతుందనే దానిపై ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల మధ్య తారా స్థాయిలో విబేధాలు చోటు చేసుకున్నాయి. ఇందులో ప్రధానంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పనుల్లో కోట్లాది రూపాయల మేర అవినీతి జరిగిందని కేంద్ర మంత్రులు పదే పదే ఆరోపణలు గుప్పిస్తున్నారు. దీనిపై రాష్ట్ర మంత్రులు అదే స్థాయిలో తిప్పికొడుతున్నారు. దీనికి తగినట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం విద్యుత్ బకాయిలను ఎపికి 30 రోజుల్లోగా చెల్లించాలని కేంద్రం ఆదేశాలు ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్గిమీద గుగ్గిలం అవుతోంది. అలాగే బహిరంగ మార్కెట్‌లో అప్పులు, వివిధ కార్పొరేషన్ల పేరుతో రుణాలు తీసుకునే విషయంలో అన్ని రాష్ట్రాలతోపాటు, తెలంగాణ రాష్ట్రంపైన కేంద్రం ఆంక్షలు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ విధించిన నిబంధలు ఎంత వరకూ అమలు జరుగుతాయనేది సందేహాస్పదమవుతోంది. రిజర్వ్ బ్యాంక్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందాలు జరిగే అవకాశమే కనిపించడం లేదని అధికారులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కాళేశ్వరం అదనపు టిఎంసి పనులకు అయ్యే ఖర్చును తెలంగాణ రాష్ట్ర ఖజానా నుండే చెల్లించాల్సి ఉంటుందని, ఇది ప్రభుత్వానికి మరింత ఆర్థిక భారంగా తయారవుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జంటనగరాల్లో ఒక్కసారిగా మారిన వాతావరణం

### అనేకచోట్ల భారీ వర్షం.. ట్రాఫిక్‌జాంలతో వాహనదారుల ఇక్కట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దాదాపు మూడు వారాలుగా వేసవికాలాన్ని తలపించిన ఎండలతో విలవిలలాడిన హైదరాబాద్‌లో మంగళవారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంగాళాఖాతంతో ఉపరితల ఆవర్తనం కారణంగా ఉదయం నుంచి వాతావరణం చల్లబడగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి జం టనగరాలు, శివార్లలోని అనేక ప్రాంతాలలో భారీవర్షం కురవడంతో అనేకచోట్ల రహదారులు జలమయ మయ్యాయి. దీంతో ట్రాఫిక్ జాంలు ఏర్పడి వాహనదారులు ఇ క్కట్లు పడాల్సి వచ్చింది. మరోవైపు జంట నగరాలలో వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని, లోతట్టు ప్రాంత వాసులు అప్రమత్తంగా వుండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

నగరంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి ప్రజలు ఎండవేడిమి నుంచి భారీ ఉపశమనం పొందారు. గత ఆగస్టు నెల 15వ తేదీ తరువాత జంట నగరాలలో వర్షాలు చాటేయడం తెలిసిందే. అంతకు ముందు జూన్ నెల మొదటి వారం నుంచి ఆగస్టు వరకు దాదాపు రెండున్నర నెలల పాటు ఏకధాటి వర్షాలతో నగర వాసుల ను ఉక్కిరిబిక్కిరి చేసిన వర్షాలు ఆ తరువాత అనూహ్యంగా ఆగిపోవడం విదితమే. దీంతో జంట నగరాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఎండలు మండిపోయాయి. ఈ ఎండలు వేసవికాలాన్ని తలపించే విధంగా వుండడంతో కరెంటు వినియోగం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో బంగాళాఖాతం లో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో దీనికారణంగా హైదరాబాద్‌లో మంగళవారం మధ్యాహ్నం సుమారు గంటన్నరపాటు భారీ వర్షం కురిసింది. దీంతో హైదరాబాద్ మహానగరం మరోసారి తడిసి ముద్దయ్యింది. జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలలో కుండపోతగా వర్షాలు కురువడంతో అనేకచోట్ల రహదారులు జలమయ మయ్యాయి. ఇక మంగళవారం ఉదయం నుంచే వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. సోమవారం సాయంత్రం వరకు ఎండలు దంచికొట్టాయి, అయితే అం తకు ముందు ఆదివారం రాత్రి కొన్నిచోట్ల వర్షం కురిసింది. సోమవారం రాత్రి కూడా పలుచోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం మబ్బులు పట్టింది, మ ధ్యాహ్నం తరువాత అనేకచోట్ల ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలు నిమిషాల వ్యవధిలోనే జలమయమయ్యాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మొదలైన భారీ వర్షం కొన్నిచోట్ల గంట వరకు ఇంకొన్ని చోట్ల గంటన్నరకు పైగా కురిసింది. ఇక చిన్నపాటి వర్షానికే సిటీ రహదారులన్నీ చెరువులను తలపించే హైదరాబాద్ నగరంలో భారీ వర్షం ధాటికి అనేక చోట్ల నీరు వరదలా పారి పల్లపు ప్రాంతాలను ముంచెత్తింది. నగరంలోని అనేక ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో రహదారులపై వర్షం నీరు చేరి వాహనాలు ఎక్కడి కక్కడ నిలిచి పోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. భారీ వర్షం ధాటికీ హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ పరిధుల్లోని అనేకచోట్ల ట్రాఫిక్ వ్యవస్థకు ఇబ్బందులు కలిగాయి. చాలాచోట్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వర్షం కారణంగా రహదారులపై ఏర్పడ్డ ట్రాఫిక్ జాంలో ఇరుక్కు పోయారు. ప్రధాన రహదారులతో పాటు వాటికి అనుసంధానంగా వుండే సమాంతర మార్గాలలో కూడా వరదనీరు భారీగా చేరింది

**మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు**

ఇదిలావుండగా ఉపరితల ఆవర్తనం కారణంగా వాతావరణంలో వచ్చిన అనూహ్య మార్పులతో వచ్చే మూడు రోజుల పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాలు, రాష్ట్రంలోని మరి కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్ర మత్తంగా వుండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## ఇడబ్ల్యుఎస్ కోటా సీట్లను సూపర్‌న్యూమరీ కింద ఇవ్వాలి



### చట్టం ప్రకారం అమలు చేయాలి

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌కు ఓయు జెఏసి విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సూపర్ న్యూమరీ కోటా కింద అమ లు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ జేఏసీ నేతలు మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పిం చిన వారిలో నిజ్జన రమేష్ ముదిరాజ్, విజయ్‌కుమార్, శివరాత్రి ప్రశాంత్, చరణ్ కౌశిక్ యాదవ్, బట్టు శ్రీహరి నాయక్, హరీష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. పార్లమెంట్ చట్టం ప్రకారం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సూపర్ న్యూమరీ కోటా కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పొందుతున్న విద్యార్థులకు నష్టం జరగకుండా ఉన్న సీట్లకు అదనంగా పార్లమెంట్ చట్టం ప్రకారం కేటాయించాలన్నారు. అలా కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తగ్గించే విధంగా ప్రభుత్వం కుట్రలకు తెరలేపడం అన్యాయమని ఓయూ జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పాత విధానం ప్రకారమే ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలని.. లేకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఓయూ జేఏసీ నేతలు హెచ్చరించారు.

## బిఎసికి మమ్ములను పిలవకపోవడం శోచనీయం

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్ సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటి సమావేశానికి భారతీయ జనతా పార్టీని పిలువక పోవడం శోచనీయమని బిజెపి ఎంఎల్ఏ రఘునందన్ రావు మండిపడ్డారు. రాజా సింగ్ ఒక్కడు అసెంబ్లీలో ఉన్నప్పుడు కూడా బిజెపిని బిఏసి సమావేశానికి పిలిచే వారన్నారు. ఇప్పుడు ముగ్గరం ఎంఎల్ఏలం ఉన్నా తమను బిఏసి సమావే శానికి పిలువడం లేదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంగళవారం నాడు ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలని, ఈ మూడు పార్టీలు తలో రోజు మాట్లాడేసి అసెంబ్లీని ముంగించేసెయ్యాలని అనుకుంటున్నాయన్నారు. టిఆర్ఎస్ తమను అవమానిస్తున్నా గానీ.. భవిష్యత్తులో ఇదే శాసనసభలో బిఏసికి అవసర మయ్యేంత మంది శాసన సభ్యులతో తమ పార్టీ తిరిగి వస్తుందని రఘు నందన్ రావు అన్నారు. బిఏసి సమావేశానికి ఎంతమంది ఉంటే పిలుస్తారో చెబితే ఇదే టెన్యూర్‌లో తెచ్చు కుంటామని ఆయన అన్నారు.

## బుద్ధవనంలో అంతర్జాతీయ బౌద్ధ ఆరామాలు

### రాష్ట్ర క్రీడలు, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని బౌద్ధ వారసత్వ కేంద్రాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ఆబ్కారీ, క్రీడా, టూరిజం శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కృష్ణానది ఒడ్డున ఉన్న నాగార్జునసాగర్‌లో 274 ఎకరాల్లో బౌద్ధ ఆరామాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో తైవాన్ దేశ ప్రతిష్టాత్మక మహాబోధి సొసైటీ ప్రతినిధులు శ్రమనెర, భిక్షు బుద్ధ దత్త, సాగటానంద బుద్ధవనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్యతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బుద్ధుడి తరువాత మరో బుద్ధుడిగా పేరుగాంచిన ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రదేశం తొలిబౌద్ధ విశ్వవిద్యాలయం తెలంగాణలోనే ఉన్నదన్నారు.

రాష్ట్రంలో ఉన్న బౌద్ధ వారసత్వ కేంద్రాల అభివృద్ధి, అంతర్జాతీయంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో తైవాన్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టులో ప్రసిద్ధ మహాబోధి సొసైటీ ఆధ్వర్యంలో బౌద్ధారామాలు, ధ్యానమందిరాల నిర్మాణం, ఆధ్యాత్మిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని మంత్రికి ప్రతిపాదనలు సమర్పించగా, ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు.

## 8 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో 8 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరింప చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వరి సాగుతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుకు తక్కువ నీరు అవసరం ఉంటుందని అధికారులు లెక్కకట్టారు. ఎకరం వరి సాగుకు అయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేయవచ్చని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును విస్తృతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 38 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోంది. దీన్ని 8 లక్షల ఎకరాలకు పెంచనున్నారు. ఇందుకుగాను రైతులకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఆయిల్‌పామ్ పంటను సాగు చేయించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో 25 జిల్లాలను ఆయిల్‌పామ్ సాగుకు అనువైనవిగా నేషనల్ రీ అసెస్మెంట్ కమిటీ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గుర్తించడం విశేషం. ఈ మేరకు 4,800 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని నిర్ణయించారు.

## విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యానికి నిరసన

### 12న చలో అసెంబ్లీకి టిజెఎస్‌వి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజేఎస్ విద్యార్థి, యువజన విభాగం డిమాండ్ చేసింది. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 12న చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను తక్షణమే విడుదల చేయాలనీ, సంక్షేమ హాస్టళ్లను, గురుకులాల హాస్టళ్లను మెరుగుపరచాలని డిమాండ్ చేసింది. కార్పొరేట్ కళాశాలల ధనదాహానికి అడ్డుకట్ట వేయాలనీ, ఫీజు దోపిడీ చేసే కార్పొరేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలనీ, నిరుద్యోగభృతి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసింది.

## ప్రగతిభవన్‌లో సోదాలు చేయాలి

### అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులే

### నిర్వహించడం కెసిఆర్ అరాచానికి పరాకాష్ట

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దేశ సమగ్రతను కాపాడటం కోసమే భారత్ జోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హక్కుల కోసం పోరాడతున్న తమపై కేసులు పెడుతున్నా



రంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, మాజీ విప్ ఈరవర్తి అనిల్, అధికార ప్రతినిధులు సుధీర్‌రెడ్డి, కల్వ సుజాలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బుధవారం నుంచి అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించే భారత్ జోడో యాత్ర మామూలు పాదయాత్ర కాదన్నారు. రాజకీయాలకు ఎన్నికల ప్రయోజనాలకు అతీతం అన్నారు.

బిజెపి పాలనలో దేశంలో విద్వేషం రాజ్యమేలు తుందన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తుందనే భయం బిజెపికి ఉందన్నారు. ప్రజలను భయపెట్టి ఆధిపత్యం చేయాలనుకుం టున్నారన్నారు. ప్రజలకు భరోసా కోసమే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారన్నారు. అక్టోబరు 24,25 తేదీలలో యాత్ర తెలంగాణలో అడుగుపెడుతుందన్నారు. తెలంగాణలో 15 రోజుల పాటు సుమారు 350 కిలోమీటర్లు ఉంటుందన్నారు. కొత్త పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వస్తామన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కెసిఆర్ కుటుంబ సభ్యుల ఇళ్లపై దాడులు చేయడం లేదన్నారు. ఈ స్కాం వ్యవహారంలో ఎక్కడో బెదిరించి, ఎక్కడో లొంగదీసుకునే ఆలోచన కనిపిస్తుంద న్నారు.

ఇలాంటి స్కాంలకు కేంద్ర ప్రగతి భవన్ అన్నారు. ప్రగతి భవన్‌లో సోదాలు చేయకుండా బిజెపి కల్లబొల్లి కబుర్లు చెబితే కుదరదన్నారు. బిజెపి చిత్తశుద్ధి ఉంటే పార్టీ ఫిరాయించిన ప్రజా ప్రతినిధుల ఆస్తులపై సిబిఐ విచారణ జరిపించాలన్నారు. 2014-2022 మధ్య జరిగిన ఫిరాయింపులు, ఆర్థిక లావాదేవీలపై విచారణ జరిపించలన్నారు. అసెంబ్లీ సమావేశాలు రెండు రోజులే నిర్వహించడం కెసిఆర్ అరాచకానికి పరాకాష్ట అన్నారు. సెప్టెంబరు 17పై బిజెపి అతి తెలివి తేటలు ప్రదర్శిస్తుందన్నారు. దీనిని హిందూ ముస్లిం గొడవగా విభజన రాజకీయం చేయాలనుకుంటున్నారు. కాంగ్రెస్ పేటెంట్‌ను బిజెపి, టిఆర్ఎస్ దొంగిలించేందుకు చూస్తున్నారన్నారు.

కాగా ఈ సందర్భంగా భారత్ జోడో యాత్రకు సంబందించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలను గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రారంభించి వాహనాన్ని డ్రైవ్ చేశారు. అంతకుముందు పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నేతలు పాల్గొన్నారు.

**ఆరు నిమిషాల్లో సభను ముగించడం**

**వారి త్యాగాలను అవమానించడమే**

తెలంగాణ విమోచన వజ్రోత్సవాల వేళ ఆరు నిమిషాలలో సభను ముగించడం వారి త్యాగాలను ఘోరంగా అవమానించడమే అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఆ విమోచనకై సాయుధ పోరాటం చేసిన మల్లు స్వరాజ్యంను శాసనసభలో స్మరించుకునే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి, టిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు.

## విఆర్ఎల సమస్యలు పరిష్కరించి తక్షణమే సమ్మెను విరమింపచేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఎం లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తక్షణమే వీఆర్ఏల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంగళవారం లేఖ రాశారు. సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదని కామారెడ్డి జిల్లా బొల్లారంలో వీఆర్ఏ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. గత 3 నెలలుగా వారికి జీతాలు అందకపోవడం.. ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది చనిపోతున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్, హన్మ కొండ, ఖమ్మం, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, నాగర్‌కర్నూల్ తదితర జిల్లాల్లో గత 45 రోజులుగా 23 మంది ప్రాణాలొదిలారని తమ్మినేని తన లేఖలో పేర్కొన్నారు. కొద్దిమంది దీక్షా శిబిరంలోనే గుండెపోటుతో తనువు చాలిస్తున్నారని .. సమస్య తీవ్రత దృష్ట్యా స్వయంగా జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ బలహీన వర్గాలకు చెందిన పేదలు అతి తక్కువ వేతనంతో జీవనం గడుపుతున్నారని.... ఆ వేతనం కూడా అందక కుటుంబాలు గడవడం కష్టంగా మారి ఆర్థిక వెలుసుబాటు లేకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీఆర్ఏల శ్రమను గుర్తించామని వారికి పేస్కేల్ ఇస్తామని అసెంబ్లీలో స్వయంగా ప్రకటించి 2 సంవత్స రాలు అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వానికి రూ. 260 కోట్లు అదనంగా భారం అయినప్పటికీ బలహీన వర్గాలకు చెందినవారు కాబట్టి వారందరికీ పేస్కేల్ ఇస్తామని.. 55 సంవత్సరాలు పైబడిన వారిస్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇస్తామని .. విద్యార్హతను బట్టి వారికి ప్రమోషన్లు కల్పిస్తామని ప్రకటించారని తమ్మినేని వీరభద్రం సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో గుర్తు చేశారు. కాబట్టి వెంటనే జోక్యం చేసుకొని వీఆర్ఏల సమస్యలను పరిష్కరించి.. సమ్మెను విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. బిజెపి నగర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చిన తరువాత కూడ హైదరాబాద్ సంస్థానంలో రజాకార్ల పాలనతో దేశ స్వా తంత్ర్యం దినోత్స వాలను జరుపుకోలేని దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందని డా. లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ చొరవతో నిజాంల నుంచి మనకు విముక్తి పొందామన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లా డుతూ రజాకార్లు స్థాపించిన పార్టీనే ప్రస్తుత ఎమ్ఐఎమ్ పార్టీ అని ఆ పార్టీకి భయపడే సీఎం కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్స వాన్ని జరుపడంలేదని విమర్శించారు. సెంట్రల్ జిల్లా అద్యక్షులు డా. ఎన్.గౌతం రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న జరిగే విమోచన దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. అందులో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలను 13న ఓబిసీ మోర్చ నిర్వహించ బోతుందన్నారు. 14న యువమోర్చ ఆద్వర్యంలో బైక్ ర్యాలీ 15న మహిళా మోర్చ, 16న ఎస్సీ మోర్చ ఆఆద్వర్యంలో వివిద రకాల కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు వెల్లడిం చారు. ఈ సమావేశంలో ఎంపి భరత్‌సిన్హ్‌జీ, గోలి మధుసూధన్‌రెడ్డి, గద్వాల జిల్లా ఇంచార్జి వెంకట్ రెడ్డి, నాయకులు పాపారావు, శ్రీనివాస్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, సందీప్ సాయి,క్రిష్ణగౌడ్, కార్పోరేటర్లు మహాలక్ష్మి, రామన్‌గౌడ్, పద్మ, వెంకట్‌రెడ్డి, కేశబోయిన శ్రీధర్ తధితరులు పాల్గొన్నారు.



బిజెపి నగర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డుతున్న రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్

# ఫార్ములా-ఇ రేసును విజయవంతం చేయాలి

- అవసరమైన మౌలికవసతులను నిర్వాహకులతో సమన్వయం చేసుకోండి
- నగరంలో అభివృద్ధి పనుల వేగం పెంచండి
- పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్ములా ఈ రేసుకి సంబంధించి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఫార్ములా ఈ నిర్వాహకులతో పాటు పురపాలక హెచ్ఎండిఏ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అధికారులను ఆదేశించారు. ఫార్ములా ఈ రేసును విజయవంతంగా పూర్తిచేస్తామని, సమన్వయంతో ముందుకు పోతామన్న ఆత్మవిశ్వాసాన్ని అధికారులు వ్యక్తం చేశారు. మంగళవారం మంత్రి కెటిఆర్ నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అమీర్‌పేటలోని హెచ్ఎండిఏ కేంద్ర కార్యాలయంలో జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, పురపాలక శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో కొనసాగుతున్న రహదారుల నిర్వహణ, నిర్మాణ కార్యక్రమాలపైన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం, సిఆర్ఎంపి కార్యక్రమాల్లో భాగంగా కొనసాగుతున్న కార్యక్రమాలపైన అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిఆర్ఎంపి కార్యక్రమం ద్వారా నిరంతరం నగరంలో ప్రధాన రహదారుల నిర్వహణ కొనసాగుతున్నందున వాటి ఫలితాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రహదారుల నిర్వహణతో పాటు రోడ్డుకు అనుబంధంగా ఉన్న ఫుట్‌పాత్‌లు, జంక్షన్ల అభివృద్ధి, నిర్వహణ వంటి అంశాలపై మరింత దృష్టి సారించాలని కెటిఆర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దేశంలో వివిధ నగరంలో మోడల్ రహదారుల నిర్వహణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని జనాగ్రహ వంటి సంస్థల ఆధ్వర్యంలో జంక్షన్ల సుందరీకరణ అభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టాని ఆయా కార్యక్రమాలు త్వరలోనే పూర్తవుతాయన్నారు. నగరంలో చేపట్టిన లింక్ రోడ్లు నిర్మాణం సత్ఫలితాలు ఇస్తుందని, మరిన్ని లింక్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి అవసరమైన కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.



వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించి పనులు దాదాపుగా పూర్తయ్యాయని, ఈ సారి భారీగా వర్షాలు కురిసినా, పలు ప్రాంతాలు గతంలో మాదిరిగా నీటి ముగిపోకుండా వ్యూహాత్మక అభివృద్ధి కార్యక్రమం ఎంతగానో సహాయ పడిన విషయాన్ని మంత్రి కెటిఆర్‌కి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పనుల పురోగతిని, పూర్తయిన నాలాల నిర్మాణానికి సంబంధించి వివరాలను విస్తృతంగా జనబాహుళ్యంలోకి తీసుకుని పోవాలన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గురుపూజోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం నాడు రాష్ట్రంలోని ఎస్‌బిఐ అన్ని శాఖలు, కార్యాలయాల పరిధిలో ఆయా స్థానిక ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కోఠిలోని స్థానిక ప్రధాన కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ ఝింగ్రాన్, జిఎం ఎన్‌డబ్ల్యు-1 మంజూశర్మ, జిఎం ఎన్‌డబ్ల్యు-2 దేబాశిష్‌మిత్రలు ఈ ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్నారు. ఇందులో వేదిక్ స్కాలర్, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెషనల్ డాక్టర్ ఆర్‌వియస్‌ఎస్ అవధానులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్, కళారత్న, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ వనజ ఉదయ్‌ను సత్కరించారు.

## ఎంపిటిసిల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళతా

### ఎంపిటిసిల సంఘం, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంపిటిసిలకు సరైన గౌరవ మర్యాదలు దక్కేట్లు చూడడంతో పాటు వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకుని వెళ్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. మంగళవారం మంత్రుల నివాసంలో ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సంఘం సభ్యులు మంత్రికి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా 20 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలను ఎమ్మెల్సీ కవిత, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు సమస్యలను తనదృష్టికి తీసుకుని వచ్చారన్నారు. స్థానిక సంస్థలకు ప్రకటించిన బడ్జెట్‌లో రూ.500కోట్లలో ఇప్పటికే రూ.250కోట్లు విడుదల చేశామన్నారు. మిగిలిన నిధులను త్వరలోనే విడుదల చేస్తామన్నారు.

## రాష్ట్రంలో 57 బిజెపి సెంట్రల్ టీమ్‌ల సర్వే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** తెలంగాణలో పట్టు బిగించేందుకు జాతీయ బిజెపి పావులు కదుపుతోంది. వచ్చే ఎన్నికలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే పార్టీ బలంపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణకు బిజెపి సెంట్రల్ టీమ్‌లను పంపింది. మూడు నెలలుగా తెలంగాణను బిజెపి సెంట్రల్ టీమ్‌లు జల్లెడ పడుతున్నాయి. మొత్తం 57 టీఎంలు రాష్ట్రానికి వచ్చినట్లు బిజెపి వర్గాలే చెబుతున్నాయి. ఇక పోలింగ్ బూత్లు వారీగా సెంట్రల్ టీంలు పూర్తి సమాచారాన్ని సేకరించాయి. ప్రతి నియోజకవర్గంలో ఆయా పార్టీల బలం,అభ్యర్థుల బలాబలాలు, సామాజిక వర్గాల వారీగా డిటైల్డ్ రిపోర్ట్‌ను తయారు చేశాయి. వీటిని జాతీయ నాయకత్వానికి అందజేశాయి. సెంట్రల్ టీమ్స్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా మూడు రోజులుగా బిజెపి కార్యాలయంలో సమీక్షలు జరుగుతున్నాయి.

## టిఆర్ఎస్‌ను గద్దె దించేది.. బిజెపిని అధికారంలోకి తెచ్చేది మునుగోడు ఉపఎన్నికే

### ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** టిఆర్ఎస్‌ను గద్దె దించేది, బిజెపిని అధికారంలోకి తెచ్చేది ఎన్నికగా మునుగోడు ఉప ఎన్నిక మారబోతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ మోర్చా కార్యకర్తలంతా ఐకమత్యంతో తిరిగి కెసిఆర్ ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎస్సీ మోర్చా జాతీయ వ్యవహారాల ఇంచార్జ్ మునిస్వామి, రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష, కుమ్మరి శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా బిజెపి అధికారంలోకి వస్తుందనే చర్చ జరుగుతుందన్నారు. బిజెపికి అనుకూలంగా మార్చుకునేందుకు ప్రతి ఒక్కరం కష్టపడాలన్నారు. , బిజెపిని అధికారంలోకి తెచ్చేది మునుగోడు ఉప ఎన్నిక అన్నారు. అందరూ కలిసి కష్టపడాలన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా జరపాలని బిజెపి చేసిన పోరాటాలను వివరించారన్నారు. కేంద్ర ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్న అంశాలను ప్రచారం చేయాలన్నారు. బండి సంజయ్ చేస్తున్న పాదయాత్ర తెలంగాణలోని ప్రతి బిజెపి కార్యకర్తకు స్ఫూర్తిదాయకం అని వివేక్ వెంకటస్వామి అన్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్న బండి సంజయ్ తెలిపారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలని అడిగితే అరెస్టు చేస్తారా అన్నారు. హిందువుల పండుగలు ప్రశాంతంగా జరుగనివ్వరా అన్నారు. హిందూ సమాజం ఆలోచించాలన్నారు. ఇబ్రహీంపట్నం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ఘటనలో నలుగురు మహిళల మృతికి మంత్రితో పాటు వైద్యశాఖ డైరెక్టర్ కారణం అన్నారు.

## ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు అడ్డంకులేమిటి?

### ప్రభుత్వానికి యుఎస్‌పిసి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు గల అడ్డంకులు ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. పాఠశాల విద్యా శాఖలో గత ఏడేళ్లుగా పదోన్నతులు లేవని.. నాలుగేళ్లుగా బదలీలు లేవని.. ఐదేళ్లుగా నియామకాలు లేక పాఠశాల విద్యారంగంలో తీవ్ర సంక్షోభం నెలకొందని స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, ముత్యాల రవీందర్, కొండయ్య, హరికిషన్, లక్ష్మణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం జిల్లాపరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులను విద్యా శాఖ పరిధిలోకి తీసుకువచ్చారు కనుక పదోన్నతులు ఇవ్వడానికి మార్గం సుగమం అయిందన్నారు. సంక్షోభం పరిష్కారం అవుతుందని అందరూ భావించారని అన్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా 2021 మార్చి 22న, మరియు 2022 మార్చి 10న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, విద్యాశాఖను ఆదేశించినట్లు అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. యుఎస్‌పీసీ పక్షాన విద్యాశాఖ మంత్రిని కలిసిన సందర్భంలో వేసవి సెలవుల్లో ప్రక్రియ చేపడదామని అన్నారని.. ఏప్రిల్ 21, 25 తేదిల్లో ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారం రోజుల్లో షెడ్యూల్ విడుదల చేస్తామని చెప్పారని అన్నారు. కానీ ఇప్పటి వరకు వాటి గురించి మాట్లాడకపోగా.. ఉపాధ్యాయ దినోత్సవమైన సెప్టెంబర్ 5న విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ న్యాయపరమైన అడ్డంకుల వల్లనే బదలీలు, పదోన్నతులు ఆలస్యం అవుతున్నట్టు ప్రకటించడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు గల ఆటంకాలేమిటో వెల్లడించాలని యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. వెంటనే ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించి బదలీలు, పదోన్నతులు తదితర సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.

## ఢిల్లీలో అఫ్గానిస్థాన్ పౌరుల అరెస్టు

### రూ.1200 కోట్ల విలువైన డ్రగ్స్ జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. అఫ్గానిస్థాన్‌దేశానికి చెందిన ఇద్దరు పౌరుల నుంచి 312.5 కిలోల మెథంపెటమైన్‌తో పాటు 10 కిలోల హెరాయిన్‌ను ఢిల్లీ స్పెషల్ పోలీసులు పట్టుకున్నారు. వీటివిలువ సుమారు రూ. 1200 కోట్ల వుంటుందని పోలీసులు చెబుతున్నారు. పట్టుబడిన అఫ్గానిస్థాన్ పౌరులు ఇద్దరు 2016నుంచి భారత్‌లో వుంటున్నట్లు తేలింది. పట్టుబడ్డ ఇద్దరిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

## దేశవాళీ ఆవుల సంరక్షణ బాధ్యత అందరిదీ

### సేవ్ దేశీ కౌస్ క్యాంపెయినర్ దివ్యారెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** క్రాస్ బ్రీడింగ్ వల్ల దేశంలో అంత రించి పోయే దశకు చేరిన దేశవాళీ ఆవుల సంరక్షణ బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సేవ్ దేశీ కౌస్ క్యాంపెయినర్ దివ్యా రెడ్డి అన్నారు. దేశవాళీ ఆవుల సంరక్షణకు తాము చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం దివ్యా రెడ్డి ప్రగతి భవన్‌లో ఎంపీ సంతోష్ కుమార్‌ను కలిసి దేశవాళీ ఆవుల సంరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. హైబ్రిడ్ జాతులతో క్రాస్ బ్రీడింగ్ పద్ధతుల వల్ల దేశీయ పశు సంపద కనుమరుగై పోకుండా వాటిని పరిరక్షించి భవిష్యత్తు తరాలకు ఈ సంపాదనను అందించాలనే కర్తవ్యంతో సేవ్ దేశీ కౌస్ ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ అవగాహన, పచ్చదనం పెంపులో భాగంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సీడ్ గణేషా లాంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశవాళీ ఆవుల పాడి పరిశ్రమ అభివృద్ధికి కూడా చేయూతను అందించాలని ఎంపి సంతోష్ కుమార్‌ను కోరారు. కాగా, సామాజిక బాధ్యతగా దేశవాళీ ఆవుల సంరక్షణ కోసం దివ్యా రెడ్డి చేస్తున్న కృషిని ఎంపీ సంతోష్ కుమార్ అభినందించారు. దేశవాళీ ఆవుల సంరక్షణ కోసం చేస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎంపి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.

# భారత్ జోడో.. నేడు ఆరంభం

- 3,500 కి.మీ. రాహుల్ పాదయాత్ర
- కన్యాకుమారికి చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అధికార ఎన్‌డిఏ కూటమి నియంతృత్వపాలనను అంతమొందిస్తామని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, దర్యాప్తు ఏజెన్సీలను విపక్ష నేతలపై ప్రయోగించి కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపికి చెక్‌పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించ తలపెట్టిన భారత్‌జోడో యాత్రకు పార్టీపరంగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. కన్యాకుమారినుంచి ఈ యాత్రను ప్రారంభించేందుకు పార్టీశ్రేణులు అన్నీ కూడా తమిళనాడుకు చేరుకున్నాయి. మొత్తం 3500 కిలోమీటర్ల మేర పాదయాత్రను నిర్వహించి అధికార బిజెపి ఆగడాలను ప్రజల్లోకి తీసుకెళతామని కాంగ్రెస్ పార్టీ ముందునుంచీ చెపుతోంది. ముందుగా శ్రీపెరొంబుదూరులో దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ స్మృతి వనం వద్ద నివాలులు అర్పించిన అనంతరం యాత్రనుప్రారంభిస్తారు. ఈ శతాబ్దంలోనే భారత్‌జోడో యాత్రను అతిపెద్ద యాత్రగా పేర్కొంటున్నారు. కక్షపూరిత రాజకీయాలు, భయాందోళనలకుగురిచేసే కుట్రలకు వ్యతిరేకంగాజరిగే ర్యాలీలో అన్ని వర్గాలుపాల్గొనాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ లోగో, ట్యాగ్‌లైన్, కరపత్రం, వెబ్‌సైట్‌లను కూడా ప్రారంభించింది. సమిష్టిగా కదులుదాం దేశాన్ని సమైక్యపరుద్దాం అన్న నినాదంతో ఈ యాత్రను కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది. యాత్ర ప్రారంభం సందర్భంగా పార్టీ నేత మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ మాట్లాడుతూ ఎవ్వరు రాహుల్‌గాంధీతో పాల్గొనాలనుకున్నా ముందుగా వెబ్‌సైట్‌లో రిజిష్టరుచేసుకోవాలని, భారత్‌జోడో యాత్రా డాట్ ఇన్ అనే వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పార్టీ ఇప్పటికే ఈ జోడోయాత్రపై ప్రధాన గీతాన్ని విడుదలచేసింది. ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో ఈ గీతాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ విడుదలచేసారు. భారత్‌జోడో యాత్ర మన్‌కీబాత్ తరహాలో ఎంతమాత్రం ఉండబోదని ఆయన అన్నారు. ప్రజల ఆందోళన సమస్యలను తెలుసుకుని ప్రజల వాణిని ఢిల్లీకి చేరవేడమే ప్రధాన లక్ష్యంగా ఉంటుందని జైరామ్‌రమేష్, దిగ్విజయ్‌లు వెల్లడించారు. మొత్తం 28 ప్రాంతాల్లోను మీడియా సమావేశాలు ఉంటాయి. కన్యాకుమారిలో ప్రారంభించే ఈ యాత్రను అధికార వెబ్‌సైట్‌లో ప్రత్యక్షప్రసారంచేస్తామన్నారు. తమిళనాడు నుంచే ప్రారంభం అవుతున్న ఈ ర్యాలీకి తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లాట్, ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్‌లు హాజరవుతారు. కాంగ్రెస్‌పార్టీ మాజీ చీఫ్ రాహుల్‌గాంధీకి ఖాదీ జాతీయ పతాకాన్ని అందచేస్తారు. మహాత్మాగాంధీ మండపం వద్ద జరిగే కార్యక్రమంలో తమిళనాడుసిఎం స్టాలిన్‌తోపాటు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఇతర కాంగ్రెస్ ముఖ్యులందరితోను కలిసి బహిరంగసభ ప్రాంతానికి వెళతారు. అక్కడినుంచే జోడోయాత్ర ప్రారంబం అవుతుంది. కన్యాకుమారినుంచి శ్రీనగర్‌వరకూ జరిగే 3570 కిలోమీటర్ల యాత్ర ఎనిమిదవ తేదీ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అవుతుంది. రాహుల్; ఇతర కీలక నేతలంతా కూడా ఈ ర్యాలీలో పాల్గొంటారు. రెండు బ్యాచ్‌లుగా ఈ యాత్ర ప్రారంభం అవుతుంది. ఒక బ్యాచ్ ఉదయం ఏడునుంచి పదిన్నరగరగంటలవరకూరెండో బ్యాచ్ మూడునుంచి ఆరున్నర గంటలవరకూ కొనసాగుతుంది. ఉదయం పూట జోడోయాత్రలో తక్కువసంఖ్యలోనే ఉంటారు. సాయంత్రం వేళల్లో జనసమూహంపెరిగేలా చూడాలని ఆయా రాష్ట్రాల ఇన్‌ఛార్జిలకు సమాచారం అందించారు. సగటున పాదయాత్ర రోజుకు 22నుంచి 23 కిలోమీటర్లు జరుగుతుందని పార్టీప్రతినిధి జైరామ్‌రమేష్ తెలిపారు. ప్రధాన పాదయాత్రతోపాటుగా అదేసమయంలో చిన్నపాటి భారత్‌జోడో యాత్రలు అస్సాం, త్రిపుర, బీహార్, ఒడిశా, సిక్కిమ్, పశ్చిమబెంగాల్, నాగాలాండ్‌లలో కూడా జరుగుతాయి. కన్యాకుమారిలో ప్రారంభించిన ఈ యాత్ర జమ్ములో పూర్తవుతుంది. తమిళనాడులో నాలుగురోజులపాటు కొనసాగుతుంది. తర్వాత కేరళలో జరుగుతుంది.



## 20 రోజులు సభ నడపాలి

### ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ఇవ్వాలి: భట్టి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు అన్ని చర్చించే విధంగా వర్షాకాల అసెంబ్లీ సమావేశాలను రెండు రోజులు కాకుండా 20 రోజుల పాటు నిర్వహించాలని బిఏసి సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ చేశారు. కాంగ్రెస్ పార్టీగా అసెంబ్లీ సమావేశాలను 20 రోజులు నడపాలని కోరితే రెండు రోజుల పాటు నిర్వహిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు. డేస్ కాకుండా నంబర్ ఆఫ్ హావర్స్ పెంచుతామని చెప్పడం సరికాదన్నారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కేవలం ఆరు నిమిషాల పాటు సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశాలలో పంట నష్టం, రైతు కష్టాలు, నీట మునిగిన ప్రాజెక్టులు, పోడు భూములు, నిరుద్యోగ సమస్య, గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థత బారిన పడటం, కనీస మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు, పాఠ్యపుస్తకాలు, నిత్యావసర వస్తువుల ధరలు తదితర అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఎందుకు ఆంక్షలు విధిస్తుందో చెప్పాలన్నారు.

కాగా బండి సంజయ్ ఎవరూ అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్నాడా? ఈయన పార్టీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఏమైనా పాల్గొన్నదా? ఏ ఉద్యమంలో ఉన్నారు? ఆయనుకున్న లోకజ్ఞానం, రాజకీయ అవగాహన ఆయన మాటల్లోనే తెలిసిపోదంటూ ఎద్దేవా చేశారు. నిజాం రాచరికం నుంచి తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన చరిత్ర కాంగ్రెస్, కమ్యునిస్టులకు మాత్రమే ఉందన్నారు. బిజెపి, టిఆర్ఎస్‌కు ఆ చరిత్ర తెలియదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత సంపన్నులకు, వ్యాపారులకు ఎన్‌పిఏ కింద రూ.12లక్షల కోట్ల బకాయిలను రద్దుచేశారన్నారు. ప్రజలకు ఉచితా ఇవ్వోద్దంటూ చర్చ పెట్టడం సిగ్గు చేటు అన్నారు. చితాలు ఇవ్వడాన్ని ప్రభుత్వాలకు 1.45లక్షల కోటున లఖర్చు అవుతుందని, సంపన్నులకు మాత్రం రూ.12లక్షల కోట్లు రద్దు చేయడం దారుణం అన్నారు. వ్యవసాయాన్ని సైతం కార్పోరేట్ చేతులోన పెట్టడానికి చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను గురించి చర్చ జరపాలన్నారు.

కాగా సిఎల్‌పి కార్యాలయానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సి పలు అంశాలపై చర్చించారు.

## సమస్యల నిలయాలుగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు

### సిఎంపై పాదయాత్రలో వైఎస్ షర్మిల విమర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూర్ మండల పరిధిలోని మేడిపూర్ గ్రామంలో మంగళవారం వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైస్ షర్మిల పాదయాత్ర కొనసాగింది. మేడిపూర్ గ్రామంలో ఆమె నిర్వహిం చిన పాదయాత్ర సందర్భంగా పలువురుని కల్సుకుని ఆమె యోగక్షేమాలు అడిగి తెల్సుకున్నారు. ఈసందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు నిర్లక్ష్యానికి గురవుతూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు. విద్యావ్యవస్థను కెసిఆర్ భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. కెసిఆర్‌కు పాలన చేతకావడంలేదని నిజంగా ఆయన పరిపాలనాదక్షుడైతే ఉద్యోగాల నోటిఫికేషన్ ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో ఉన్నత విద్య చదివిన వారంతా కూలీలుగానో లేక ఆత్మహత్యలకు పాల్పడే వారిగానే మార్చివేశారని ఆరోపించారు.

# కాళేశ్వరం పంప్‌హౌస్ మునక మానవ తప్పిదం కాదు

- 500 యేళ్లల్లో ఎన్నడూరాని వరదలు వచ్చాయి
- ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు
- శాసనమండలిలో గోదావరి వరదలపై లఘుచర్చకు మంత్రి హరీశ్‌రావు సమాధానం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 500 ఏళ్లల్లో ఎన్నడూ రానంతగా వరదలు వచ్చాయని.. గోదావరి ఉప్పొంది ప్రవహించడంతో వరదలు వచ్చాయని .. వరదల వల్లనే కాళేశ్వరం పంప్‌హౌస్ మునిగి పోయింది.. తప్ప మానవ తప్పిదం కాదని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శాసనమండలిలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గోదావరి పరివాహక ప్రాంతా ప్రజలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకున్నదని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే అతివృష్టి- గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు అంశంపై స్వల్పకాలిక చర్చను చేపడుతున్నట్టు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో గోదావరి వరదలపై సభ్యులు మాట్లాడారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు వరదలపై మాట్లాడగా.. మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు. చర్చలో భాగంగా అధికార సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేనివిధంగా ఈసారి గోదావరికి వరదలు వచ్చాయన్నారు. వరదల అనంతరం సీఎం కేసీఆర్ రోడ్డుమార్గంలో గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం పరివాహక ప్రజలను ఆదుకున్నదని.. ఇంత ఎక్కువగా వరదలు వచ్చినా కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. గుజరాత్‌లో వరదలు వస్తే ప్రధాని మోడీ పర్యటించి.. రూ. 1000 కోట్లు ఇచ్చారని.. కానీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎంఐఎం పక్ష నాయకులు జాఫ్రీ మట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన తరువాత తొలిసారిగా భారీ వరదలు వచ్చాయని.. వరదలపై కేంద్రం స్పందించి వరద బాధితులను మరియు రైతులను ఆదుకోలేదన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో 5 మండలాలు వరద వల్ల 90వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందన్నారు. ఏటూరునాగరంలో కరకట్ట పొడుగు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ రైన్‌ఫాల్ ముందుగా అంచనా వేసేందుకు కొత్త టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం అడాప్ట్ చేసుకోవాలన్నారు. భద్రాచం వరదల నుంచి రక్షించుకోవల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలాన్ని కాపాడుకోవాలంటే తెలంగాణ రాష్ట్రానికి ఏపీలో ఉన్న 5 గ్రామాలను ఇవ్వాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయం తగదన్నారు. కేంద్రానికి తెలంగాణ మీద ఏ మాత్రం ప్రేమ ఉన్నా.. నిధులు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కేంద్రం ఓర్వలేకపోతోందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలకు మంథని నియోజకవర్గంలోని దాదాపు 20 పాఠశాలలు వారం రోజులపాటు నీటి మయమైనాయని గుర్తు చేశారు. మరో ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలు ముంపునకు గురయ్యాయని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాలను కేంద్రం తక్షణమే తెలంగాణలో కలపాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి అంశాలు వచ్చినప్పుడు గవర్నర్ స్థాయి వ్యక్తి వరద రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ వరదలు రాగానే సీఎం కేసీఆర్ ఆదేశాలతో సహాయ, సహకారాలు అందించామన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఏపీలో ఉన్న 5 గ్రామాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వాటిని తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరుతున్నట్టు తెలిపారు. 16,030 కుటుంబాలకు రూ. 10వేల చొప్పున ఇచ్చామన్నారు. 2016 ఇళ్లను గోదావరి వరదలు వచ్చినా మునగకుండా ఎత్తులో నిర్మించనున్నామని.... వాటికి త్వరలోనే సీఎం కేసీఆర్ శంఖుస్థాపన చేస్తారని మంత్రి పువ్వాడ సభలో చెప్పారు. వరదలపై ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు. గోదావరి నది చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున వరలు గత 500 ఏళ్లల్లో ఎప్పుడు రాలేదన్నారు. 1986లో 24 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని గుర్తు చేసిన మంత్రి.. ఇప్పుడు మాత్రం 29 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందన్నారు. వరదలో కూడా కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. వరదలు ప్రకృతి వైపరీత్యం తప్ప.. మానవ తప్పిదం కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పంపులు మునిగితే రూ. లక్ష కోట్ల ప్రాజెక్టు మునిగిందని.. నాలుగేళ్లు ఇక సాగునీరు రాదని ప్రచారం చేశారని మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో ఎక్కడా లోపం లేదని.. పంప్‌హౌస్ మునక కేవలం ప్రకృతి వైపరీత్యం వల్లనే జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. కాళ్వేరం ప్రాజెక్టు డిఫెక్ట్‌లయబులిటీ పీరియడ్ లోపల ప్రాజెక్టుకు ఏది జరిగినా పూర్తి బాధ్యత ఏజెన్సీదేనని.. మరమ్మత్తులకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వదని మంత్రి శాసనమండలిలో చెప్పారు. ఈ నెల మూడోవారంలో అన్నారం పంప్‌హౌస్, అక్టోబర్ నెలాఖరు కల్లా మేడిగడ్డ ప్రారంభిస్తామని.. యాసంగికి రైతులకు ఎంత నీరు కావాలన్నా అందిస్తామని మంత్రి హరీష్ రావు మండలిలో సభ్యులకు చెప్పారు. కాశేశ్వరం ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అన్ని అనుమతులు ఇస్తే.. కేంద్ర మంత్రులు మాత్రం ఏ అనుమతులు లేవని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పూర్తి కాలేదని మొన్న ఒక కేంద్రం మంత్రి అన్నారని.. డీపీఆర్ లేకపోతే కేంద్రం ప్రాజెక్టు నిర్మాణానికి అనమతులు ఎలా ఇచ్చిందని మంత్రి ప్రశ్నించారు. కేంద్ర మంత్రి నిత్కిన్ గడ్కరీ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తామే వేగంగా అన్ని అనుమతులు ఇచ్చామని చెప్పారని గుర్తు చేశారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని అంటున్న బీజేపీ నేతలు.. వారి ఎమ్మెల్యే రఘునందన్ రావు తానే స్వయంగా తన నియోజకవర్గానికి నీరు వదిలారని గుర్తు చేశారు. మరీ దీనికి ఏమంటారని మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రి సమాధానం పూర్తికాగానే శాసనమండలిని సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.



# కెరీర్‌లోనే భారీ బడ్జెట్ మూవీ



నాగచైతన్య హీరోగా కోలీవుడ్ దర్శకుడు వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఎన్‌సి 22 సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే.. ఇది చైతూ



కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో చేస్తున్న చిత్రం.. ఫస్ బైలింగ్వల్ మూవీ ఇది.. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనుంది.. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈచిత్రం ప్రారంభమైంది. ఇపుడు రెగ్యులర్ షూటింగ్‌కు రెడీ అవు తోంది.. తాజాగా మేకర్స్ ఈచిత్రా నికి సంబంధించిన షూటింగ్ అప్ డేట్‌ను అందించారు. ఈసినిమాప్రీ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, సెప్టెంబర్ మూడో వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలిపారు.. ఈ షెడ్యూల్ లో చైతూతో పాటు ఇతర ప్రధాన తారగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలిపారు. ఇది ఒక కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్టు తెలిపారు. నాగచైతన్య మును పెన్నడూచేయని పాత్రలో కన్పించ నున్నారని చెప్పారు. ఆయన కెరీర్‌లోనే భారీ బడ్జెట్ సినిమా గా ఉండబోతోందని అన్నారు.నాగచైతన్య సరసన యంగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. చైతూ ఒక పోలీసు ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారని అన్నారు. అక్కినేని అభిమానులు కోరుకునే మాస్, యాక్షన్ అంశాలన్నీ ఇందులో ఉంటాయన్నారు. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. అబ్బూరి రవి సంభాషణలు అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస్ చిట్టూరి భారీస్థాయిలోఈచిత్రాన్ని నిర్మించనున్నారు.

# 'అహింస' చిత్రీకరణ పూర్తి

స్టార్స్‌తోపాటు నూతన నటీనటులతో బ్లాక్‌బస్టర్లను అందించగల సామర్థ్యం దర్శకుడు తేజ సొంతం.. ఆయన తన చిత్రాలతో చాలా మంది నటులను పరిచయం చేశారు. వారిలోకొందరు స్టార్లుగా మారారు కూడ.. కంటెంట్‌యే కింగ్ అని, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు బాక్సాఫీసు వద్ద అద్భుతాలు సృష్టిస్తాయని చాలా సార్లు ఆయన నిరూపించారు.. తాజాగా ఆయన 'అహింస'



అనే యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌తోమరో కొత్త నటుడు అభిరామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన కథతో తేజ మార్క్ సినిమా ఇది.. ఆనంది క్రియేషన్స్ పతాకంపై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతిక తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో సదా, కమల్ కామరాజు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమాప్రీలుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. అహింసలో హై యాక్షన్ ఉంటుందనే అభిప్రాయం ఇచ్చింది.. సినిమా షూటింగ్ పూర్తికావటంతో చిత్ర బృందం ప్రమోషన్స్ కార్యక్రమాలు ప్రారంభించనుంది..ఆర్పీ పట్నాయక్ ఈచిత్రానికి సంగీతం అందించారు. త్వరలో ఈసినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'చెడ్డీ గ్యాంగ్ తమాషా'

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి., శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా..హీరోగా వెంకట్ కళ్యాణ్, గాయత్రి పటేట్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా





టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడ సునీల్ విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. , శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా క్రాంతి కిరణ్‌గారి నిర్మాణంలో వెంకట్ కళ్యాణ్ దర్శకుడిగా తెరకెక్కిన ఈచిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి కొత్తవారిని ఎంకరేజ్ చేయాలని, చేస్తారని అనుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.



# 'గుడ్‌బై'..రిలీజ్‌కు రెడీ

లెజండరీ నటుడు బిగ్‌బి అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో, రష్మిక మందన్న , నీనా గుప్తా, సునీల్‌గ్రోవర్, పావలి గులాటీ కీలకపాత్రల్లోన నటిస్తున్న చిత్రం 'గుడ్‌బై'.. వికాస్ బహల్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబందించి ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఇందులో బిగ్ బీ, రష్మిక తండ్రీకూతుళ్లుగా కన్పిస్తున్నారు. ఉద్యోగం సంపాదించిన రష్మిక మొదటి జీతం పొందటంతో తన కాళ్లమీద తాను నిలబడాలనుకుంటుంది.. ఇకపై తండ్రి నుంచి డబ్బు తీసుకోకూడదు అనుకుంటుంది..తల్లిదండ్రుల వద్ద డబ్బులు అడగటంలో తప్పేంటని, ఆలోచించే ఓ పొసిసివ్ తండ్రి బిగ్‌బి .. ఇవి చిన్న సమస్యలే. కానీ బిగ్‌బి రష్మిక ప్రతి సిల్లీ రీజన్ కోసం గొడవ పడుతుంటారు.వాటిని వినోదభరితంగా హైలెట్ చేశారు. అనుకోకుండా రష్మిక తల్లి పాత్రలో నటించిన నీనా గుప్తా మృతిచెందటంతోతండ్రి కూతురు ఇద్దరూ అంత్యక్రియల గురించి గొడవ పడతారు. అంత్యక్రియల్లో సంప్రదాయాలు , ఆచారాలను పాటించాలని బిగ్‌బి పట్టుదల, అయితే రష్మిక అన్ని ఆచారాలను చూసి చిరాకుపడటం కన్పించింది..ఈ సన్నివేశాలను కూడ వినోదభరితంగా మలిచినట్టు కన్పిస్తోంది. అన్నిపనులు పూర్తిచేసి అక్టోబర్ 7న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.. బాలాజీ మోషన్ పిక్చర్స్, సరస్వతి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి..




న్యూ ఫొటోలుక్ నిక్కీ తంబోలి

**ఆర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాథ్ తదితరులు ఇతర తారగణం... శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు.. సెప్టెంబర్ 8న ఈచిత్రం విడుదల కానుంది.. తెలుగులో ఈసినిమాను శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, హీరో నితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో హీరో ఆర్య మీడియాతో మాట్లాడారు.**

**కెప్టెన్.. కథ మీదగ్గరకు ఎలా వచ్చింది..? విన్న తర్వాత మీ స్పందన ఏంటి?**

శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వంలో నేను టెడ్డీ సినిమా చేశాను. ఆ సినిమా తర్వాత కెప్టెన్ కథతో ఆయన నా వద్దకు వచ్చారు. బహుశా.. వేరే దర్శకుడు ఈ కథ చెప్పి ఉంటే నేను చేసేవాడిని కాదు.ఆల్‌రెడీ శక్తితో పనిచేసి ఉండటం, ఆయనకు విఎఫ్ ఎక్స్ పై అవగాహన ఉండటంతోఒకే చెప్పాను. ఫస్ట్ ఐడియా విన్నాక ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం.. ఆర్మీ నేపథ్యంలో సినిమా ఉంటుంది.. సాధారణంగా ఆర్మీ నేపథ్యం అనగానే. పాక్తిస్థాన్ లేదా తీవ్రవదాఉలతో ఫైట్ ఉంటుంది. కానీ మా సినిమాలో ఒక వింత జీవి ఉంటుంది.మనుషులకు ఎలాంటి ప్రమాదం ఉంది? దాన్ని ఏం చేశాం. అనేదే సినిమా.

**ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.**



**కెప్టెన్ షూటింగ్ చేసేటపుడు ప్రొడ్యూస్ చేసేటపుడు మీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

విఎఫ్ఎక్స వర్క్స ..ఇటువంటి సినిమాలు హాలీవుడ్‌లో వచ్చాయి.. మన విఎఫ్ఎక్స్ వర్క్‌ను అక్కడి సినిమాలతో పోలుస్తారు. మనకి బడ్జెట్ లేదు కాబట్టి ఆ స్థాయిలో చేయలేకపోయామని చెప్పలేం. అందుకని ఆ విసయంలో చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం. ఇపుడు మన ఇండియాలో కూడ మంచి టెక్నీషియన్లు ఉన్నారు. వాళ్లు చాలా బాగా చేశారు. నటుడిగా ఛాలెంజింగ్ అంటే. క్లైమాక్స్ పార్ట్ షూట్ చేయటం కానీ ఊహించుకుని షూటింగ్ చేయాలి.. ఇంకొక విషయం ఏంటంటే.. భూమికి వంద అడుగుల ఎత్తులో, నీటిలో 20 అడుగులు లోతులో సన్నివేశాలు ఉన్నాయి. అవి షూటింగ్ చేయటానికి కష్టపడ్డాను..ఆ మూడు రోజులు కష్టపడ్డాను..

**కెప్టెన్..కు సీక్వెల్ ఉంటుందా?**

టెడ్డీ సిఇమా చివర్లో టెడ్డీ కన్ను తెరుస్తుంది కదా..అ లా ఈసినిమాలో కూడ సీక్వెల్ చేసే విధంగా చిన్న హింట్ ఇచ్చాం.. కెప్టెన్ మంచి విజయం సాధిస్తే తప్పకుండా సీక్వెల్ ఉంటుంది..

**మళ్లీ తెలుగులో ఎపుడు చేస్తారు?**

అవకాశం వస్తే తెలుగులో చేయటానికి నేను ఎపుడూ రెడీ. ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.. మన దగ్గర కొరియన్ టివి సీరియల్స్ కూడ చాలా మంది పిల్లలు చూస్తున్నారు. అందువల్ల మంచి సినిమా తీస్తే అందరూ చూస్తారు

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు, ఇతర ప్రాజెక్టులు?**

సిద్ధార్థ్ 'గృహం' తీసిన మిళింద్ రావు దర్శకత్వంలో అమెజాన్ కోసం 'విలేజ్' వెబ్‌సిరీస్ చేశా..షూటింగ్ పూర్తయింది.. నెక్స్ ఇయర్ రిలీజ్ కావచ్చు.. కార్తీ హీరోగా విరుమాన్ తీసిన ముత్తయ్య దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. కథలు వింటున్నాను. ఓకే అయ్యాక చెబుతా..

**మీకు డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

డ్రీమ్ రోల్ ఏదీ లేదు.. నా దగ్గరకు వచ్చిన క్యారెక్టర్‌ను పర్ఫెక్ట్‌గా చేయాలని అనుకుంటున్నాను.. ఒకవేళ ఆ క్యారెక్టర్‌కు మరొకరు సూట్ అవుతారని అనుకుంటే ఆ విషయం చెబుతాను.. కాగా మాళవికా ఆవినాష్, గోకుల్ ఆనంద్, భరత్ రాజ్ , ఆదత్యామీనన్, సురేష్ మీనన్ తదతరులు నటించిన ఈచిత్రానికి కె.మాధవన్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్...

నైట్రోస్టార్ సుధీర్‌బాబు, కృతిశెట్టి, మోహనకృష్ణ ఇంద్రగంటి, మైత్రీ మూవీ మేకర్స్, బెంచ్‌మార్క్ స్టూడియోస్ పతాకంపైరూపొందిన చిత్రం 'అ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' ఈచిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. కాగా ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. నిర్మాతలు బి.మహేంద్రబాబు, కిరణ్ బళ్లపల్లి బెంచ్‌మార్క్ స్టూడియోస్‌పై మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గాజులపల్లి సుధీర్‌బాబు సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో



డార్లింగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. మంగళవారం సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌ను గమినిస్తే, వృత్తిరీత్యా డాక్టర్ అయిన కృతిశెట్టి సినిమాలో నటించటానికి అంగీకరించటం, సక్సెస్‌ఫుల్ ఫిల్మ్‌మేకర్ సుధీర్‌బాబు ఆమె నిర్ణయంతో సంబరంలో ఉన్నట్టుగా ట్రైలర్ ప్రారంభమైంది. సుధీర్‌బాబు యంగ్ ఫిల్మ్ మేకర్‌గా చార్మింగ్‌గా కన్పించారు. భావోద్వేగాలను కూడ అద్భుతంగా చూపించారు. నటిని కావాలని తపన పడే అమ్మాయిగా కృతిశెట్టి అందంగా ఉంది.. ఆమెపాత్ర కథపై ఆసక్తి పెంచుతోంది.. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది.. అవసరాల శ్రీనవాస్, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కళ్యాణి నటరాజన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# అలరించనున్న 'శాకిని డాకిని'

సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్ బ్యానర్లపై సౌత్ కొరియా యాక్షన్ కామెడీ చిత్రం మిడ్‌నైట్ రన్నర్స్‌కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునీత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. విడుదలకు సిద్ధమవుతోంది.. రెజీనా కసాండ్రా, నివేదా థామస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.శాకిని డాకిని సెప్టెంబర్16న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడింది.. రెజీనా మాట్లాడుతూ, ఈచిత్రం కొరియన్



చిత్రానికి రీమేక్ అన్నారు. తెలుగు నేటివిటీకి తగ్గట్టు అద్భుతంగా మలిచామన్నారు.. ఈసినిమా తన కెరీర్‌లోనే ఒకమైలు రాయిగా ఉంటుందన్నారు. యాక్షన్ కామెడీ తపాటు సమాజానికి మంచి సందేశం ఉంటుందన్నారు. ఇద్దరు హీరయిన్లు ఉండటం కచ్చితంగా కొత్తగా ఉందన్నారు. నివేదా థామస్ మాట్లాడుతూ, ఈ కథ చర్చల్లో పాల్గొన్నపుడే మంచి విజయం సాధిస్తుందని నమ్మకం కలిగిందన్నారు.. టీజర్‌కు అద్భుమతైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. సునీతతాటి మాట్లాడుతూ, ఈచిత్రంలో ఇద్దరు మహిళా ట్రైనీ పోలీసులు ఒక క్రైమ్‌ని డీల్‌చేస్తారనేది కథ అన్నారు.ఈ కథ మొదటి నుంచి చాలా బాగా నచ్చిందన్నారు. సెప్టెంబర్ 16న సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# 'కృష్ణ వ్రింద విహారి' సాంగ్

యంగ్ హీరో నాగశౌర్య తాజా చిత్రం కృష్ణ వ్రింద విహారి... ఈచిత్రానికి అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఐరా క్రియేషన్స్ నిర్మిస్తోంది.. నాగశౌర్యకు జోడీగా షిర్లీ సెటియా నటిస్తోంది.. ప్రస్తుతం సినిమాప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. సోమవారం ఈచిత్రం నుంచి ' తారా నా తార..' అనే ఫన్ నంబర్ విడుదలైంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. హైదరాబాద్ నైట్‌విజువల్స్, లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది..



# రామ్‌కు తండ్రి పాత్రలో బాలీవుడ్ హీరో!



ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో రామ్ కాంబినేషన్‌లోఓ పాన్ ఇండియా మూవీ గురించి ఓ సమాచారం బయటకు వచ్చింది. ఈ సినిమాను హిందీలో కూడ డైరెక్టు రిలీజ్ చేయనున్నారని తెలిసింది. ఈ క్రమంలో ఇపుడు ఈచిత్రంలో ఓ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ నటుడు అనిల్‌కపూర్‌ను సంప్రదించారట, అనిల్ కపూర్ రామ్‌కు తండ్రి పాత్ర గురించి తెలిసింది.. తండ్రి,కొడుకు మధ్య సాగే ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఈచిత్రం ఉండబోతోందని తెలిసింది.. ఈచిత్రంలో తండ్రి పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. అందుకనే అనిల్ కపూర్ కూడ ఈపాత్ర చేయటానికి ఆసక్తిగా ఉన్నారని తెలిసింది.. కాగా ఈచిత్రంలో రామ్ డబుల్‌రోల్‌లో కన్పిస్తారని సమాచారం.. ఆయనకు సరిపడా కొత్త స్టోరీతో బోయపాటి ఈచిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.

# పచ్చి బఠాణీ వంటకాలు



## పచ్చి బఠాణీ కట్‌లెట్

**కావలసినవి :** సగ్గుబియ్యం- ఒక కప్పు, పచ్చి బఠాణీలు - అరకప్పు, బొంబాయి రవ్వ - ఒక కప్పు, జీలకర్ర పావు టీ స్పూను, సోడా - చిటికెడు, ఉల్లితరుగు - అర కప్పు, పచ్చి మిర్చి ముద్ద - తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద - తగినంత, నూనె -తగినంత , ఉప్పు-తగినంత, ఉడికించిన బంగాళ దుంప ముద్ద - అర కప్పు, కొత్తిమీర - తగినంత

**తయారీ :** సగ్గు బియ్యంలో నీళ్లు పోసి శుభ్రంగా కడిగి, ఒంపేసి, సగ్గు బియ్య మునిగేవరకు మంచి నీళ్లు పోసి గంటసేపు నాన బెట్టాక, నీళ్లు వడబోయాలి. బఠాణీలను తగినన్ని నీళ్లలో గంటసేపు నానబెట్టాక, నీళ్లు తీసేసి, మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా చేయాలి. బొంబాయి రవ్వలో సగ్గుబియ్యం + బఠాణీ ముద్ద, బంగాళదుపం ముద్ద వేసి బాగా కలిపి, నూనె తప్ప మిగతా పదార్థాలన్నీ వేసి పకోడీల పిండిలా కలపాలి. స్టౌ మీద పెనం వేడయ్యాక, తడి వస్త్రం మీద ఈ మిశ్రమాన్ని చిన్న ఉండగా పెట్టి కట్‌లెట్ సైజులో ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి బాగా కాలాక, తేసేసి, ఉల్లిపాయ ముక్కలతో కలిపి తింటే బాగుంటుంది.

## పచ్చి బఠాణీ ఖీర్

**కావలసినవి :** పచ్చి బఠాణీలు - ఒక కప్పు, కోవా - అరకప్పు, ఆనపకాయ తురుము - ఒక కప్పు, పంచదార - ఒక కప్పు, పచ్చి కొబ్బరి తురు ము - పావు కప్పు, నెయ్యి - 3 టీ స్పూన్లు, పాలు - 5 కప్పులు, జీడిపప్పు+ బాదం పప్పులు-గుప్పెడు, ఎండు ద్రాక్ష-15, ఏలకుల పొడి- చిటికెడు, కర్బూజి గింజలు-టీ స్పూను



**తయారీ :** పచ్చిబఠాణీలను గంటసేపు నానబెట్టి, ఉడికించి మెత్తగా గ్రైండ్ చేసి పక్కన ఉంచాలి. అనపకాయ తురుముకి కొద్దిగా పాలు జత చేసి, కుకర్‌లో ఉంచి, ఒక విజల్ రాగానే దించేయాలి. స్టౌ మీద బాణలి వేడయ్యాక నెయ్యి వేసి కరిగిన తర్వాత పచ్చి బఠాణీ ముద్ద వేసి పది నిమిషాలపాటు ఆపకుండా కలు పుతుండాలి. ఆనపకాయ తురుము జతచేసి ఐదు నిమిషాలు కలిపి ఆ తరు వాత కోవా, పాలు, పంచ దార వేసి బాగా కలపాలి. ఏలకుల పొడి, డ్రైఫ్రూట్ జత చేసి, బాగా కలిపి రెండు నిమిషాలు ఉంచి దించేయాలి. వేడివేడిగా తింటే రుచిగా ఉంటుం ది. ఎండాకాలం ఫ్రిజ్ లో ఉంచి చల్లగా తింటే హాయిగా ఉంటుంది.

## పచ్చి బఠాణీ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి-3 కప్పులు, పచ్చి బఠాణీలు - ఒక కప్పు, పచ్చి మిర్చి ముద్ద - తగినంత, నువ్వులు - అరటీ స్పూను, నూనె -తగినంత, కొత్తిమీర, కరివేపాకు-తగినంత, నెయ్యి-టీస్పూను, జీలకర్ర అరటీ స్పూను, ఉప్పు-తగినంత

**తయారీ :** పచ్చి బఠాణీలను గంటసేపు నానబెట్టి, కుక్కర్‌లో ఉంచి ఒక విజల్ వచ్చాక దించే యాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. గోధుమ పిండికి పచ్చి బఠాణీ ముద్ద జత చేసి, నూనె తప్ప మిగ తా పదార్థాలన్నీ వేసి బాగా కలిపి, నీళ్లు వేస్తూ చపాతీ పిండిలా కలిపి, అరగంటసేపు నాననివ్వాలి. ఉండలు చేసుకుని చపాతీ మాదిరిగా ఒత్తాలి. పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేస్తూ, కాల్చాలి. పెరుగుతో తింటే రుచిగా ఉంటాయి.

## పచ్చి బఠాణీ రైస్

**కావలసినవి:** బాస్మతి బియ్యం - 2 కప్పులు, పచ్చి బఠాణీ - అరకప్పు, టొమాటో తరుగు - ఒక కప్పు, బంగాళ దుంప ముక్కలు - ఒక కప్పు, ఉల్లి తరుగు - అరకప్పు, పచ్చి మర్చి తరుగు - టీ స్పూను, పసుపు - అర టీస్పూను, అల్లం వెలులల్లి ముద్ద - అర టీ స్పూను, ధనియాల పొడి అర టీస్పూను,



మిరపకారం - ఒక టీస్పూను, ఉప్పు - తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె వేసి కాగాక, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్దవేసి వేయించాలి. ఉల్లి తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీసేయాలి. పచ్చిమిర్చి తరగుగు, బంగాళదుపం ముక్కలు జత చేసి మరోమారు వేయించాలి. టొమాటో తరుగు జతచేసి ముక్కలు మెత్తబడే వరకు వేయించి, కొద్దిసేపు మూత ఉంచి తీయాలి. పసుపు, మిరపకారం జత చేసి మరోమారు కలపాలి. ఉప్పు, ధనియాల పొడి జతచేసి బాగా కలిపాక, పుదీనా ఆకులు జతచేసి మరోమారు కలపాలి. వచ్చి బఠాణీ జతచేసి అన్నీ బాగా కలిసేలా కలియ బెట్టాలి. మూత ఉంచి సన్నని మంట మీద రెండు నిమిషాలు ఉడికించి మూత తీసేయాలి. తగినన్ని నీళ్లు జత చేసి మరిగించాక, కడిగిన బియ్యంవేసి కలియబెట్టి, ఉడికించిదింపేయాలి. కొత్తిమీరతో అలంకరించి వేడివేడిగా అందించాలి. ❑

# చేప చర్మంతో అంతర్జాతీయ వ్యాపారం !

**చేప చర్మంతో యాక్సెసరీసా? మొదటి సారి దీని గురించి విన్నప్పుడు మయూర కూడా ఇలా, ఆశ్చర్యపోయింది. తర్వాత దీని గురించి తెలుసుకుని, వ్యాపారం ప్రారంభించింది. ఇప్పుడామె ఉత్పత్తులు దేశవిదేశాల్లో అమ్ముడవడమే కాదు.. ఫ్యాషన్ వీక్‌ల్లోనూ మెరుస్తున్నాయి ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..**



2015.. మయూరా షా ఐస్‌ల్యాండ్‌లో ఉద్యోగం చేస్తోంది. ఆఫీసులో థాంక్స్ గివింగ్ ఈవెంట్! తోటి ఉద్యోగులు, స్నేహితులకు బహుమతుల కోసం స్థానిక మార్కెట్‌కి వెళితే అక్కడో బ్రేస్‌లెట్ ఆమెను ఆకర్షించింది. లెదర్‌లా ఉంది కానీ కాదు. అదే విషయాన్ని షాపు యజమానితో అంటే.. అది సాల్మన్ చేప చర్మంతో చేసిందన్నాడు. దాంతో తయారు చేసిన కొన్ని రకాల పర్సులు, బ్యాగులూ చూపించాడు. అవి ఆమెకు ఆశ్చర్యం కలిగించాయి. పూర్తిగా తెలుసుకోవాలనిపించి పరిశోధించింది. ఈ విధానాన్ని ఇక్కడ దశాబ్దాలుగా ఉపయోగిస్తున్నారని తెలిసింది. దాన్నే మన దేశంలోనూ ఎందుకు పరిచయం చేయకూడదు అనిపించిందామెకు. మయూరది



మహారాష్ట్రలోని సోలాపూర్. ఇంజినీరింగ్ అయ్యాక ఉద్యోగం కోసం ఐస్‌ల్యాండ్ వెళ్లింది. 'లెదర్ అంటే అప్పటివరకూ నాకు తెలిసింది జంతువుల చర్మమే. పైగా వీటి ప్రాసెసింగ్‌కి రసాయనాలు వాడాల్సి ఉంటుంది. చేప చర్మం సస్టెయినబుల్, రసాయనాల ప్రమేయం ఉండదు. ఇంకా పర్యావరణహితం, మన దేశంలోనూ దీన్ని పరిచయం చేయాలని.. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి 2018లో 'మయూ'ని చెన్నైలో ప్రారంభించా. చేపల ప్రాసెసింగ్ యూనిట్లతో ఒప్పందం చేసుకుని చిన్న చిన్న ఆక్సెసరీలు, పర్సులు, హ్యాండ్ బ్యాగులు తయారు చేయడం ప్రారంభించా. చర్మం స్థిరంగా, గట్టిగా ఉండదు. పైగా చిన్నచిన్నవే తప్ప పెద్దవాటిని తయారు చేయలేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొన్నా పరిష్కారంగా చేప చర్మాల్ని ఒకదానితో ఒకటి జతచేస్తూ వెళ్లాం. దీంతో కావాల్సిన పరిమాణంలో తయారు చేసే వీలు దొరికింది. ఈ చర్మం కావాల్సిన పద్ధతిలో స్థిరంగా ఉండటానికి సస్టెయినబుల్ ఫిల్లర్ బోర్డులను సిద్ధం చేసుకున్నా. జీరో వేస్ట్ విధానాన్ని అనుసరిస్తున్నా. తయారీలో వృథా అయ్యే వాటిని ఎరువుగా మారుస్తున్నాం. కాలుష్య రహిత ఉత్పత్తులుగానూ మావి గుర్తింపు పొందాయి. అందుకే మా ఉత్పత్తులు మన దేశంలోనే కాదు..యూరప్, అమెరికాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్నాయి' అని ఆనందంగా చెబుతోంది మయూరా.

లెదర్ ఉత్పత్తుల తయారీ అనగానే మగవాళ్లే గుర్తొస్తారు. దాన్నీ మార్చాలనుకొని తన సంస్థలో 90 శాతం మహిళలకే అవకాశమిస్తోంది. ఎంత కాలుష్య రహితమైనా చేపా జీవే అని ఆలోచించే వారికోసం వీగన్ ఉత్పత్తులపైనా దృష్టిపెట్టింది. అందరూ త్వరగా మట్టిలో కలిసిపోయే వాటికి ప్రాధాన్యమిస్తే కాలుష్యాన్ని తగ్గించొచ్చని హితవు పలుకుతోంది. ❑

# ఇవి తింటే.. బరువు తగ్గొచ్చు

శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్..

**రెండు రకాలు..** క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరిస్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరలో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందు తుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్‌బెర్రీస్‌ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లు క్యాలరీలను పెంచవు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్‌లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్టుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడతాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.

**పండ్లు :** పెచ్చకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధ్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑



## చెలి చిట్కా

కళ్ల కింద నలు పు పోవాల ంటే గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑



# ముఖ చర్మంపై మ్యాజిక్

**ఏదైనా వేడుకకు హాజరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసేశక్తి ఆవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.**

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉండికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.



**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మర్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.

**నాలుగువ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేశొసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

# చిన్న పొరపాట్లతో.. పెద్ద అనారోగ్యం

**ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.**

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑



# నెలసరి బాధకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో.. మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !**

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీ షియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడు తుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పొటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలు చేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑



# పార్వతీదేవి ముద్దుల తనయుడు

గణనాథుడు విశ్వ శాంతి స్వరూపుడు కనుక మనం వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకు డిని పూజించాలి పరమ నిష్టతో ఆరాధిం చాలి. చదువుకున్న వారు గణపతినే పూజిస్తే మంచి ఫలితం కలుగుతుంది. 'ఓమ్ గం గణపతి' అన్న నామస్మరణతో గణపతిని ప్రసన్నం చేసుకోవాలి. మూషిక వాహనుడు, ఏక దంతాయ, ఇలా ఎన్నో నామదేయాలు గణపతికి అనేకం వున్నాయి. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసి రంగ రంగ వైభవంగా ఈ వేడుకలు జరుపుకోవడం మన తెలుగు వారి అనవాయితీ తెలుగువారి తొలి పండుగ ఈ వినాయక చవితి శ్రావణమాసంలో వచ్చే శుభ మంగళ కరమైన పండుగ ఈ వినాయక చవితి ఈ పండుగ చేసుకునే వారికి సకల శుభములు కలుగుతాయి. ఈ పండుగనాడు 'వినాయక వ్రతకల్పం' అనే పుస్తకం ప్రతీ ఒక్కరూ చదవాలి తెలుగింటి శుభకార్యాలలో ముందుగా పసుపుతో గణపతి ముద్ద చేసి పూజిస్తారు.దేవతల గణనాధుడు వినాయకుడు ఎక్కడైనా సరే శుభ కార్యములు జరిపితే ముందుగా వినాయకుడిని ప్రార్ధించాలి. పూజించాలి. మన ప్రాచీన సంస్కృతికి నిదర్శనం గణేష్ ఉత్సవాలు ప్రతీ ఏటా వైభవంగా జరిగే ఖైరతాబాద్ వినాయక చవితి వేడుకలు తెలంగాణా సంస్కృతికి మణిదీపం. ❑



శుభకార్యాలు జరిగే ముందు వినాయకుడినే ప్రార్థిస్తారు చిత్తూరు జిల్లా కాణిపాకంలో వెలసిన నిజరూప గణపతి దర్శనం అవురూపం. ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధి వహించినది. ఈ దైవం ముందు అనేకమంది ప్రమాణాలు చేసి మంచికి స్వాగతం పలుకుతారు మన దేశంలో గణపతి ఆలయాలు అనేకం వున్నాయి. తమిళనాడులో వీధి వీధికో గణపతి విగ్రహాలు మనకు కనిపిస్తాయి. అక్కడివారు ఉదయం లేవగానే గణపతిని ఆరాధిస్తారు. వినాయక చవితి పర్వదినం రోజు భక్తి శ్రద్ధలతో గణపతి పూజిస్తే సకల సౌభాగ్యములు సంప్రాప్తించగలవు. హేరంషభ గణపతి, విశ్వ గణపతి, దశభుజగణపతి, విద్యా గణపతి,

ఆధ్యాత్మికం



# యుఎస్ ఓపెన్‌లో రఫెల్ నాదల్ ఓటమి

**ఫ్రాన్సిస్ టియాఫో చేతిలో పరాజయం**

**సిడ్నీ:** యుఎస్ ఓపెన్2022లో సంచలనం నమోదయింది. 22 గ్రాండ్‌స్లామ్స్ విజేత స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌కు చుక్కెదురయింది. కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్‌కోసం బరిలోకి దిగిన ఈస్పానిష్‌రెండో ర్యాంకర్‌కు నాలుగోరౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురయింది. మంగళవారం జరిగిన పురుషుల ప్రీక్వార్టర్స్‌లో రఫెల్ నాదల్ 4:6, 6:4, 4:6, 3:6 తేడాతో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ టియాఫో చేతిలో పరాజయం పాలయ్యాడు. ఈ ఏడాది వరుసగా రెండు గ్రాండ్‌స్లామ్స్ గెలిచి జోరుమీదున్న నాదల్‌కు ప్రధాన టోర్నీల్లో ఇదే తొలి ఓటమి. పేలవమైన సర్వీసులతో పాటు అనవసర తప్పిదాలతో నాదల్‌మూల్యం చెల్లించాడు. తొలిసెట్‌ కోల్పోయిన నాదల్ రెండోసెట్‌గెలిచి సమంచేసాడు. కానీ మూడోసెట్‌లోప్రత్యర్థిజోరును కట్టడిచేయలేకపోయాడు. దాంతో ఐదోసారి నాదల్‌సర్వీస్‌బ్రేక్‌చేసిన టియాఫో తన కెరీర్‌లో అతిపెద్ద విజయం సాధించాడు. వయసుమీదపడి కెరీర్ చివరిలో ఉన్న నాదల్ తిరిగి వచ్చే ఏడాది జరిగే ఆసీస్ ఓపెన్‌వరకూ ఉంటాడా అన్నది అనుమానమే. వరుసగాయాల బారినపడుతున్న నాదల్‌కు శరీరం కూడా ఆయనకు సహకరించడం లేదు. ఇక తన ఓటమిపై స్పందించిననాదల్ స్థాయిక తగ్గవద్దన్న ఆశ్చర్యపోయానన్నాడు. తన ఓటమిపై సాకులు వెదలాలనుకోవడం లేదన్నాడు. ప్రత్యర్థి తనకంటేమెరుగ్గా ఆడి విజయంసాధించాడన్నాడు. యుఎస్ ఓపెన్‌గెలిచి కెరీర్‌లో సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌స్లామ్‌లు సాధించిన ఆమెతో పాటుగా ఉండాలని భావించినా నాదల్‌కల కలగానే మిగిలిపోయింది. నాదల్‌పై విజయం సాధించిన టియాఫో ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఈ విజయానికి తన కళ్లల్లోనీళ్లు తిరుగుతున్నాయని, నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని, నాదల్‌ను నేను ఓడించానన్న విషయం చూస్తే నాకెరీర్‌లోనే ఇది తనకు అద్భుతమైన మ్యాచ్ అని భావోద్వేగానికి గురయ్యాడు.

# భారత్‌పై లంక విజయం

**ఫైనల్స్ అవకాశాలు సంక్లిష్టమే**

**ఆరు వికెట్ల తేడాతో శ్రీలంక విక్టరీ**



**దుబాయి:** పాకిస్తాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌తరహాలోనే మంగళవారం భారత్ శ్రీలంక జట్లమధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠభరితంగా సాగింది. చిట్టచివరి ఓవర్‌లో మూడు బంతుల్లో మూడు పరుగులు అవసరమైన శ్రీలంక జట్టుకు ఒకేసారి బౌండరీసాధించడంతో మొత్తం లక్ష్యం ఛేదించింది. 195.5 ఓవర్లలో ఒక బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసిన భారత్‌పై ఆరు వికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. ఈ ఓటమితో ఇపుడు భారత్ భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారయింది. చివరి ఓవర్‌లో దసున్ షనక, భానుక రాజపక్షలు జట్టును విజయతీరాలకు చేర్చారు. 18 బంతుల్లో 33 పరుగులుచేసిన దసున్‌శనక నాలుగు బౌండరీలు, ఒక సిక్స్‌కూడా సాధించాడు. అదేక్రమంలో భానుక రాజపక్ష 17 బంతుల్లో 25 పరుగులుచేసాడు. రెండు సిక్స్‌లు కూడా ఆయన ఖాతాలో వేసుకున్నాడు. ముందు బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు 8 వికెట్లనష్టానికి 173 పరుగులుచేసి శ్రీలంకకు 174 పరుగుల లక్ష్యం విధించింది. ఈ మ్యాచ్‌లోకూడా బౌలింగ్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. భారత్ బౌలర్ల ధాటికి శ్రీలంక బ్యాటర్లు చెదిరిపోతారనుకున్న ఫ్యాన్స్‌కు భారత్ జట్టు నిరాశే మిగిల్చింది. బౌలర్లు అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్‌లు తమ ప్రతిభకు పదునుపెట్టలేదన్న టాక్ వినిపించింది. శ్రీలంక ఓపెనర్లు నిశాంక 52 పరుగులు, కుశాల్ మెండిస్ 57 పరుగులుచేసి జట్టుస్కోరును ఓపెనర్లే సెంచరీ దాటించారు. కానీ ఒకే ఓవర్‌లో నిశాంకతోపాటు అసలంకను కూడా చాహల్ ఔట్‌చేసాడు. 110 సోకరువద్ద కుశాల్‌మెండిస్‌ను బోల్తాకొట్టించాడు. చివరిలో భానుక రాజపక్సె 25 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దసున్‌షనక 33 పరుగులుచేసాడు. ఒక్క బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్లనష్టానికి 174 పరుగులుచేసి జట్టును గెలిపించారు. కాగా ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో శ్రీలంక విజయానికి ఏడు పరుగులు అవసరం అయితే అర్షదీప్‌సింగ్ వరుస యార్కర్లతో ఐదో బంతివరకు మ్యాచ్‌ను తీసుకెళ్లాడు. దూ ఆర్ డై అన్నట్లు సాగిన ఈమ్యాచ్‌లో ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కుదిగిన భారతజట్టులోకేవలం కెప్టెన్ రోహిత్‌శర్మ ఒక్కడే రాణించాడు. 41 బంతులేలకున్న 72 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, నాలుగు సిక్స్‌లు సైతం తన ఖాతాలో వేసుకున్నాడు. రోహిత్‌కు తోడుగా సూర్యకుమార్ యాదవ్ 29 బంతుల్లో 34 పరుగులుచేసాడు. చివరిలో రవిచంద్రన్ అశ్విన్ ఏడు బంతుల్లో 15పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కొంతవరకూ భారత్‌మెరుగైన స్కోరుకే రాబట్టింది. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్‌లు వచ్చినా ఆరుపరుగులకే రాహుల్ ఔట్ అయ్యాడు. ఎల్బీగా వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లీని మధుశంక ఒక్కపరుగు చేయనీయకుండానే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. దీంతో 13 పరుగులకే భారత్‌రెండు వికెట్లనష్టపోయింది. రోహిత్, సూర్యకుమార్‌లు ఇరువురూ కలిసి జట్టుకు 97 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. అక్కడినుంచే భారత్ గాడితప్పింది. శ్రీలంక కెప్టెన్ దాసున్ షనక సూర్యకుమార్‌యాదవ్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఒకదశలో భారత్ 200 పరుగుల మార్కు అందుకోగలదని భావించారు. ఇద్దరూ ఔట్ అయిన తర్వాత భారత్ ఇన్నింగ్స్ మొత్తం కుప్పకూలింది. పాండ్యా 17, రిషబ్‌పంత్ 17,. దీపక్ హుడా మూడు పరుగులకే ఘోరంగా విఫలం అయ్యారు. పంత్ ఆరంభంలో మూడుఫోర్లుకొట్టి టచ్‌లోకి వచ్చినా భారీ షాట్‌యత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఇక చివరిలో రవిచంద్రన్ అశ్విన్ కొన్ని షాట్లు ఆడటంతో భారత్ 173 పరుగులుచేసింది. ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలయింది. శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక మూడు వికెట్లు తీయగా దసున్‌షనక చమిక కరుణరత్నెలు చెరో రెండు, మహీష్ తీక్షణ ఒక వికెట్ తీశారు. ఇక ఆసియాకప్ ఫైనల్‌లోనుంచి భారత్ జట్టు దాదాపుగా నిష్క్రమించినట్లేనని చెప్పాలి. సూపర్‌ఫోర్‌లో వరుసగా పాకిస్తాన్, శ్రీలంకలతోనే ఓడిన టీమిండియా ఇక అఫ్ఘనిస్తాన్‌తోమాత్రమే మ్యాచ్ ఆడాల్సి ఉంది.

## లంకమ్యాచ్‌కు ముందు కోహ్లీ తికమకపోస్ట్!

**దుబాయి:** ఆసియాకప్‌కు ముందు ఫామ్‌లో లేని కోహ్లీటోర్నీలో మాత్రం దుమ్మురేపుతున్నాడు. వరుసగా రెండు అర్థశతకాలతో కమ్‌బ్యాక్ ఇచ్చినట్లే కనిపిస్తున్న కోహ్లీప్రస్తుతం టీమిండియా తరపునలీడింగ్‌రన్ స్కోరర్‌గా ఉన్నాడు. అయితే పాక్‌తో మ్యాచ్ ఓటమి అనంతరం మీడియాతోమాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. తాను కెప్టెన్సీ నుంచి పక్కకు తప్పుకున్నపుడు ధోనీ మినహా ఇతరులెవ్వరూ మెసేజ్‌చేయలేదని, ధోనితో తనకున్న ప్రత్యేక అనుబంధం వల్లనే ఇదిజరిగిందని అన్నాడు. కోహ్లీ వ్యాఖ్యలు దుమారంరేపాయి. బిసిసిఐని టార్గెట్‌చేస్తూ కోహ్లీ ఈవ్యాఖ్యలుచేశాడని కొందరు వెల్లడించారు. అయితే ఆతని వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తే మరికొందరు విమర్శించారు. ఆ విమర్శించినవారిలో మాజీ క్రికెట్లు కూడా ఉన్నారు. ఇంకా ఏంమెసేజ్‌కావాలి అంటూ గవాస్కర్ కోహ్లీపై ధ్వజమెత్తాడు. అయితే ఈసమస్య ముగిసిపోకముందే కోహ్లీ మంగళవారం లంకతో మ్యాచ్‌కు ముందు తన ఇన్‌స్టావేదికగా మరో పోస్టుచేసాడు. నువ్వు సంతోషంగా ఉన్నపుడు నీపక్కనున్నవాళ్లలో ఎవరు సంతోషించారో, నువు బాధలో ఉన్నసమయంలో నీబాధను ఎవరైతే పంచుకున్నారో వాళ్లకుమాత్రమే నీ గుండెల్లో పదిలమైన స్థానం ఉంటుందంటూ పేర్కొన్నాడు. కోహ్లీ ఎవరిని ఉద్దేశించి ఈపోస్టుచేసాడో అర్థం కాలేదంటూ ఫాన్స్ తెగ తికమకపడ్డారు. భిన్నరీతుల్లో స్పందిస్తూ పోస్టులు వెల్లువెత్తించారు.





## పెళ్లితో ఒక్కటి కానున్న ప్రేమికులు

**రాహుల్ అతియాల వివాహానికి ఓకే**

**ముంబయి:** టీమిండియా క్రికెటర్‌కెఎల్‌రాహుల్ త్వరలోనేతన ప్రియురాలు అతియా శెట్టి ని పెళ్లాడుతున్నాడు. రాహుల్ అతియాలు ఎక్కడ పెళ్లాడాలన్న అంశంపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఖండాలాలో సునీల్‌శెట్టికి చెందిన బంగ్లా జహాన్‌లో వీరిద్దరూ పెళ్లిబంధంతో ఒక్కటి కానున్నారని తెలుస్తోంది. స్టార్‌హోటల్‌లో వీలున్నప్పటికీ వీరిద్దరూ సొంత బంగ్లాలోనే వివాహంచేసుకోవాలనినిర్ణయించుకున్నట్లున్నారు. బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి కుమార్తె అయిన అతియాశెట్టి 2015లో హీరోసినిమాద్వారా బాలివుడ్‌లోకి వచ్చింది. మూడేళ్లకుపైగా రాహుల్‌తో ఆమె డేటింగ్‌చేస్తున్నారు. అతియాపుట్టినరోజు సందర్భంగా రాహుల్ తన అనుబంధాన్ని ఇన్‌స్టాద్వారా అధికారికంగా ప్రకటించాడు. రాహుల్ అతియాలుప్రస్తుతం బాంద్రా అపార్టుమెంట్‌లో కలిసి ఉంటున్నారు. రాహుల్‌వర్క్ షెడ్యూలుపరంగా స్పష్టత వచ్చాక పెళ్లి తేదీని ఫిక్స్‌చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆసియాకప్ జరుగుతుండగా తర్వాత ప్రపంచకప్ దక్షిణాఫ్రికా టూర్ ఆస్ట్రేలియా టూర్‌లున్నాయి. అయితే డిసెంబరుచివరివారంనుంచి జనవరి తొలివారం వరకూ ఎలాంటిపనులు పెట్టుకోవద్దని రాహుల్ అతియాలు తమ బంధువులు సన్నిహితులకు చెప్పారని తెలుస్తోంది.

# క్రికెట్ అన్నిఫార్మాట్లకు మిస్టర్ ఐపిఎల్ గుడ్‌బై!



**ముంబయి:** భారత క్రికెట్‌జట్టు సీనియర్‌ప్లేయర్ మిస్టర్ ఐపిఎల్‌గా గుర్తింపు పొందిన సురేష్ రైనా సంచలననిర్ణయం ప్రకటించాడు. క్రికెట్‌కు మొత్తంగా వీడ్కోలు చెప్పాడు. అన్ని ఫార్మాట్లక్రికెట్‌నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. తన అధికారిక మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌పై మంగళవారం ఈసమాచారం పోస్టుచేసాడు. ఐపిఎల్‌లోకూడా ఇకపై తాను ఆడటంలేదన్నాడు. ఐపిఎల్‌లో తనకు అవకాశం ఇచ్చిన సిఎస్కేకు కృతజ్ఞతలు చెప్పాడు. సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, గౌతమ్ గంభీర్‌వంటి మాజీ క్రికెటర్లు ఆడుతున్న రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస్‌కు తాను అందుబాటులో ఉంటానని సురేష్‌రైనా తేల్చిచెప్పాడు. ఈనెల 10వ తేదీ రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస ఆరంభం అవుతుంది. దక్షిణాఫ్రికాలోజరిగే టి20 సిరీస్, శ్రీలంక యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ టోర్నమెంట్స్‌ఫ్రాంచైజీలు తనను సంప్రదిస్తున్నాయని, వాటిలో ఆడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించుకోలేదని తెలిపాడు. ఐపిఎల్‌లో సురేష్‌రైనాకు మంచి రికార్డు ఉంది. సిఎస్కెకు ఆతడుప్రాతినిధ్యం వహించాడు. 2008లో తొలిసీజన్‌నుంచి ఆడాడు. 2020లో తప్పఅన్ని సీజన్లలో ఆతడు భాగస్వామి అయ్యాడు. వివాదాస్పద కారణాలతో యుఎఇనుంచి 2020లో స్వదేశానికి తిరిగి వచ్చేసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 205 మ్యాచ్‌లు 5528 పరుగులుచేసాడు. ఒక సెంచరీ, 39 అర్థశతకాలున్నాయి. 2013 ఐపిఎల్‌సీజన్‌లో అత్యధికంగా 548 పరుగులుచేసాడు. 13 ఏళ్లకెరీర్‌లో 18 టెస్ట్, 226 వన్డే ఇంటర్నేషనల్స్, 78 టి20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. వన్డేల్లో 5615, టి20 ఇంటర్నేషనల్‌లో 1605 పరుగులుచేసాడు. కొంతకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ఆతడు త్వరలోనే అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పవచ్చంటూ వార్తలు వచ్చాయి. అందుకు అనుగుణంగానేతన నిర్ణయం ప్రకటించాడు.



## టి20 ప్రపంచకప్‌కు శక్తివంతమైన దక్షిణాఫ్రికా టీమ్

**15 మంది సభ్యులను ప్రకటించిన క్రికెట్ సౌతాఫ్రికా బోర్డు**

**జోహాన్స్‌బర్గ్:** టి20 ప్రపంచకప్ టోర్నీకి దక్షిణాఫ్రికా 15 మందితోకూడిన బలమైన జట్టునుప్రకటించింది. ఈఏడాది అక్టోబరు నవంబరునెలల్లో ఆస్ట్రేలియాలో టి20 ప్రపంచకప్ జరగనున్నది. అన్రిచ్‌నోర్జ్, కగిసోరబాడ, లుంగి ఎన్‌గిడి లాంటి భయంకరమైన పేసర్లను భాగంచేసింది. స్పిన్ విభాగంలో కేశవ్‌మహరాజ్, తబ్రైజ్ షమ్సీలతో ప్రత్యర్థిజట్లను బురిడీ కొట్టించాలనిచూస్తోంది. కెప్టెన్ టెంబా బవుమా ఎడమమోచేయి గాయం కారణంగా కొన్నాళ్లపాటు జట్టుకు దూరం అయిన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న బవుమా తిరిగి జట్టులోకి వచ్చాడు. హిట్టింగ్ కుర్రాడు ట్రిస్టన్ స్టబ్స్ టి20 వరల్డ్‌కప్‌లో చోటు దక్కించుకున్నాడు. మిడిల్ ఆర్డర్ మాస్ట్రో రాస్స వాన్‌డర్‌డుస్సేన్ ఈ జట్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ డుస్సేన్‌కు ఆరువారాల విశ్రాంతి అవసరం కావడంతో ఆతడు జట్టులోకి రాలేదు. లెఫ్టార్మ్ పేసర్ వేన్ పార్నెల్‌ను ఎంపికచేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు భారత్‌తో టి20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా ఆడుతుంది. ఇండియాలోజరిగే ఈసిరీస్‌జట్టుకు మంచి సన్నాహకం అవుతుంది. టెంబా బవుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్, ఐడెన్ మార్క్రమ్, డేవిడ్‌మిల్లర్, కేశవ్‌మహరాజ్, డ్వైన్ ప్రియోటరియస్, ట్రిస్టన్ స్టబ్స్, లుంగీ ఎన్కిగడి, అన్రిచ్‌నోర్జ్, వేన్ పార్నెల్, కగిసో రబాడా, రిలీ రొసొవ్, తబ్రైజ్ షమ్సీ, జోర్న్ ఫోర్టుయిన్, మార్కో జాన్సెన్, ఆండిలే ఫెహ్లుక్వాయోలు జట్టులో ఉన్నారు.

# వాణిజ్యం

## సెన్స్‌హాక్‌లో రిలయన్స్ పెట్టుబడి

**ముంబై, సెప్టెంబరు 6:** వ్యాపార దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో విదేశీ సంస్థతో భారీ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన సెన్స్ హాక్‌లో 79.4శాతం మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీని విలువ 32 మిలియన్ డాలర్లు. సెన్స్‌హాక్ ఇంక్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆర్ఐఎల్ మంగళవారం ప్రకటించింది. కాలిఫోర్నియాకు చెందిన సెన్స్‌హాక్, 2018లో స్థాపించబడింది. ఇది సౌరశక్తి ఉత్పత్తి పరిశ్రమకు సాఫ్ట్‌వేర్ బేస్డ్ మేనేజ్‌మెంట్ టూల్స్‌ను అందించే సంస్థ. ఆటోమేషన్‌ను ఉపయోగించడం ద్వారా సౌర ప్రాజెక్టు ఉత్పత్తిని వేగవంతం చేయడంలో సహాయపడుతుందని, ఎండ్-టు-ఎండ్ సోలార్ అసెట్ లైఫ్ సైకిల్‌ను నిర్వహించేలా నిరంతరమైన సేవలందించే సోలార్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రిలయన్స్ తెలిపింది. గ్రీన్ ఎనర్జీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నాయని రిలయన్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ తెలిపారు. 2023 నాటికి 100 జిడబ్ల్యూ సౌరశక్తిని ప్రారంభించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. సెన్స్‌హాక్ సహకారంతో ఖర్చులను తగ్గించుకుని ఉత్పాదకతను పెంచుతామన్నారు. అలాగే రిలయన్స్ మద్దతుతో సెన్స్‌హాక్ అనేక రెట్లు వృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నామని అంబానీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వార్తలతో మంగళవారం రిలయన్స్ షేర్లు పుంజుకున్నాయి.







## ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల ఫైన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** పిల్లల గోప్యత కోసం ఐర్లాండ్ రెగ్యులేటర్లు ఇన్‌స్టాగ్రామ్‌పై భారీ జరిమానా విధించారు. పిల్లల గోప్యత నిబంధనలను ఉల్లంఘించినందుకు ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది. ఇన్‌స్టాగ్రామ్ పిల్లల ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్ చిరునామాలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇది చాలా కాలంగా నడుస్తుండగా, దీనిపై ఇన్‌స్టాగ్రామ్‌కు భారీ షాక్ తగిలింది. నివేదికల ప్రకారం, కొంత మంది వ్యక్తులు ప్రొఫైల్ సందర్శనల వంటి విశ్లేషణాత్మక సాధనాలను యాక్సెస్ చేయడానికి వ్యాపార ఖాతాలను అప్‌గ్రేడ్ చేశారని ఆరోపించారు. ఇది వారి వ్యక్తిగత డేటాలో ఎక్కువభాగాన్ని పబ్లిక్‌గా చేసింది. ఇందులో ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్ చిరునామాలు కూడా ఉంటాయి. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా ఈ జరిమానాపై అప్పీల్ చేసేందుకు సిద్ధమైంది. అయితే రెగ్యులేటర్ల జరిమానాలను కంపెనీ ఎదుర్కోవడం ఇది మూడో సారి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, సెప్టెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. అక్కడ కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్న సూచీలు దాదాపు చివరి గంట వరకు స్వల్ప లాభాల్లో కొనసాగాయి. చివర్లో తిరిగి అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 48.99 పాయింట్లు క్షీణించి 59,196.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10.20 పాయింట్లు పడిపోయి 17,665.80 పాయింట్ల నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద స్థిరపడింది. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, టాటా స్టీల్, రిలయన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, డాక్టర్ రెడ్డీస్, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డ్రీమ్ ఫోక్స్ షేర్లు మంగళవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.326తో పోలిస్తే 56శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఇంట్రాడేలో 68శాతం పెరిగి రూ.550 వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41.84 శాతం దూసుకెళ్లి రూ.462.40 వద్ద నిలిచింది. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఐపిఒ షేర్లు రెండోరోజు 100 శాతం సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మొత్తంగా ఇప్పటి వరకు 1.22 రెట్ల షేర్లను ఇన్వెస్టర్లు సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌తో కలిసి ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ వ్యాలీ రెన్యూవబుల్ ఎనర్జీ అనే జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇది పునరుత్పాదక ఇంధన పార్కులు, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నిర్వహించనుంది.





## డీమ్యాట్ ఖాతాలు 10 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** డీమ్యాట్ ఖాతాల సంఖ్య దేశంలో శరవేగంగా పెరిగిపోతోంది. మరింత మంది రిటైల్ ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లోకి ప్రవేశిస్తున్నారనేందుకు నిదర్శనంగా మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 10 కోట్లను దాటింది. ఆగస్టులో కొత్తగా 22 లక్షల డీమ్యాట్ ఖాతాలు తెరుచుకోవడంతో వీటి సంఖ్య 10.05 కోట్లకు చేరింది. మన దేశంలో డీమ్యాట్ ఖాతాలు 2020 మార్చి నాటికి 4.09 కోట్లుగానే ఉన్నాయి. అదే సమయంలో కరోనా వైరస్ మహమ్మారి రాకతో స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడం విశేషం. స్టాక్స్ చౌకగా లభిస్తుండడంతో పెట్టుబడులకు ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. ఫలితంగా నాటి నుంచి డీమ్యాట్ ఖాతాలు పెరుగుతూ పోతూనే ఉన్నాయి. దేశంలో డీమ్యాట్ ఖాతాలను ఆఫర్ చేసే డిపాజిటరీలు రెండే ఉన్నాయి. సిడిఎస్ఎల్, ఎన్ఎస్ డీఎల్. వీటిల్లో సిడిఎస్ఎల్ 7.16కోట్ల ఖాతాలతో అతిపెద్ద సంస్థగా ఉంది. కరోనా మహమ్మారి కట్టడి నిమిత్తం విధించిన లాక్‌డౌన్‌ల సమయంలో చాలా మంది స్టాక్ మార్కెట్లపై మక్కువ పెంచుకున్నారు. ఖాళీ సమయం దొరకడం, ఇంటి నుంచి పని, బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, ఇంటర్నెట్ డేటా చౌకగా అందుబాటులోకి రావడం, బ్రోకరేజీ ఛార్జీలు తగ్గడం వంటి అంశాలు డీమ్యాట్ ఖాతాలు పెరగడానికి దోహదం చేశాయి. కుటుంబాల్లో పొదుపు పెరిగిన నేపథ్యంలో సెక్యూరిటీ మార్కెట్లను మదుపు మార్గంగా ఎంచుకుంటున్నారనడానికి డీమ్యాట్ ఖాతాలు పెరగడం ఓ నిదర్శనం అని సిడిఎస్ఎల్ ఎండీ, సిఇఒ నెహాల్ వోరా తెలిపారు.



## టాటా స్టాక్స్ దూకుడు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశంలో టాటా గ్రూప్ అనేక వ్యాపారాలను నిర్వహిస్తోంది. సాధారణంగా మార్కెట్లో ఉన్న ఒక నానుడి ఏమిటంటే, ఏదైనా స్టాక్ కొంటే చాలా అది దీర్ఘకాలంలో తప్పకుండా మంచి రాబడులను అందిస్తుందని అంటారు. గత 6నెలల కాలంలో స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. కానీ ఈ కాలంలో టాటా గ్రూప్‌లోని కొన్ని షేర్లు మాత్రం అద్భుతమైన రాబడులను ఇచ్చాయి. టాటా పవర్ గత 6 నెలల్లో ఈ షేరు ధర 12శాతానికిపైగా పెరిగింది. ఈ కాలంలో కంపెనీ షేరు ధర రూ.216 నుంచి రూ.244 స్థాయికి చేరుకుంది. గత నెలో కంపెనీ షేర్ల ధరలు 6.90శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.341 పెరిగింది. ఈ సమయంలో కంపెనీ షేరు ధర రూ.1064 నుంచి రూ.1400 స్థాయికి చేరుకుంది. అంటే 6 నెలల్లో క్రితం ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు దాదాపు 32శాతం రాబడి లభించింది. టాటా కెమికల్ లిమిటెడ్ గత కొంత కాలంగా తమ పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించాయి. అలా 6 నెలల్లో 30శాతానికిపైగా రిటర్న్‌ల ఇచ్చిన కంపెనీల జాబితాలో టాటా కెమికల్స్ షేర్లు కూడా నిలిచాయి. పొజిషనల్ ఇన్వెస్టర్లకు కంపెనీ 32 శాతం రాబడిని ఇచ్చింది. అదే సమయంలో కంపెనీ షేర్లు 17శాతం పెరిగాయి. టాటా మోటార్స్ గత ఆరు నెలల్లో ఈ సంస్థ షేర్లు 16.66 శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.394 నుంచి రూ.459 స్థాయికి చేరుకుంది. అయితే గత నెల రోజులుగా ఇన్వెస్టర్లకు మేలు జరగలేదు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు దాదాపు 2శాతం పడిపోయాయి. టాటా కన్స్యూమర్ షేరు కూడా పెట్టుబడిదారులకు 25శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. కంపెనీ షేరు ధర రూ.659 నుంచి రూ.830కి పెరిగింది.





## ఐపిఒకు వైభవ్ జ్యుయెల్లర్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దక్షిణాదిలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ జ్యుయెల్లరీ సంస్థ వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ లిమిటెడ్ త్వరలో ఐపిఒకు రానుంది. రూ.210 కోట్ల నిధులను సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి దరఖాస్తు చేసుకుంది. ఐపిఒలో భాగంగా ప్రమోటర్ సంస్థ అయిన గ్రంథి భరత మల్లిక రత్న కుమారికి చెందిన 43 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8 కొత్త షోరూమ్‌లు తెరిచేందుకు, వాటిలో వస్తువులు సమకూర్చుకునేందుకు ఉపయోగించనున్నట్లు డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌లో ఆ సంస్థ పేర్కొంది. విశాఖపట్నంలో కేంద్రంగా వ్యాపారం నిర్వహిస్తున్న వైభవ్ జ్యుయెల్లర్ సంస్థ 1994లో ప్రారంభమైంది. గ్రంథి భరత మల్లిక రత్నకుమారి, ఆమె తనయ గ్రంథి సాయి కీర్తన ప్రస్తుతం దీనికి యజమానులుగా వ్యవహరిస్తున్నారు. వైభవ్ జ్యుయెల్లర్స్ పేరిట బంగారు, వెండి, వజ్రాభరణాలను విక్రయిస్తున్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మార్కెట్ వాటా 14 శాతంగా ఉందని టెక్నోపాక్ నివేదిక పేర్కొంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.